ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**


బుధ వారం, డిసెంబర్19, 2001

11శా. స. VI స. వాల్యూం -- III నంబరు -- 1

శకసంవత్సరము - 1923, అగ్రాయణ -28

*WEDNESDAY, THE 19th DECEMBER, 2001*

**11 L.A. VI S. VOL-- III No. 1**
**28 - AGRAYAN , 1923 - S.E.**


#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
PUBLIC GARDENS
**HYDERABAD**
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము : మొదటి రోజు )
## బుధవారము, డిసెంబర్ 19, 2001

**సభ ఉ. 9 గం.30 ని. లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

**విషయ సూచిక**


1. సంతాప ప్రతిపాదన

   ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయ భాస్కరరెడ్డిమృతి పట్ల

2. సభాసమక్షంలో ఉంచన పత్రములు

3. ప్రభుత్వ తీర్మానము

భారత పార్లమెంట్‌పై డిసెంబర్ 13, 2001న జరిగిన దాడిని ఖండిస్తూ

-----

## సంతాప ప్రతిపాదన

## ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయ భాస్కరరెడ్డి మృతి పట్ల

MADAM SPEAKER: The Leader of the House will move the Condolence Motion on the demise of Sri Kotla Vijaya Bhaskara Reddy.

SRI N. CHANDRABABU NAIDU: Madam, I beg to move:-

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Kotla Vijaya Bhaskara Reddy, former Chief Minister of Andhra Pradesh, an able Administrator, an astute politician and a rare Statesman and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

MADAM SPEAKER: Motion moved.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారు కర్నూలు జిల్లా లద్దగిరిలో 1920వ సంవత్సరం, ఆగస్టు 16వతేదీన జన్మించారు. ఆయన తండ్రి శ్రీ పెదనాగిరెడ్డి గారు. ఆయన సామాన్య రైతు. శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారు చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో బి.టి. కాలేజీలో బి.ఎ. చదివిన అనంతరం మద్రాసు లా కాలేజీ నుండి బి.ఎల్. పట్టా పొందారు. విద్యార్థిదశ నుండి స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. 'క్విట్ ఇండియా ఉద్యమం' లో కూడా పాల్గొన్నారు. కాలేజీలో ఉన్నప్పుడు హాకీ మరియు ఫుట్‌బాల్ జట్టులకు కెప్టెన్‌గా కూడా ఉన్నారు. బి.ఎల్. పట్టా పొందిన పిమ్మట, ఆయన కొంత కాలం న్యాయవాదిగా కూడా పనిచేశారు. 1950వ సంవత్సరములో శ్యామలాదేవిని వివాహము చేసుకొన్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ముగ్గరు కుమార్తెలు ఉన్నారు. 1955వ సంవత్సరంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనారు. 1959 నుంచి 1967 వరకు కర్నూలు జిల్లా పరిషత్ అధ్యక్షులుగా, 1967 నుంచి 1972 వరకు రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఉన్నారు. 1967 నుంచి 1971 మధ్య కాలంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆయన మంత్రివర్గములో మొట్టమొదటి సారిగా సహకార శాఖ మంత్రిగా, కొంత కాలం ఆర్థిక, వాణిజ్య శాఖల మంత్రిగా పనిచేశారు. 1977,80,89,91,96, మరియు 1998 వ సంవత్సరాల్లో ఆరు పర్యాయాలు కర్నూలు నియోజకవర్గం నుంచి లోక్‌సభకి ఎన్నికైనారు. 1982-83 మరియు 1992-94వ సంవత్సరాల మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు పనిచేశారు. 1983-84 మధ్య కాలంలో కేంద్ర మంత్రి వర్గములో షిప్పింగ్, రవాణా, పరిశ్రమలు,కంపెనీ అఫైర్స్ శాఖల మంత్రిగా పనిచేయడం జరిగింది. 1991-92వ సంవత్సరంలో శ్రీ పి.వి.నరసింహారావు గారి మంత్రి వర్గంలో లా అండ్ జస్టిస్, కంపెనీ అఫైర్స్ మంత్రిగా పనిచేయడం జరిగింది. 1995 నుంచి 1999 వరకు సుమారు నాలుగున్నర దశాబ్దాల కాలంలో అనేకసార్లు వివిధ సభా సంఘాల సభ్యునిగా, పబ్లిక్ అకౌంట్స్ కమిటి ఛైర్మన్‌గా, కేంద్ర పౌర విమానయాన శాఖ సంప్రదింపుల సంఘం సభ్యునిగా పనిచేశారు. శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గార్కి పుస్తకాలు చదవడం అంటేనూ, క్రీడలు, ఆటల పోటీలయెడ ఎంతో ఆసక్తి ఉండేది. ఆయన స్వతహాగా శాంతముగా ఉండి, మృదు భాషిగా పేరొందారు. ఆయనకు జీవితంలో ఎన్నో అధికారాలు, పదవులు లభించినా, ఎప్పుడు ఎక్కడ చూసినా చాలా నిరాడంబరులుగా ఉండి, మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకొన్నారు. ఆవిధంగా ఆయనను అందరూ, 'పెద్దమనిషిగా', 'పెద్దాయన'గా గుర్తించారు. అటువంటి సీనియర్ నాయకుణ్ణి పోగొట్టుకోవడం చాలా దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోడానికి గాను, హైదరాబాద్‌లో ఏర్పాటుచేయబోయే బొటానికల్ గార్డెన్‌కి, కోట్ల విజయభాస్కరరెడ్డి గారి పేరును పెట్టాలని, అక్కడే ఆయన స్టాచ్యూని ఏర్పాటు చేయాలని నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. కర్నూలు జిల్లా తుంగభద్రానది తీరంలో, కిసాన్‌ఘాట్ వద్ద మంచి గార్డెన్స్‌ని తయారుచేసి శాశ్వతముగా ఆయన పేరు గుర్తుండేట్లు చేయాలని కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది. యూసుఫ్‌గుడాలో నిర్మించబోయే క్రొత్త హాకీ స్టేడియంకి ఆయన పేరు పెడుతున్నామని మీకు తెలియజేస్తున్నాను. కోట్ల విజయభాస్కరరెడ్డిగారితో నాకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. అటువంటి మంచి వ్యక్తి చనిపోయి నందుకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ఆశిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) :- అధ్యక్షా, శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారి మృతిపట్ల కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్షం తరపున నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. రాజకీయాలలో చాలా అరుదైన వ్యక్తిగా, పెద్దాయనగా, ఈ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీకి, తనదైన శైలిలో పటిష్టమైన నాయకత్వాన్నిచ్చిన విలక్షణమైన వ్యక్తి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారు. స్వాతంత్ర్య సముపార్జన పోరాటంలో, విద్యార్థి దశ నుండే, స్వాతంత్ర్య స్ఫూర్తితో మూడు పర్యాయాలు లాఠీ దెబ్బలు తిన్న మనిషి ఆయన. ఈ ప్రపంచంలో చాలా మంది పుడుతుంటారు, చనిపోతుంటారు. కానీ, చనిపోయిన తరువాత కూడా కేవలం కొంత మంది గుణగణాలే వారికి ఒక విశిష్టమైన స్థానం కల్పిస్తాయి. శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారు 45 సంవత్సరాలపాటు రాష్ట్రములో వివిధ పదవులను అలంకరించారు. 1955వ సంవత్సరంలో మొట్టమొదటి సారిగా ఎన్నికైన తరువాత, జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని రెండు పర్యాయాలు ఆయన అలంకరించారు. తాను

ఎప్పుడు ఏ పదవిలో ఉన్నా, తన వల్ల పదవికి వన్నె వచ్చిందే తప్ప, ఆ పదవి వల్ల తానేదో లబ్ది పొందిన చరిత్ర మటుకు ఆయనకు లేదు. శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారి గురించి తలచుకొంటే, ఆయన ఆనెస్టీ, ఆయన ఇంటిగ్రిటీ పది మందికి మార్గదర్శకత్వంగానే ఉంటాయే తప్ప మరొకటి కాదు. 1982వ సంవత్సరంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, నేను, ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ చంద్రబాబునాయుడు గారు ఆయన క్యాబినెట్‌లో మంత్రులుగా ఉన్నాము. శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారు ఉన్నది ఉన్నట్లు మాట్లాడే స్వభావం కలవారన్న విషయం అందరికి తెలిసినదే. ఆయనతో ఒక విషయం మాట్లాడుతూ ఉంటే, లోపల ఏదో పెట్టుకొని బయట మరొకటి చెపుతూ, అవతల వారిని మోసగించే పరిస్థితి, ఏ ఒక్క రోజు, ఏ ఒక్కరికి ఆయనలో కనిపించలేదు. అంతటి విలక్షణమైన వ్యక్తి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారని తెలియజేస్తున్నాను. తన 82వ సంవత్సరంలో పరమపదించిన శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారు, ఈ రాష్ట్రములో ఒక ప్రత్యేకమైన చరిత్ర కలిగిన వ్యక్తిగా నిలిచిపోతాడని అనుకోవడంలో నాకు ఏ విధమైన అనుమానం లేదు. నేనూ ఆయనతోబాటు నాలుగు పర్యాయాలు లోక్‌సభలో ఉన్నాను.

ఉ.9.40

ఆయనగారు 6,7,8,9,10,11,12 లోక్‌సభలలో ఆరుసార్లు లోక్‌సభ సభ్యులుగా వున్నారు. ఆయన రాజకీయ చరిత్రను మనందరము, ప్రతిఒక్కరమూ గుర్తు పెట్టుకోవలసిన పరిస్థితి. మనందరి హృదయాలలో, రాష్ట్ర ప్రజల హృదయాలలో కూడా శాశ్వతంగా నిలిచిపోగలిగిన వ్యక్తిత్వం ఆయనది. ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ప్రత్యేకంగా రైతుల పట్ల, రైతు కూలీల పట్ల , రైతాంగం పట్ల ఆయన ప్రేమ చూపేవారు. ఆయన చేసే ప్రతి పనిలోనూ వారి పట్ల ప్రేమ కనపడేది. ఇరిగేషన్ విషయంలో, సేద్యపు నీటి రంగంలోనూ ఆయనకు వున్న నాలెడ్జి చాలా అపారమైనది. ప్రత్యేకంగా రాష్ట్రానికి సంబంధించి రైతులు ఆర్థికంగానూ , సామాజికంగానూ, అన్ని ప్రాంతాలలోని రైతులూ ముందుకు రావాలని, అన్ని గ్రామ సీమలలోనూ అన్ని విధాలుగా వారు అభివృద్ధి చెందాలని ఆశించిన వ్యక్తి ఆయన. ఆ నమ్మకము వున్న వ్యక్తి కూడా . ఆయన జీవిత చరిత్ర మొదటి నుంచి చివరిదాకా విలక్షణమైన మంచి స్వభావం కలిగినది. ఈ రోజు ఆయన లేకపోవడం బాధాకరమైన విషయమే. ఆయన లేకపోయినా ఆయన వ్యక్తిత్వాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన సిద్ధాంతాల పట్ల మనం పోరాడి, వాటి పట్ల ప్రత్యేకమయిన శ్రద్ధాసక్తుల చూపి మనందరం కూడా ఆయన ఆత్మకు శాంతి కలిగించవలసి వుంది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నాను. ఆయన ఈ రాష్ట్రంలో చిరస్మరణీయంగా నిలబడేలా చేయాలంటే, కె.సి.కెనాల్‌కు ఆయన పేరు పెట్టడం చాలా బాగుంటుందని నా ఆలోచన.

ఆయన ముఖ్య మంత్రిగా వున్నపుడు కె.సి. కెనాల్ ఆధునికీకరణ కొరకు దాదాపు రూ. 400 కోట్లు ప్రత్యేకంగా జపాన్ నుంచి రుణం తెచ్చి మొదలు పెట్టారు. ముఖ్య మంత్రి గారికి , రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపేది ఏమంటే ఆయన స్మృతి శాశ్వతంగా వుండాలంటే కె.సి.కెనాల్‌కు కోట్ల కాలువగా నామకరణం చేయాల్సివుంది. అలా చేయమని కోరుతున్నాను. మనందరం ఆయనకు రుణపడి వున్నాము. ప్రస్తుత మన ముఖ్య మంత్రి గారు కూడా కోట్ల విజయ భాస్కర రెడ్డి గారి క్యాబినెట్‌లో మంత్రిగా వున్నారని గుర్తు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) :- అధ్యక్షా, కోట్ల విజయ భాస్కర రెడ్డి గారి మృతి పట్ల భారతీయ జనతా పార్టీ తరపున మా యొక్క ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము. 45 సంవత్సరాలుగా సమితి అధ్యక్షుల నుంచి కేంద్ర మంత్రి వరకూ ,ఈ రాష్ట్రానికి రెండు సార్లు ముఖ్య మంత్రిగా పని చేసినటువంటి కోట్ల విజయ భాస్కర రెడ్డి గారు నిర్మొహమాటంగా వ్యవహరించే వ్యక్తి. ఆయన ఏ విషయం పట్లయినా నిర్మొహమాటంగా మాట్లాడే వారు. పొలిటికల్ సీనియారిటీ,నిజాయతీ కలిగిన వ్యక్తి. వారి యొక్క పర్సనాలిటీకి తగినట్లుగా వారు ఇమేజ్‌ను వృద్ధిచేసుకున్నారు. ఆయనను రాష్ట్రంలో అందరూ పెద్దాయన, పెద్ద మనిషి అని పిలిచేవారు. అలా పిలిపించుకునేలా ఆయన ప్రవర్తించే వారు.

ఈ రోజు ఆయన మనతోలేరు. కానీ వారు వెనుకబడిన రాయలసీమ ప్రాంతం నుంచి వస్తూ ఆ ప్రాంతాల అభివృద్ధికి ఏమి చేస్తే బాగుంటుందన్న విషయాలను పదేపదే ఆలోచించే వారు. కాబట్టి వారు ఈ రోజు లేనందువలన వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా నిజంగా మేము పెద్ద మనిషిని కోల్పోయామనే బాధలో వున్నారు. విజయ భాస్కర రెడ్డి గారు ఇంతకు ముందు వున్న బ్రహ్మానంద రెడ్డి గారి , ఎన్.సంజీవ రెడ్డి గారి స్థాయికి తగిన వ్యక్తి. ఆయన ఈ రోజు మనకు లేరు. నేను వారి యొక్క ఆత్మకు శాంతి కలగాలని చెప్పి భగవంతుడిని ప్రార్థిస్తూ , వారి కుటుంబానికి నాయొక్క ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI (Chairminar) : Madam Speaker, with the death of Sri Kotla Vijaya Bhaskara Reddy Andhra Pradesh has lost a great politician. He worked as Zilla Parishad Chairman, as Finance Minister and then as Union Minister. It is also a great loss to the Congress Party.

Whenever our Party - MIM had interaction with him, before elections and at the time of elections, whatever he promised he stood by it. He never bothered about the result. He always stood by the promises made by him as far as minorities of Andhra Pradesh are concerned. He was the first Chief Minister to establish Minority Welfare Department. This shows that he had the vision. He really wanted the minorities to come up. He started various programmes in the Minority Welfare Department.

Secondly he wanted the muslims to be included in the Backward Classes and a GO to be issued. He was such a Chief Minister the State of Andhra Pradesh has never seen so far.. If the Leader of the House really wants to pay homage to the lost great personality, it is his responsibility to ensure that the in-complete work of his are completed and that the Muslims are included in the Backward Class. I think this will be the right way of paying homage to the departed Leader.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) :- అధ్యక్షా, క్రింది స్థాయి నుంచి స్థానిక సంస్థలకు సంబంధించిన అనుభవంతో అసెంబ్లీ, పార్లమెంటు అనుభవం కలిగి , పరిపాలనా దక్షత కలిగిన వారు.బాధ్యతాయుతుడు అని పిలువబడిన మన మాజీ ముఖ్య మంత్రి గారు కోట్ల విజయ భాస్కర రెడ్డి గారు మరణించడం ద్వారా మనకు కొంత లోటు ఏర్పడినటువంటి విషయం వాస్తవం . ప్రత్యేకించి స్వాతంత్ర్య స్ఫూర్తి కలిగి ప్రజలకు నిరంతరం సేవచేయాలన్న ఒక ఆలోచన కలిగిన వ్యక్తి ఆయన . ప్రత్యేకించి ఆయన ఈ సభలో సభా నాయకుడిగా వుండి, ఆంధ్ర ప్రదేశ్‌లో వివిధ చేతి వృత్తుల వారిని, కులాల వారిని పిలిచి వారితో కలసి ప్రత్యేకంగా వారి సమస్యలను చర్చించి , పరిష్కారానికి గాను కనీసం కొన్ని ప్రభుత్వ ఆదేశాలను యిచ్చిన పెద్ద మనిషి ఆయన. ప్రజల కోసం పనిచేసేవారు. వారు చనిపోయినా బ్రతికిన వారే. శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి గారు ఈ సభలో అనేక విషయాలు చర్చించారు. ప్రజల మంచి గూర్చి, ప్రభుత్వం గూర్చి ఆలోచించిన మహానుభావుడాయన. పుచ్చలపల్లి సుందరయ్య వంటి వారు కూడా ఈ అసెంబ్లీలో పేదల గూర్చి తెలియజేసిన అనేక విషయాలను గూర్చి ఆయన స్పందించారు. ప్రజల కోసం ఆయన పని చేసే వారు. ఈ నాడు ఆయన ప్రాణాలతో లేక పోయినా , ప్రజల మధ్య లేక పోయినా , అందరూ ఒకే రకంగా వారిని గుర్తుకు తెచ్చుకునే విధంగా పనిచేసిన వ్యక్తి. శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి గారి మరణంపట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను . మా సి.పి.ఐ.ఎమ్. శాసన సభా పక్షం తరఫున వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, ముఖ్య మంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

ఉ. 9.50

శ్రీ కె.చంద్రశేఖరరావు (సిద్ధిపేట) ; అధ్యక్షా, స్వర్గీయ విజయభాస్కరరెడ్డిగారు విద్యార్థి దశ నుంచి రాజకీయాలలో కాలు మోపి స్థానిక సంస్థల స్థాయి నుంచి ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారు. ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితంలో తనదైన శైలిలో తనదైన వ్యక్తిత్వంతో వ్యవహరించి రాష్ట్ర రాజకీయలలో ప్రత్యేకంగా కాంగ్రేస్ రాజకీయాలలో టవరింగ్ పర్సనాల్టీగా

పేరు తెచ్చుకొన్నటువంటి మహానీయుడు . వారు ముక్కుసూటిగా వ్యవహరించే తత్వంతో , వారు ముఖ్యమంత్రిగా ఉండే తరుణంలో ప్రతిపక్షంలో శాసనసభ్యుడిగా వారితో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది. ఏదైన కొన్ని పనుల మీద వెళ్లినప్పుడు స్వపక్షం ప్రతిపక్షం అనే తేడా లేకుండా పనియొక్క విలువను గుర్తించి ప్రజల అవసరాన్ని గుర్తించి చేయతగిన పని అనిపిస్తే అప్పటికప్పుడు ఆదేశాలు ఇచ్చి ప్రజాసమస్యలు పరిష్కరించే మంచి వ్యక్తిగా పేరుతెచ్చుకున్నారు. అటువంటి వ్యక్తి ని మనం కోల్పోవడం చాలా విచారకరం . వారియొక్క మరణానికి తెలంగాణా రాష్ట్ర సమితి పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైనటువంటి సానుభూతిని తెలియచేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు; అధ్యక్షా, మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డిగారి మరణం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రతో విజయభాస్కరరెడ్డిగారికి విడతీయరానటువంటి బంధం వుంది. నిండు విగ్రహంతో చాలా విలక్షణం కల్గినటువంటి మనిషి. విద్యార్థి దశలోనే దేశ భక్తితో స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న వ్యక్తి. 1939లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో బ్రిటీష్ ప్రభుత్వం ప్రజల నుంచి కోటి రూపాయలు వసూలు చేసిన సందర్భంలో బ్రిటీష్ జండాలు చేత పట్టుకొని విద్యార్థులందరూ కూడా ఘనంగా ఉత్సవాలలో పాల్గొనాలని ఆదేశించినప్పుడు, అందుకు వ్యతిరేకించి బ్రిటీష్ జండాలను తగలపెట్టి జాతీయ కాంగ్రేస్ జండాను పట్టుకొని బ్రిటీష్ ప్రభుత్వానికి నిరసన తెలియచేశారు. ఆ నాడు జిల్లా కలెక్టరు, సూపరింటెండెంటు ఆఫ్ పోలీస్ ఆక్కడ సభ నిర్వహించాలని వెళ్లి కూడా విద్యార్థులయొక్క తీవ్ర నిరసనను ఎదుర్కోలేక వెళ్లిపోయారు. ఆ తరువాత మదనపల్లిలో విజయభాస్కరరెడ్డిగారి నాయకత్వంలో చక్కగా విద్యార్థులందరు దేశ భక్తి పూరితమైనటువంటి స్ఫూర్తితో సదస్సు నిర్వహించుకున్నారు. 1942లో కారాగారంలో ఉండి కస్తూరిబా గాంధీ , మహాదేవ్‌దేశాయి అనారోగ్యంతో వారు చనిపోయిన తరువాత విద్యార్థులలో అలజడి వచ్చినప్పుడు కూడా ఆయన లాఠీచార్జీ ఎదుర్కోవలసి వచ్చింది. 1943లో మహాత్మాగాంధీ కఠోరమైనటువంటి ఉపవాస దీక్షకు కూర్చున్నప్పుడు భారతదేశంలో ఉన్నటువంటి యువకులు, విద్యార్థిలోకం అంతా కూడా అట్టుడికిపోయి వారియొక్క తీవ్రమైన నిరసన తెలియచేసిన సందర్భంగా జరిగినటువంటి పోలీసు దమనకాండలో తీవ్రంగా గాయాలు అయి మూడు నెలలు ఆసుపత్రిలో వుండవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆ విధంగా క్విట్ఇండియా మూవ్‌మెంటులో అతిపిన్నవయస్సులో పాల్గొన్న దేశభక్తి పూరితమైనటువంటి వ్యక్తి. ఆయన తదనంతర కాలంలో జిల్లా పరిషత్తు చైర్మన్‌గా, శాసన సభ, శాసన మండలి సభ్యులుగా అట్లాగే శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో అనేక శాఖలు నిర్వహించారు. రెండు పర్యాయాలు కేంద్ర మంత్రివర్గంలో ఉపరితల రవాణా, షిప్పింగ్, ఇండస్ట్రీస్, న్యాయ శాఖ మంత్రిగా కీలకమైన పదవులు చేపట్టారు. విజయవాడలోని కనకదుర్గమ్మ వారిధిని కూడా ఆయన చేతుల మీదగా చేపట్టడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు పదవి చేపట్టి రాష్ట్రంలో అనేక అనేక అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా రైతాంగం సమస్యల పట్ల సానుభూతితో వ్యవహరించిన వ్యక్తి. వారియొక్క మరణం మన రాష్ట్రానికి తీరని లోటు. ఉత్తర ప్రదేశ్‌లో చౌదరిచరణ్‌సింగ్‌ని చౌదరిసాబ్ అని, మన రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో విజయభాస్కరరెడ్డిగారిని పెద్దాయన అని పిలుస్తూవుంటారు. అరుదుగా కొంతమందిని ఆ రకంగా పిలుస్తూవుంటారు. వ్యక్తిగత దూషణలకు వెళ్లనటువంటి మనిషి. ఈ కాలంలో విమర్శల కోసం విమర్శలు చేస్తూ నిజం ఉన్నా లేకపోయినా విమర్శచేసే కలుషితమైనటువంటి వాతావరణం ఉన్నటువంటి పరిస్థితితులలో చాలా హుందాగా వ్యవహరించినటువంటి వ్యక్తి. విజయభాస్కరరెడ్డిగారి మృతిపట్ల వారి కుటుంబానికి నా ప్రగాఢమైన సానుభూతిని తెలియచేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.జానారెడ్డి (చలకుర్తి) : అధ్యక్షా, కోట్ల విజయభాస్కరరెడ్డి మృతి ఈ రాష్ట్రానికి, దేశానికి తీరనిలోటు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశ విముక్తి కొరకు పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆ తరువాత రాష్ట్ర, దేశాభివృద్ధికి నిరంతరం కృషి

* An Asterisc mark before the name indicates confirmation by Member

చేసినటువంటి వ్యక్తి. ప్రత్యేకంగా రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి కొరకు అహోరాత్రులు ఆరాటపడ్డ పెద్దమనిషి. వారియొక్క ప్రత్యేకతను గురించి గౌరవ సభ్యులు చాలామంది అనేక రకాలుగా వివరించారు. నేను ఆ అంశాలు కాకుండా వారితో నాకు ఉన్న సాన్నిహిత్యం, అనుబంధం, సంబంధంతోబాటు రాష్ట్రాభివృద్ధికి ఆయన తపించినటువంటి తీరుఎలాంటిదో ఒకటి ,రెండు ఉదాహరణలు సభ ముందు ఉంచుతాను. 1983లో శ్రీ ఎన్.టి. రామారావు క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్నప్పుడు పొగాకు ధర పడిపోయి రైతులు ఆందోళన చెందుతున్నటువంటి సమయంలో పొగాకు కొనుకోలు కొరకు కేంద్ర ప్రభుత్వాన్ని నేను అభ్యర్థిస్తూ ఒక రిప్రజంటేషన్ తీసుకొనిపోయాను. రాష్ట్రంలో ఉన్నటువంటి రైతుల సంక్షేమం కొరకు పార్టీల ప్రమేయం లేకుండా ఆ నాడు కేంద్ర క్యాబినెట్‌లో ఉన్నటువంటి విజయభాస్కరరెడ్డిగారు ఈ పుగాకు కొనుగోలు విషయంలో ఆయన మద్దతు తెలపడంతోబాటు నేను తీసుకుపోయిన రిప్రజంటేషన్‌కు అన్నీ విధాల సహాయం చేయాలని ఆయన చూపించినటువంటి చొరవను ప్రత్యేకమైన విషయంగా నేను గుర్తు చేస్తున్నాను. ఆ తరువాత 1989లో నాకు, ఆయనకు సన్నిహితం తరువాత వారి క్యాబినెట్‌లో నేను మంత్రిగా ఉండడం జరిగింది. రాష్ట్రాభివృద్ధికి ఆయన చేసినటువంటి కృషి ఆనాడు ఎరువు ల రేట్లు పెరిగినప్పుడు పెరిగినటువంటి ధరలో కొంత భాగాన్ని రైతులకు సహాయం చేయడానికి ఆలోచించినప్పుడు సేల్సు ట్యాక్స్ కొంత తగ్గిస్తే బాగుంటుందని నేను సూచన చేసినప్పుడు వెంటనే ఆమోదించినటువంటి సంఘటన. ఆ తరువాత సుమారు వంద కోట్లరూపాయలు అగ్రికల్చర్ అసిస్టెన్సు క్రింద ఎరువులు రేట్లు పెరిగినప్పుడు 50 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది కాని అంతకుముందు నుంచి 50 కోట్ల రూపాయలు సెంట్రల్ బ్యాంక్‌లో ఉండి రైతులకు ఇవ్వనటువంటి సుమారు 100 కోట్ల రూపాయలు వెంటనే ఇవ్వమని చెప్పారు. ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ , ఎస్.సి., ఎస్.టి. వెల్ఫేర్ గురించి వారి మోటర్సు గురించి విద్యుచ్ఛక్తి బోర్డుకు, మైనర్ ఇరిగేషన్ కు సుమారు వంద కోట్ల రూపాయలలో 70 శాతం ఖర్చు పెట్టి లక్షలాది ఎకరాలకు నీరు ఇవ్వడానికి కృషి చేశారు. ఆయన వెంటనే ఆమోదించి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడినటువంటి సంగతిని నేను గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా రైతులు, బలహీనవర్గాల సంక్షేమం కొరకు ఆయన చేసిన కృషి చాలా అద్వితీయం . అంతేకాకుండా నాకు ఉన్నటువంటి సన్నిహితంతో, ప్రేమ, ఆప్యాయతతో మేము వ్యవహరించిన తీరు మర్చిపోరాన అటువంటిది అని చెప్పి నేను గుర్తు చేసుకుంటున్న విషయాన్ని సభకు తెలియజేస్తున్నాను. ఆయన లేనటువంటి లోటు చాలా తీరనిది. ఈ విషయంలో ఆయన తీపి గుర్తుగా, ఆయన చేసినటువంటి కృషికి గుర్తుగా సభ్యులందరూ కోరిన విధంగా వారి పేరు స్థిరస్థాయిగా గుర్తు ఉండేదానికి వీలుగా కె.సి. కెనాల్‌కు కాని ఇంకా దేనికైనా వారి పేరు పెట్టేందుకుఏర్పాటు చేయాలని కోరుతూ వారి మృతికి సంతాపాన్ని, వారియొక్క కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను.

ఉ.10.00

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి (పత్తికొండ) : అధ్యక్షా, కోట్ల విజయభాస్కరరెడ్డిగారి మరణం ఆంధ్ర రాష్ట్ర రాజకీయాలకే కాదు, దేశ రాజకీయాలలో కూడా ఒక తీరని లోటని మీద్వారా మనవిచేస్తున్నాను. పుట్టిన ప్రతి వ్యక్తి మరణించకతప్పదు. ఈ విషయాన్ని భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు చెప్పారు, ''జాతస్య మరణం ధృవం, ధృవం జన్మ కరిష్యతే''. అనగా పుట్టిన ప్రతి వ్యక్తీ మరణించక తప్పదు, మరణించిన ప్రతి వ్యక్తీ జన్మించక తప్పదు. మనిషిగా మనం పుట్టినందుకు మన జీవిత కాలంలో మంచి కార్యాలు చేయాలి. పదిమంది చేత మంచివాడని అనిపించుకున్న వ్యక్తే ఉత్తమ వ్యక్తి. కోట్ల విజయభాస్కరరెడ్డిగారు ఆ కోవకు చెందుతారు. విజయభాస్కరరెడ్డిగారు ఒక మారుమూల పల్లెలో సామాన్యమైన రైతు కుటుంబంలో జన్మించారు. ''ఇంతింతై వటుండింతై'' అన్న చందాన అంచెలంచెలుగా పైకి వచ్చిన వ్యక్తి వారు. 1955లో వారు శాసనసభ్యులుగా ఎన్నికైనారు. జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా, సహకారశాఖామాత్యులుగా, ఫైనాన్స్ మినిష్టర్‌గా, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగానే కాక కేంద్రంలో కూడా ఎన్నో మంత్రి పదవులను చేపట్టారు. తాను చేపట్టిన ప్రతి పదవికి ఒక హోదాను, గౌరవాన్ని తీసుకువచ్చారు తప్ప ఆ హోదాను కించపరిచేట్లు ప్రవర్తించేవారు కాదు. నాకు, విజయభాస్కరరెడ్డిగారికి మొదటనుండి కర్నూలు జిల్లాలో రాజకీయంగా మనస్పర్థలు ఉన్నప్పటికీ మా మధ్య వ్యక్తిగతంగా మంచి సంబంధం ఉండేది. నేను ఎప్పుడు ఎదురైనప్పటికీ స్నేహితంగా ''ఏమి ఎస్.వి.'' అని పలకరించేవారు, నేను ''అన్నా, బాగున్నారా'' అని పలకరించేవాడిని. 1959లో నేను మొట్టమొదటిసారిగా పోటీచేసి స్వల్ప ఓట్ల తేడాతో

ఓడిపోయినప్పుడు విజయభాస్కరరెడ్డిగారు ''ఎస్.వి. నువ్వు ఓడిపోయినందుకు బాధపడవద్దు, ఏదైనా పని ఉంటే ధైర్యంగా నావద్దకు వస్తూండు'' అని చెప్పిన వ్యక్తి ఆయన. 1972 వరకు మా మధ్య మంచి సంబంధం ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరపున కాకుండా ఇండిపెండెంట్‌గా పోటీచేసి నేను గెలుపొందినప్పటినుండి మా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అప్పటినుండి దురదృష్టవశాత్తు విజయభాస్కరరెడ్డిగారికి, నాకు రాజకీయంగా ఎప్పుడూ మనస్పర్థలు వస్తూనే ఉన్నాయి. 1992లో విజయభాస్కరరెడ్డిగారిపైన తెలుగుదేశం పార్టీ తరపున పార్లమెంట్‌కు నేను పోటీ పడవలసి వచ్చింది. 1996లో మరలా ఆయనపై పోటీచేసి ఓడిపోవటం జరిగింది. 1996లో పార్టీ నాయకత్వానికి నేను చెప్పటం జరిగింది. జిల్లానుండి ఒకేసారి ఒకే కుటుంబంనుండి నంద్యాల, కర్నూలులలో పోటీచేయవలసి వచ్చింది. పార్టీ నాయకత్వం నన్ను కర్నూలునుండి విజయభాస్కరరెడ్డిగారిపై, భూమా నాగిరెడ్డి నంద్యాలనుండి పి.వి. నరసింహారావుగారిపై పోటీచేయించటం జరిగింది. ఒకే కుటుంబంనుండి పోటీచేయటంవలన ఓడిపోవటం జరిగిందని మీద్వారా మనవిచేస్తున్నాను. ఎన్నిసార్లు విజయభాస్కరరెడ్డిగారు, నేను పోటీపడ్డప్పటికీ మామధ్య మనస్పర్థలు, బేదాభిప్రాయాలు లేవు. మేము బాగా కలసిమెలసి ఉండేవారము. ఆనాటి రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అయ్యేవి. ఎన్నికలైన తరువాత ఒకే కుటుంబ సభ్యులుగా అందరి ఇళ్లకు పోవటం, రావటం, స్నేహపూర్వకంగా పలకరించుకోవటం జరిగేది. ఈనాడు రాజకీయాలు ఎలా తయారయ్యాయంటే ఒక పార్టీవారు మరొక పార్టీవారిని పలకరిస్తే తక్కువైపోతామేమో అనే ఉద్దేశ్యంతో చాలామంది ఉన్నారు. అది తప్పు. రాజకీయాలకు, స్నేహాలకు ఎన్నడూ ముడిపెట్టకూడదు. రాజకీయాలలో రాజకీయంగా ఉండాలి, స్నేహంలో స్నేహితంగా ఉండాలని మనవిచేస్తున్నాను. విజయభాస్కరరెడ్డిగారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబాన్ని భగవంతుడు చల్లగా కాపాడాలని కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను, జైహింద్.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకశిర) : అధ్యక్షా, పెద్దాయనగా ఈ రాష్ట్ర ప్రజలందరి హృదయాల్లో శాశ్వత ముద్రవేసుకున్నటువంటి స్వర్గీయ శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారి మరణంపట్ల దిగ్భ్రాంతిని వ్యక్తంచేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి నా ప్రగాఢమైన సానుభూతిని తెలియచేస్తున్నాను. కోట్ల విజయభాస్కరరెడ్డిగారు రైతు పక్షపాతి. వారు ఏదైనా హోదాలో ఉన్నా, లేకపోయినా రైతులపట్ల సానుభూతితో వ్యవహరించేవారు. ఈ రాష్ట్రంలో రైతులకు ఏ ఇబ్బంది కలిగినా వారి తరపున మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించటంలో మొట్టమొదటి వ్యక్తిగా పెద్దాయన నిలిచేవారు. వారి వ్యక్తిత్వాన్ని గురించి మాట్లాడితే జాజీజ్భుట ఛీజీటజాజీజ్భుట అనే రెండు ్డటభుర్భు ఛిజ్భిటప్చిటట పెద్దాయనకు ఉండేవి. ఇష్టం ఉన్నా, ఇష్టం లేకపోయినా వారు నిర్భయంగా మనసువిప్పి చెప్పేవారు. ఎవరు, ఏమిటి, ఎక్కడ అనే విషయాలగురించి వారు జంకేవారు కాదు. ఏదైనా మనసువిప్పి చెప్పేవారు. ఈ రాష్ట్రంలో పేదప్రజలందరికీ ఆహారం అందాలి, అందరూ రెండు పూటలా ఏ ఇబ్బందీ లేకుండా తినాలనే గొప్ప ఉద్దేశ్యంతో ఈ రాష్ట్రంలో రూ.1.90 పైసల కే కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించిన మహనీయుడు శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి. వారు ముఖ్యమంత్రి అయిన వెంటనే ప్రారంభించిన పథకం ఇది. బీద పిల్లలందరూ చదువుకోవాలని, ఎవరూ మధ్యలో పాఠశాలలు మానివేయకూడదని, వారందరికీ పౌష్టికాహారం కల్పించేవిధంగా మధ్యాహ్న భోజన పథకం పెద్దాయన ప్రారంభించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. రెండవసారి ముఖ్యమంత్రిగా ఎన్నికైనప్పుడు వారి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసే మహద్భాగ్యం నాకు కూడా కలిగింది. I was Minister in Vijayabhaskara Reddy's Cabinet అని నేను ధైర్యంగా, గర్వంగా చెప్పుకునే అవకాశం నాకు కలిగించారు. ఈ రాష్ట్రంలోనే కాదు, దేశంలో ఎవరిని పలకరించినా వారికి ఉన్న ప్రత్యేక స్థానం తెలుస్తుంది. అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి బాగా దూరంగా ఉండేవారు. అటువంటి పెద్దాయన కేబినెట్‌లో మంత్రిగా పనిచేసినందుకు నిజంగా నాకు గర్వకారణంగా ఉంది. వ్యక్తిగత ఆర్భాటాలకు, ప్రచారానికి చాలా దూరంగా ఉండేవారు. ఇదే అసెంబ్లీలో, పెద్దాయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్షం తరపునుండి ఒక అంశాన్ని ఆనాడు లేవనెత్తటం జరిగింది.

ఉ.10.10

ఆయన ప్రచారార్భాటాలకు ఎంతో దూరంగా ఉండేవారు. ఆయన హయాంలో సంవత్సరానికి 25 కోట్ల రూపాయలు ప్రచారానికి ఖర్చు పెట్టారని ఒకసారి ప్రతిపక్షం నుండి విమర్శలు తలెత్తినప్పుడు ఆయన నిజంగా ప్రచారానికి సంవత్సరానికి25 కోట్ల రూపాయలు ఖర్చు అయిందా అని ఎంతో బాధపడ్డారు. ఆయన ప్రచారార్భాటాలకు ఎంతో దూరమనే విషయం ఈ సంఘటన వల్ల అర్థమవుతుంది.

ముఖ్యంగా ఆయన వెనుకబడిన మా అనంతపురం జిల్లా తరచుగా కరువు కాటకాలకు గురయ్యి ఎడారిగా మారిపోతున్నదని గుర్తించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి డి.పి.ఎ.పి. అనే ఒక ప్రత్యేక పథకాన్నిప్రవేశపెట్టడం ద్వారా రు.80 కోట్ల శాశ్వత నిధులు మా జిల్లాకు రావడానికి కృషి చేసిన పెద్దాయన. ఆ పెద్దాయన కృషి ఫలితంగానే ఈనాటికీ కాస్తో కూస్తో పనులు జరుగుతున్నాయి. ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్రానికే కాదు యావత్ దేశానికి కూడా తీరని లోటని నేను మనవిచేస్తున్నాను. దురదృష్టమైన విషయం ఏమిటంటే ఎన్నో అక్రమాలు, దుర్మార్గాలు చేసి ఎంతో సంపాదించిన వారు ఈనాడు ఎంతో బ్రహ్మాండగా జీవిస్తున్నారు. కాని అటువంటి వాటికి దూరంగా నీతి, నిజాయితీలతో, నిబద్ధతతో జీవితాన్ని కొనసాగించిన ఆయన చివరి దశలో ఆరోగ్యం క్షీణించినప్పుడు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని తెలిసింది. రాష్ట్రంలో రెండు సార్లు ముఖ్యమంత్రిగా, రెండు సార్లు కేంద్ర మంత్రిగా దాదాపు 45 సంవత్సరాలు రాజకీయాల్లో అత్యున్నత స్థానంలో కొనసాగిన వ్యక్తి చివరి దశలో ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారంటే ఆయన నీతి, నిజాయితీలను అందరు రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవలసిన అవసరముందని మనవి చేస్తూ అటువంటి నీతివంతమైన నాయకుని మరణం రాష్ట్రానికి, దేశానికి తీరని లోటని మరొకసారి గుర్తు చేస్తూ ఆ మహా నాయకుని మరణం పట్ల నా ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సంతాపాన్ని తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బి.వి.మోహన రెడ్డిః అధ్యక్షా, మన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి , స్వర్గీయ కోట్ల విజయభాస్కర రెడ్డి గారి గురించి గౌ.సభ్యులు ఎన్నో విషయాలు చెప్పడం జరిగింది. శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి గారు 1920వ సంవత్సరం ఆగస్టు 16వ తేదీన కర్నూలు జిల్లాలోని లద్దగిరిలో జన్మించడం జరిగింది. వారి రాజకీయం ఒక వినూత్నమైన శైలిలో కొనసాగింది. వారు చెప్పదలచుకున్న విషయాన్ని ఎంతటి పెద్దవారి ముందు అయినా నిర్మొహమాటంగా స్పష్టంగా గట్టిగాచెప్పేవారు. వారు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, రాష్ట్ర సహకార శాఖ మంత్రిగా, ఆర్థిక మంత్రిగా పని చేశారు.

అదేవిధంగా రెండు సార్లు కేంద్రమంత్రిగా, రెండు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేశారు . జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా మా జిల్లాకు ఎనలేని గౌరవాన్ని చేకూర్చిన మహా నాయకుడు ఆయన. ఆయన జిల్లాలో ఇరిగేషన్ రంగానికి చేసిన సేవల వల్ల పేద వర్గాలలో ప్రత్యేకించి రైతులలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన తన రాజకీయ జీవితంలో ఉన్నతమైన విలువలు పాటించిన మహా నాయకులు. ఆ మహా నాయకుని మరణం పట్ల మన ముఖ్యమంత్రి గారువెంటనే కర్నూలుకు వచ్చి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన అంత్యక్రియలలో పాల్గొని కర్నూలులో రెండెకరాల కిసాన్‌ఘాట్ స్థలాన్ని ఆయన అంత్యక్రియల కోసం మంజూరు చేయడం జరిగింది. రాజకీయాలలో చక్కటి విలువలకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి అయినటువంటి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి గారి మృతి పట్ల నా సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్) ః అధ్యక్షా, శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి గారి మృతి పట్ల నా యొక్క తీవ్రమైన సానుభూతిని తెలియజేస్తున్నాను. వారు స్వాతంత్ర్య సమరయోధులు. నీతికి, నిజాయితీకి మారు పేరుగా నిలిచిన మహా నాయకులు. వారు ఈ రోజున మన మధ్య లేకపోవడం ఈ రాష్ట్రానికే కాదు ఈ దేశానికి కూడా తీవ్రమైన లోటు అని తెలియజేస్తున్నాను. శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి గారు శాసన సభ్యునిగా, జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, మన రాష్ట్రానికి సహకార శాఖా మాత్యులుగా, ఆర్థిక శాఖామాత్యులుగా, కేంద్రంలో పరిశ్రమల శాఖామంత్రిగా, న్యాయశాఖామంత్రిగా మరియు మన రాష్ట్రానికి

రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రానికి, దేశానికి ఎన్నో సేవలు అందించారు. విజయభాస్కరరెడ్డిగారు ఎప్పుడూ రైతులు, పేదవర్గాలపట్ల ఎప్పుడూ ప్రేమ చూపించేవారు. ఆయన కిలో బియ్యం రూ.1.90 పైసలకు అందించే పథకాన్ని ప్రవేశపెట్టడం దీనికి మంచి ఉదాహరణ. అదేవిధంగా అతి చౌకగా కరెంట్ సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో రైతులకు ఒక హార్స్‌పవర్‌కు రూ.50 చొప్పున కరెంట్ సరఫరా చేశారు. అప్పుడు రైతులకు రోజుకు 24 గంటలూ కరెంట్ సరఫరా చేయించేవారు. అదేవిధంగా పేద పిల్లలకోసం మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టిన మహా నాయకుడు. ఆడపడచుల కోరికను మన్నించి మధ్యపాన నిషేధాన్ని కూడా అమలుచేసిన నాయకుడు. ఆరు నూరైనా ఆయన అనుకున్నది సాధించేవరకు విశ్రమించని వ్యక్తి. వారి సేవలు ఇంకా అవసరమైన సందర్భంలో వారు మృతిచెందటం మనకు తీరని లోటు అని తెలియచేస్తూ వారి మరణానికి నా సానుభూతిని తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. శిఖామణి (కోడుమూరు) : శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారు మన మధ్య లేని లోటు తీరనిదని తెలియచేస్తున్నాను. శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ఉన్నత విద్యను అభ్యసించిన వ్యక్తి. ఆయన స్వాతంత్ర్య పోరాటంలోఅనేక కష్టనష్టాలు భరించిన నాయకుడు. కర్నూలు జిల్లాపరిషత్ ఛైర్మన్‌గానూ, రెండుసార్లు రాష్ట్ర మంత్రిగాను, రెండుసార్లు కేంద్రంలో మంత్రిగాను, రెండుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగాను పనిచేసి రాజకీయాలలో నీతి, నిజాయితీలకు మారుపేరుగా నిలిచిన నాయకుడు. ఈరోజున కర్నూలు జిల్లాలో మారుమూల గ్రామాల్లో సైతం ఎన్నో పాఠశాలలు, కాలేజీలు నెలకొల్పిన మహా నాయకుడు. వారి హయాంలో రైతులకు 24 గంటలూ కరెంట్ సరఫరా చేయించిన వ్యక్తి. కర్నూలు జిల్లాలో కె.సి. కెనాల్ మరియు ఎల్.ఎల్.సి.ల ఆధునీకరణకు నాందిపలికిన వ్యక్తి. మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా రూ.1.90 పైసలకు కిలో బియ్యం చొప్పున సరఫరా చేసే పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆడపడచుల మొరను ఆలకించి మధ్యపాన నిషేధాన్ని ప్రవేశపెట్టారు. అదేవిధంగా బడుగు, బలహీన వర్గాల పిల్లలు పాఠశాలలలో చదువుకునే విధానాన్ని ప్రోత్సహించే విధంగా వారికి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆయన ఒకసారి మాట ఇస్తే ఎటువంటి ఒత్తిడులకు లొంగకుండా దానిని పాటించిన మహానాయకుడు. ఆయన ఏనాడూ పదవులను ఆశించలేదు. పదవులే ఆయనను వెదుక్కుంటూ వచ్చాయి. ముఖ్యమంత్రిగారు కర్నూలులో ఆయన పేరిట ఏర్పాటుచేసిన కిసాన్ ఘాట్‌నుత్వరలోనే అన్ని విధాలా అభివృద్ధిచేస్తారని ఆశిస్తున్నాను. అదేవిధంగా కె.సి. కెనాల్‌కు ఆ మహా నాయకుని పేరు పెట్టాలని మనవిచేస్తున్నాను. ఆయన లేని లోటు మా జిల్లాలో చాలా ఉంది. కాబట్టి ఆ మహా నాయకుని పేరు మీద కె.సి. కెనాల్‌కు నామకరణం చేయవలసినదిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను. ఈ సందర్భంగా వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తున్నాను.

ఉ. 10.20

*శ్రీ కె. విజయ రామారావుః అధ్యక్షా, కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారి మరణం పట్ల గౌరవనీయులైన ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, తగ్గిపోతున్న స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి గల నాయకుల్లో కోట్ల విజయభాస్కర్ రెడ్డిగారు ఒకరని మనవి చేస్తున్నాను. ఆ కోవకు చెందిన నాయకుల్లో, ఆ పోరాట స్ఫూర్తి గల నాయకుల్లో, వారి మరణంతో మరొకరిని కోల్పోయాం . ఆయన భౌతికంగా ఒక పొడగైన వ్యక్తి. స్పోర్ట్స్ ఫీల్డ్‌లో నుంచున్నా, రాజకీయ రంగంలో నుంచున్నా ఆయన చాలా పొడగైన వ్యక్తి అన్నది అందరికీ తెలిసిన విషయమే . నిష్కర్షగా మాట్లాడడంలో, ముఖ్యంగా ఏ విషయం పైనైనా సత్వర నిర్ణయాలు తీసుకోవడంలోనూ ఆయనకు ఆయనే సాటి అని మనం గుర్తుంచుకుంటున్నాం . అంతే గాకుండా వారి నిర్ణయాలలో, వారి వ్యక్తిగతమైన సంబంధాలలో గాని, ప్రజా సంబంధాలలో గాని స్వాతంత్ర్య స్ఫూర్తి ఒక వైపు, స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్ మరొక వైపు, రెండూ కూడా మిళితమై ప్రస్ఫుటంగా మనకు కనబడేవి అన్న విషయాన్ని నేను మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను . ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో రకాల ఒడిదుడుకులు ఎదురైనా తొణకకుండా, బెనకకుండా వాటిని ఎదుర్కొన్నటువంటి వ్యక్తి . ఇటువంటి రాజకీయ నాయకులను ఈరోజు మనం కోల్పోవడమన్నది దేశ రాజకీయాలకు, మన రాష్ట్ర

---

* An Astrisc mark before the name indicates confirmation by Member

రాజకీయాలకు, రాయలసీమకు, ముఖ్యంగా కర్నూలు జిల్లాకు తీరని లోటని, వారి మరణం పట్ల నా ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు, వారి అనుయాయులందరికీ తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి . జీవన్ రెడ్డి (జగిత్యాల) : అధ్యక్షా, పెద్దలు విజయభాస్కర్ రెడ్డి గారి మరణం పట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తూ, మన రాష్ట్రంలో 'పెద్దాయన' గా పిలువబడినటువంటి కోట్ల విజయభాస్కర్ రెడ్డిగారు నిర్మొహమాటి, నీతికి నిజాయితీకి మారుపేరుగా, అభివృద్ధి ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో పేర్కొనబడినటువంటి వారని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని, వెనుకబడ్డ తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కొరకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరద నీటి కాలువకు పరిపాలనా మంజూరు చేయడంతోబాటు అప్పటి ప్రధాన మంత్రి పి.వి. నరసింహారావు గారి చేతుల మీదుగా దానికి శంఖుస్థాపన చేసిన విషయం మీకు తెలిసిందే. దానితోబాటు రాష్ట్రంలో రైల్వే లైను లేని ఏకైక జిల్లా కేంద్రం కరీంనగర్‌కు రైలు మార్గం ఏర్పాటు చేయాలనే భావనతో పెద్దపల్లి-నిజాంబాదు వరకు రైల్వే లైను మంజూరు చేయించి శంఖుస్థాపన చేసిన విషయం కూడా మీకు తెలిసిందే .

ఆయన ఎప్పుడూ కూడా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, రైతుల అభివృద్ధి నే ధ్యేయంగా పెట్టుకున్నారు. ఆయనను కరీంనగర్ జిల్లా వాసులు ఎన్నటికీ మరచిపోలేరు. ఎందుకుంటే రాష్ట్రంలో అత్యధిక విద్యుత్ మోటార్లున్న కరీంనగర్ జిల్లాలో లో ఓల్టేజి సమస్యతో ఇబ్బందులు పడుతున్న సందర్భంలో వారు 220కెవి లైను మంజూరు చేయించి, నిర్మించిన ఘనత వారికే దక్కుతుందని చెప్పక తప్పదు. అంతేగాకుండా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి వారు అహర్నిషలు కృషి చేశారు. సాగునీటి సౌకర్యం, గిట్టుబాటు ధరలను రైతులకు కల్పించడం అనే విషయాలను ఆయన ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్య ముఖ్యమని తలంచి విద్యారంగంలో సౌకర్యాలు లేని హేబిటేషన్స్‌ను గుర్తించి పాఠశాల భవనాలను నిర్మించడం తదితర చర్యలు చేపట్టడానికి డిపెప్(డిస్ట్రిక్ట్ ప్రైమరీ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్)ను మంజూరు చేయించిన ఘనత కూడా పెద్దలు కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారికే దక్కుతుందని చెప్పక తప్పదు. ఎన్ని చెప్పినా, వారి చేయించిన పనులను దృష్టిలో పెట్టుకుని, వారి స్ఫూర్తితో , ఆశయాలతో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్లాలనే లక్ష్యంతో మనమంతా పని చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా వుందని భావిస్తున్నాను. మిత్రులు ఓవైసీగారు చెప్పినట్లు పెద్దాయనకు అల్పసంఖ్యాక వర్గాలపైన ప్రత్యేకమైన అభిమానం వుండేది. ముస్లింలలో 90శాతం మంది ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి వున్నారనే ఉద్దేశ్యంతో వారిని వెనుకబడినటువంటి బి.సి. లుగా గుర్తించడానికి జీ.ఓ. జారీ చేయించడం జరిగింది. దాన్ని అమలు చేయడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు చొరవ చూపాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పెద్దలు రాజశేఖర్ రెడ్డిగారు చెప్పినట్లు విజయభాస్కర్ రెడ్డి గారికి కర్నూలు-కడప కాలువ అంటే ప్రత్యేకమైన అభిమానం వుండేది. పెద్దాయన ఎక్కడ వున్నా, కెసి కెనాలుకు నీళ్లు వదిలారా? లేదా అనే విషయం గురించి వాకబు చేసేవారు. వారి స్ఫూర్తికి చిహ్నంగా కెసి కెనాలుకు 'కోట్ల కెనాల్' గా పేరు పెడితే బాగుంటుందనే భావనను వ్యక్తం చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి (తాడిపత్రి) : అధ్యక్షా, స్వర్గీయ కోట్ల విజయభాస్కర్ రెడ్డిగారి ఔన్నత్యం, గొప్పతనం గురించి ఎందరు ఎన్ని చెప్పినా ఇంకా చెప్పవలసి వుంది. విజయభాస్కర్ రెడ్డిగారు మంచి రాజకీయవేత్తగా, మంచి అడ్మినిస్ట్రేటర్‌గా పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. అదే సందర్భంలో వారు అమాయకులనే మాట చెబితే అది అతిశయోక్తి కాదు. ప్రక్కన, బయట ఎన్ని గోతులు త్రవ్వినా ఒక నాలుగు సార్లు చూస్తే నావాడు అని సదరు వ్యక్తిని అప్యాయంగా దగ్గరకు తీసుకునే గొప్ప వ్యక్తిత్వం ఆయనది. ఇంతకు ముందు అందరూ చెప్పినట్లుగా, ఎన్ని కష్టాలు వచ్చినా, ఇబ్బందులు వచ్చినా చెప్పిన మాటను నెరవేర్చడానికి ప్రయత్నం చేసే వాడే తప్ప ఇంత ఇబ్బంది వచ్చిందనీ, కష్టం వచ్చిందనీ మధ్యలో వదలి పెట్టే మనస్తత్వం ఆయనకు వుండేది కాదు.

నేను ఆయన కేబినెట్‌లో మంత్రిగా పని చేశాను. ఆయన ఎంత నిష్కపటి అంటే, 1994లో జనరల్ ఎలక్షన్స్ వచ్చినపుడు మాప్రాంతంలో ఎన్.టి. రామారావుగారు శంఖుస్థాపన చేసినటువంటి గాలేరు-నగరి ప్రాజెక్టును మీరు ప్రారంభం చేయాలని, దాని వల్ల అనంతపూర్, కర్నూలు జిల్లాలకు చాలా మేలు జరుగుతుందని కోరితే, ఎలక్షన్స్‌లో ఓడినా, గెలిచినా నాకు బాధ లేదు, మనం ప్రజలను మోసం చేయకూడదు, పదికోట్లు, పదిహేను కోట్లు ఖర్చు చేయడమన్నది ప్రభుత్వానికి సమస్య కాదు, రాష్ట్ర ప్రజలను మోసం చేయడం నాకు ఇష్టం లేదని నిర్మొహమాటాంగా చెబుతూ, దాన్ని ఇంకా డీటెయిల్డ్‌గా స్టడీ చేయవలసిన అవసరం వుందన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన మంత్రులకు ఆయన ఇచ్చినన్ని అధికారాలు ఈ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రులు కూడా ఇవ్వలేదు. ఆవిధంగా మంత్రులకు అధికారాలు ఇచ్చిన ఘనత విజయభాస్కర్ రెడ్డిగారికే దక్కుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎక్కడ వున్నా, ఎప్పుడూ కూడా రైతు గురించి, రైతు బాగోగుల గురించి ఆయన ఆలోచించే వారు. తన స్వార్థం కోసం, తన కుటుంబం కోసం ఏనాడు ఆయన ఆలోచించలేదు. అలాంటి వ్యక్తి మరణం నాకు, మా పార్టీకి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని, ఆ సర్వేశ్వరున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.10.30

శ్రీ జి.గడ్డెన్న (ముథోల్) : అధ్యక్షా, పెద్దాయన మరణం పార్టీకి, రాష్ట్రానికే నష్టం కాకుండా దేశానికి కూడా నష్టమని భావిస్తున్నాను. అలాంటి ఒక మహనీయుని గురించి ఒక మచ్చలేని మహనీయుడుగా వంద ఉదాహరణలు చెప్పవచ్చును. ఆయన ఎన్నో సంవత్సరాలు పదవిలో ఉన్నారు. కేంద్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా రకరకాల పదవులు చేపట్టిన తరువాత కూడా ఆయన జీవిత చివరి దశలో ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉండెనో ఆలోచిస్తే ఎంత త్యాగపురుషుడో మనకు అర్థమౌతుంది. అటువంటి మహనీయుడు మన మధ్య లేనందున నేను వ్యక్తి గతంగా చాలా బాధపడుతున్నాను. ఆయనకు శిష్యుడుగా మేము ఉన్నామని చెప్పుకుంటున్నాను. అటువంటి నాయకుడు మాకు దొరికినందుకు చాలా గర్వపడుతున్నాము. ఆయన చేసిన సేవల గురించి ఎంత చెప్పినా కరువే. గౌరవనీయులు రాజశేఖర్ రెడ్డిగారు చెప్పినట్లుగా కెసి కెనాల్‌కు ఆయన పేరు పెట్టాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము. ఆ విధంగా ఆయన మరణించిన తరువాత కూడా ఆయన గురించి ఏ ప్రపోజల్సు వచ్చినా, ఏ సజెషన్సు వచ్చినా అంతే విలువ ఇచ్చినట్లయితే ముఖ్యమంత్రిగా మీ విలువ కుడా పెరుగుతుందని భావిస్తున్నాను. ఆయన కుటుంబీకులకు నా సంతాపం తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కోళ్ల అప్పల నాయుడు (ఉత్తరపల్లి) : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుగారు ప్రవేశ పెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. కోట్ల విజయభాస్కర్ రెడ్డిగారు మంచి రాజకీయ వేత్త, దయాసాగరుడు, విశాల హృదయుడు. పది సంవత్సరాలపాటు వారి అనుచరుడిగా ఈ శాసనసభలో పనిచేయడం జరిగింది. 1962లో , 1967లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నన్ను ప్రజలు గెలిపించారు. ఆనాడు సంజీవ రెడ్డిగారి ప్రభుత్వంలో, కాసు బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వంలో, మాజి ప్రధాని పి.వి.నర్సింహరావుగారి ప్రభుత్వంలో శాసనసభ్యుడిగా పనిచేసిన పరిస్థితులు ఇవ్వాళ నాకు జ్ఞాపకం వస్తున్నాయి. విజయభాస్కర్‌రెడ్డిగారు చాలా విశాలమైన హృదయం గల పెద్ద మనిషి. ఆయన నన్ను ఎప్పుడూ ఒరే అని సహృదయంతో, ఆప్యాయతతో పిలిచేవారు. అలాగే స్వర్గస్తులైన అన్న రామారావుగారి ప్రభుత్వంలో శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు, మా నియోజకవర్గంలో ఫైర్ యాక్సిడెంట్లు జరిగి, ఐదారు గ్రామాలు కుప్పకూలిన సమయంలో నేను వారిని వెయ్యి ఇళ్లు కావాలని అడిగితే నీవు అక్కడి నుండి అడుగుతావేరా? ఇక్కడికి వచ్చి అడుగు అని, ఆప్యాయతతో వెయ్యి ఇళ్లు ఇచ్చిన పరిస్థితి ఉంది. ఆయన ఆసుపత్రిలో ఉన్నప్పుడు పది, పదిహేను రోజులలో చనిపోతాడనగా , నేను వెళ్లి కలవగా , అదే సమయానికి కేంద్ర మంత్రివర్యులు దత్తాత్రేయగారు అక్కడ ఉన్నప్పుడు ఏడుసార్లు ఎమ్.ఎల్.ఎ. అయ్యాడని నన్ను పరిచయం చేయటం మరువ లేనిది. ఆయన విశాల హృదయుడు. ఆయన జీవితం అంతా కూడా రాజకీయాలలోనే గడచిపోయింది. స్వర్గస్తులైన విజయభాస్కరరెడ్డిగారి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యు.పురుషోత్తమరెడ్డి (రామన్నపేట) ః అధ్యక్షా ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. స్వర్గీయ విజయభాస్కరరెడ్డిగారితో నాకు సుదీర్ఘమైనకాలం సాహచర్యం , సాన్నిహిత్యం ఉంది. 1956లో సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రి పదవికి పోటీ చేసినప్పుడు కర్నూలు వెళ్లడం జరిగింది. అప్పుడు సంజీవరెడ్డిగారి క్యాంపులో విజయభాస్కరరెడ్డిగారు ఇన్‌ఛార్జ్‌గా ఉండేవారు. సంజీవరెడ్డిగారు మమ్ములను చూడమని, బాగా చూసుకోమని అన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు సన్నిహితంగా ఉండేవారము. ఆయన ఎన్నో పదవులు అలంకరించినారు, బ్రహ్మానంద రెడ్డిగారు, ఆయనను శాసనసభ్యుడు కాకున్నా మంత్రిగా తీసుకున్నాడు. బ్రహ్మానందరెడ్డిగారి మంత్రి వర్గంలో ఆయనతో పాటు పనిచేసే అదృష్టం నాకు కలిగింది. ఎన్నో రంగాలలో మేము కలసిపనిచేయడం జరిగింది. తరువాత ఆయన ప్రతిభా పాటవాలతో రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శిగా, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా , కేంద్రంలో మంత్రిగా ఎన్నో పదవులు అలంకరించి, వాటికి వన్నె తెచ్చాడు. ఆయన ఎన్నో సమస్యలను పరిష్కారం చేసినప్పటికి, ఎన్నో ప్రజోపయోగ కార్యక్రమాలు చేసినప్పటికి ఆయన చేసిన పనులగురించి చెప్పుకోవడం శక్తి ఆయన దగ్గర లోపించింది.

ఉ. 10.40

ఆయన రు. 1 .90 పైసలకు కిలో బియ్యం ఇచ్చిన విషయం అందరికి తెలుసు . ఒక హార్సుపవర్‌కు రూ.50/- మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టింది ఆయనే . మధ్యాహ్న భోజన పథకం తీసుకువచ్చింది కూడా ఆయనే . ఆయన ఇంకా ఎన్నో కార్యక్రమాలు తీసుకువచ్చినా కూడా సరైన ప్రచారం లేక ఆయన ను మర్చిపోవడం జరిగింది . ఆయనకు ఈ విధంగా మరణం వస్తుందని మొదటే ఊహించాము . బాగా సిగరెట్లు కాల్చేవారు . పైపులు వాడేవారు . నేను కూడా ఆయనతోపాటు కాల్చేవాడిని . ఇద్దరం సిగరెట్లు కా ల్చుతూ కూర్చునేవారము. ఎస్‌వి. సుబ్బారెడ్డిగారు, వెంకటరెడ్డిగారు, విజయభాస్కరరెడ్డిగారు, వీరు ఛైన్ స్మోకర్సు . సిగరెట్టు వదిలే ప్రశ్న లేదు . ముగ్గురు కూడా క్యాన్సర్‌తో చనిపోతారు అనుకున్నాము . వెంకటరెడ్డిగారి మరణం , ఎస్‌వి . సుబ్బారెడ్డిగారి మరణం కూడా క్యాన్సర్‌వల్ల సంభవించింది . అలాగే విజయభాస్కరరెడ్డిగారు కూడా క్యాన్సర్‌తో చనిపోయారు . 25 సంవత్సరాల క్రితం సిగరెటు మానినప్పటికీ అప్పటి సిగరెటు ప్రభావంవల్ల ఇప్పుడు క్యాన్సర్ వచ్చింది . అందుకే దీనిని దృష్టిలో పెట్టుకుని, ముఖ్యమంత్రిగారితో కోరేది ఏమిటంటె, ఇప్పటికైనా ఈ పొగాకు – సిగరెట్లు , చుట్టలు, బీడీలు, గుట్కాలు, ఇలాంటివి అన్ని టిని కూడా తొందరగా నిషేధిస్తే ఎంతో మంది జనం బాగుపడతారు . ఆర్థికంగా కూడా బాగుపడతారు చాలామంది . క్యాన్సర్ రోగాన్ని తగ్గించినట్లు అవుతుంది . విజయభాస్కరరెడ్డిగారి పేరు మీద చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను . విజయభాస్కరరెడ్డిగారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాధించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎం . మారెప్ప (ఆలూరు) ః- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను . మాజీ ముఖ్యమంత్రి, గౌరవనీయులు, పెద్దలు కోట్ల విజయభాస్కరరెడ్డిగారు కుగ్రామం నుంచి వచ్చి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఎన్నో విలువైన పదవులను పొంది ఆ పదవులకు వన్నె తెచ్చిన వ్యక్తి – విజయాలకు విజయుడుగా, ఆత్మీయులకు ఆత్మీయుడుగా, ఆపదలో వున్నవారికి, ఆపద్భాంధవుడుగా, బడుగువర్గాలకు ఆశాజ్యోతిగా , కర్నూలుకు పెద్దాయనగా, ప్రతి హృదయాలలో ఒక వ్యక్తిగా, ఒక శక్తిగా, మంచి పరిపాలనా దక్షుడిగా, నిష్కలంకమైన పరిపాలనా దక్షుడిగా పేరు పొందిన వ్యకి. ఆయన శాశ్వతమైన పథకాలు ప్రవేశపెట్టి, శాశ్వతంగా ప్రతి ఒక్కరి హృదయాలలో స్థానం పొందిన వ్యక్తి .

జనాకర్షణ పథకాల జోలికి పోకుండా పేదవారికి ఏవి అయితే ఉపయోగపడతాయో వాటిని ప్రవేశపెట్టిన వ్యక్తి . మధ్యాహ్న భోజన పథకం దీనికి ఉదాహరణ మహిళలు అడిగిన వెంటనే మద్యపాన నిషేధం విధించిన వ్యక్తి . వ్యవస్థ బాగుపడాలంటె, ఈ సంస్థలు బాగుపడాలంటె, వ్యక్తులు మంచి వారు కావాలి . మహిళలను దృష్టిలో పెట్టుకుని మద్యాన్ని రద్దు చేసిన వ్యక్తి . వ్యక్తి మంచివాడు అయితే వ్యవస్థ బాగుపడుతుంది . వ్యవస్థబాగుపడితే ఈ అవస్థలు వుండవని గమనించి విజయభాస్కరరెడ్డిగారు

ఆలోచించి మద్యపానాన్ని నిషేధించారు . ఎక్కువ జనాకర్షణ పథకాలకు పోకుండా త్రాగునీరు, సాగునీరు, వ్యవసాయ రంగానికి అధికంగా నిధులు ఇచ్చి అపర భగీరథుడు అని పేరు గాంచిన వ్యక్తి . ఆ వ్యక్తి లేకపోవడం ప్రత్యేకంగా కర్నూలు జిల్లాకు గాని, మా పార్టీకి గాని తీరని లోటు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో కొన్ని సందర్భాలలో సమయస్ఫూర్తిగా సలహాలు ఇవ్వడంలో ఆయన లేని లోటు స్పష్టంగా వుంది . ఈరోజు విజయభాస్కరరెడ్డిగారు చేసిన సేవలు, ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రిగారు ఆయన ఒక శాశ్వతమైన రూపంగా, ఒక దీపంగా వుండే విధంగా చూడాలి . చెన్నారెడ్డిగారు, మాజీ ముఖ్యమంత్రిగారికి ఎలా ఇచ్చారో, ఎన్.టి . రామారావుగారికి ఎలా ఇచ్చారో, విజయభాస్కరరెడ్డి – మహానుభావుడు చేసినటువంటి సేవలను స్ఫూర్తిగా తీసుకుని ఆయన పేరు మీద ఒక ట్రస్టులాంటిది ఏర్పాటు చేస్తే బాగుంటుంది . పదవులు తాత్కాలికం . మనం చేసిన పనులు శాశ్వతం అనేది గమనించినటువంటి వ్యక్తి . లిఫ్టు ఇరిగేషన్‌గాని, బావులుగాని, ఎస్‌సిలకు మాత్రమే వుండేవి. మండలంలో 50 బోర్లు వుండేవి . బి.సి. లకు కూడా వుండాలనే ఉద్దేశ్యంతో వారికి కూడా కల్పించారు . ఆయన ఆత్మకు శాంతి కలుగాలని , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియచేస్తూ, నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను .

*శ్రీ కె . ఇ . ప్రభాకర్ :– అధ్యక్షా, కోట్ల విజయభాస్కరరెడ్డిగారి మరణం పట్ల నా సంతాపాన్ని తెలియచేస్తున్నాను. ఒకే జిల్లాలో వున్నాగాని, ఇంతవరకు నేను విజయభాస్కరరెడ్డిగారిని ఎప్పుడూ కలువలేదు . అయితే 1989 సంవత్సరంలో అనుకుంటాను – ఆయన ఎన్నికల్లో నిలబడినప్పుడ్రు, మా ఇంటికి వచ్చినప్పుడు మాత్రం వ్యక్తిగతంగా కలుసుకోవడం జరిగిరిది . ఆయన జిల్లాలో ఉన్నతమైన పదవులు అలంకరించిన వ్యక్తిగా పేరు తెచ్చుకోవడం జరిగింది . ముఖ్యంగా, కర్నూలు జిల్లాలో కె.సి . కెనాల్ ఆధునికీకరణ గురించి ఆయన చాలా తీవ్రంగా కృషిచేయడం జరిగింది . వారి మృతి రాష్ట్రానికే కాదు, కాంగ్రెసు పార్టీకి తీరని లోటు . వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢసంతాపాన్ని, సానుభూతిని తెలియచేస్తున్నాను .

శ్రీ డి . శ్రీనివాస్ (నిజామాబాద్) :– అధ్యక్షా, ఈరోజు విజయభాస్కరరెడ్డిగారు మనతోలేరని ఆలోచిస్తేనే ఎంతో బాధగా వుంది . ఎందుకంటే వారికి వారే సాటి . ఒక మచ్చ లేని నాయకుడు . కర్నూలు జిల్లాలోని చిన్న గ్రామంలో పుట్టి, జాతీయస్థాయికి ఎదిగి, రెండుసార్లు ముఖ్యమంత్రిగా వుండి, రెండుసార్లు కేంద్ర మంత్రిగా, కాంగ్రెసు కమిటీల్లో హైయెస్ట్ స్థానంలో వుండి, కాంగ్రెసు వర్కింగు కమిటీలో, ఎలక్షన్ కమిటీలో సభ్యులుగా వుండి, జిల్లాలో జిల్లాపరిషత్తు ఛైర్మన్‌గా ఈ రాష్ట్రానికి ఎనలేని సేవ చేసిన సంగతి ప్రతిఒక్కరికి తెలుసు . ఇదే శాసనసభలో, వారు రాష్ట్రానికి సంబంధించిన ఎన్నో పెండింగు ప్రాజెక్టులకు క్లియరెన్సు తెచ్చిన రోజు, రాష్ట్ర శాసనసభలో వారిని అభినందిస్తూ, అన్ని పార్టీలు తీర్మానం చేసిన విషయం గుర్తు చేస్తున్నాను . నాకు చిన్నప్పటి నుంచి, నా విద్యార్థి దశ నుండి ఆయనతో చాలా సన్నిహిత సంబంధాలు వున్నాయి . కొడుకు మాదిరిగా వున్నాను. 1969లో నిజామ్ కాలేజీలో, అంత పెద్ద తెలంగాణా ఎజిటేషన్ సమయంలో వారిని నేను మా కాలేజీ ఫంక్షన్‌కు ఆహ్వానించడం జరిగింది . ఆరోజులు నాకు జ్ఞాపకం వస్తున్నవి . అప్పుడు ఆయన స్టేట్ ఫైనాన్సు మినిస్టరుగా వున్నారు . వారితో అవినాభావ సంబంధం వుండేది . నేను ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను . ఒక విద్యార్థి నాయకుడిగా, మరియు ఆ యన కెబినెట్‌లో మంత్రిగా వుండె అవకాశం కలిగింది . మరి, ఈరోజు శాసనసభలో ఆయన సంతాపంపై కూడా నాకు మాట్లాడే అవకాశం ఏర్పడింది . అన్ని పదవులు వారు అనుభవించారు . ఎక్కడ కూడా ఆయన గురించి చెడుగా మాట్లాడే అవకాశం లేదు. ఆనాడు కేంద్రంలో రాజీవ్‌గాంధి ప్రధాన మంత్రిగా వున్న సమయంలో విపక్ష పార్టీలు కాంగ్రెసులో వున్న నాయకత్వం గురించి కొన్ని కామెంట్సు చేసినప్పుడు రాజీవ్‌గాంధిగారు నాతో అన్నారు . చాలా క్లీన్‌గా వున్న వ్యక్తులు విపి . సింగ్ లాగా విజయభాస్కరరెడ్డిగారు వున్నారు అనే మాట అందరికి తెలుసు .

ఉ.10.50

---

*

వారు రాష్ట్రాభివృద్ధి విషయంలో ఎటువంటి ఇష్యూ వచ్చినా కాంప్రమైజ్ కాకుండా, రెండు సార్లు ముఖ్యమంత్రిగా ఉండగా కానీ, కేంద్ర మంత్రిగా ఉండగా కానీ వేలాది కోట్ల రూపాయలు ఈ రాష్ట్రానికి తరలించి, వారి హయాంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన విషయం ఎవరూ మరువలేరు. ఆయన మరణం కేవలం కాంగ్రెస్ పార్టీకే కాదు, రాష్ట్రానికే తీరని లోటు. రాష్ట్రానికే పెద్ద దిక్కు లేకుండా పోయింది అనడంలో అతిశయోక్తి లేదని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని, మనస్థైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. వారి సేవలను గుర్తించి, వారు ఏ లైన్‌లో ఆలోచించేవారో, వాటిని గుర్తించి, రాష్ట్ర రాజధానిలో వారి గౌరవార్థం, జ్ఞాపకార్థం ఏదయినా కార్యక్రమాన్ని చేపడితే బాగుంటుందని ప్రభుత్వానికి సూచననిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ పి. జగన్మోహన రావు (బొబ్బిలి) : మేడమ్ స్పీకర్, కోట్ల విజయ భాస్కర రెడ్డిగారి మృతి పట్ల నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. వారి మంత్రివర్గంలో అటవీ శాఖ మంత్రి బాధ్యతలు నిర్వహించే భాగ్యాన్ని వారు ప్రసాదించిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, వారి మృతి పట్ల నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. రెండు సార్లు వారు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో, వారి క్యాబినెట్‌లోని సభ్యులను చూసినట్లయితే, బలహీన వర్గాలకు పెద్ద పీట వేశారు అనేది తెలుస్తుంది. ఆయన రైతు బంధు. రైతులకు ఈనాడు చట్టబద్ధంగా పాస్ బుక్స్ వచ్చాయంటే అది వారి చలవే. మధ్యదళారుల ఇన్‌ఫ్లుయెన్స్ వల్ల రైతులు ఇబ్బంది పడే తరుణంలో, వారు ముఖ్యమంత్రిగా ఉండగా మార్కెట్ యార్డ్స్‌లో రైతు బంధు కార్డులను ప్రవేశపెట్టడం అనేది వారి ఆలోచనే. దాని వల్ల చాలా మంది తెలంగాణాలో ఈ నాడు లబ్ది పొందుతున్నారు. అట్లాగే మా ప్రాంతంలో రెండు చెరకు ఫ్యాక్టరీల తాలూకు పొగ గొట్టాలు గాలి తీవ్రతకు పడిపోతే ఒకేసారిగా రు. 60 లక్షలు ప్రభుత్వం నుంచి ఇచ్చి, బాగు చేయించి, రైతులను, కార్మికులను ఆదుకున్న మహా మనిషి. కర్నూలులో వారి టైంలో కె.సి కెనాల్ త్రవ్వారు. చిరాన్ పేలస్‌కు నేషనల్ పార్క్ స్టేటస్ ఇచ్చిన ఘనత వారికే దక్కుతుంది. మా ప్రాంతంలో నాగుపాములు అంతరించిపోతున్న దశలో, వారిని కోరితే శ్యాంక్చురీని ఇచ్చారు. రు. 363 కోట్లు ప్రపంచ బ్యాంకు నుండి తెచ్చి అటవీ సంపదను పెంచడానికి, వన సంరక్షణ సమితులు ఈ నాడు పని చెయ్యడానికి వారే కారకులని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా, మేడమ్, మీరు హైదరాబాదుకు అతి త్వరితంగా ప్రయాణం చేయడానికి వీలు కలిగేలా రోడ్డు వేశారు. విశాఖపట్నం-గాజువాక రోడ్డు ఎయిర్‌పోర్టుకు రావడానికి గాను వారు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రిగా ఉండగా ఎ.డి.బి నుంచి చేయించారు. హైదరాబాదులోని నెక్లెస్ రోడ్డు వారు ప్రసాదించినదే. ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను, విజయభాస్కర రెడ్డిగారి విగ్రహాన్ని తప్పకుండా హైదరాబాదులో పెడతామని అన్నందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. బొటానికల్ గార్డెన్స్‌కు వారి పేరు పెడతామన్నారు. అందుకు ధన్యవాదాలు. కె.సి కెనాల్‌కు తప్పకుండా వారి పేరు పెట్టాలని అడుగుతున్నారు. పెడతారని ఆశిస్తున్నాను. విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ వద్ద ఇంజనీరింగు కాలేజి హాస్టల్ ఎ.డి.బి. ఫుడ్ జంక్షన్ వద్ద వారి విగ్రహాన్ని పెట్టడానికి కూడా ఆలోచిస్తే బాగుంటుంది. కేంద్ర రాష్ట్ర సంబంధాల విషయంలో వారు చూపిన ప్రతిభ అద్భుతం. ఆ నాటి నుంచి వారు అందరికీ ఆదర్శంగా ఉండి, అనేక కార్యక్రమాలను కేంద్ర సహకారంతో ఈ రాష్ట్రానికి తెచ్చిన విషయం మనవి చేస్తున్నాను. వారి గురించి ఒక్క మాటలో చెప్పాలంటే బీద ప్రజల హృదయాలలో ఆయన ఏ విధంగా చోటు చేసుకున్నారంటే అందుకు వారి అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రజలే అందుకు నిదర్శనం. నేను వారి అంతిమ యాత్రకు కర్నూలు వెళ్లాను. 3 లక్షల మంది ప్రజలు అందులో పాల్గొన్నారు. అటువంటి మహానుభావుడు ఈ రోజున లేరు. పార్టీలో గౌరవప్రదమైన పదవులలో ఉండి, క్రమశిక్షణా సంఘ ఛైర్మన్‌గా దేశ రాజకీయాలలో చోటు చేసుకుని, నీతి నిజాయితీలకు మారుపేరుగా నిలిచారు. వారు ఇప్పుడు లేరు అంటే చాలా బాధగా ఉంది. వారి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియచేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డిః  మేడమ్, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. వారు మహోన్నత వ్యక్తి అనేది అందరి ఏకాభిప్రాయం. వారు అందరికీ ఆత్మీయులే. అందరూ గౌరవించే వ్యక్తిగా, పూజించే వ్యక్తిగా ఉండడం చాలా సంతోషమైనది. వారు ఇచ్చిన మార్గాన్ని, వారు నడుచుకున్న విధానాలను అందరం అలవాటు చేసుకుని, ఆ బాటలో నడవడం వారికి నిజమైన నివాళి అర్పించే విధానం. వారు చనిపోగానే ముఖ్యమంత్రిగారు వారి కుటుంబాన్ని పరామర్శించారు. చనిపోక ముందు కూడా హాస్పటల్‌కు వెళ్లి చూసి రావడం జరిగింది. లోక్‌సభ స్పీకర్‌గారు, స్థానిక నాయకులు అందరూ వెళ్లారు. వారి కుటుంబ సభ్యులు చెప్పిన ప్రదేశాన్ని కేటాయించారు. నేరుగా క్రిమేషన్‌కు అటెండ్ అయినారు. పార్టీలకు అతీతంగా పెద్దాయనకు ఇచ్చిన గౌరవం అందరూ సంతోషించవలసిన విషయంగా గుర్తు చేస్తున్నాను. ఆయన గుర్తుగా ప్రత్యేకించి ఏదయినా ఏర్పాటు చెయ్యాలి. ప్రభుత్వపరంగా వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన తెచ్చారు. కె.సి కెనాల్‌కు వారి పెట్టాలని కోరుతున్నారు. అది చాలా పాత ప్రాజెక్టు. పేరు పెట్టాలని కానీ వద్దనికానీ అనడం లేదు. ఎస్.ఆర్.బి.సి క్రొత్త ప్రాజెక్టు. అది కేవలం కర్నూలుకు ఉపయోగించేది. దానిపై చర్చించి, వారి రిమంబరెన్స్‌గా పెట్టుకుంటే మంచిది. ఇందులో రాజకీయాలు లేవు. తప్పకుండా కన్సిడర్ చెయ్యవచ్చును. వారు నన్ను కొడుకు కంటే ఎక్కువగా చూసేవారు. నాకు కూడా వారు తండ్రి కంటే ఎక్కువే. 30 సంవత్సరాలుగా ఎంతో అభిమానించేవాడిని. వారు ముఖ్యమంత్రిగా ఉండగా, మేము అపోజిషన్‌లో ఉన్నాము. ఏ రోజునా ఎటువంటి మిస్‌అండర్‌స్టాండిగ్స్ రాలేదు. తెలుగుదేశం పార్టీలో రామారావుగారు, విజయభాస్కర రెడ్డిగారు ఒకరినొకరు చాలా అభిమానంతో గౌరవించుకునేవారు. ఎప్పుడూ కించపరిచే విధంగా మాట్లాడలేదు. తెలుగుదేశం పార్టీ పట్ల అలసత్వంగా మాట్లాడిన సంఘటన ఒకటి కూడా లేని విషయాన్ని గుర్తు చేస్తున్నాను.  తెలుగుదేశం పార్టీ బాగా పరిపాలిస్తున్నది అనే మాటలు చాలాసార్లు చెప్పిన విషయం గుర్తు చేస్తున్నాను. వారికి బాధ కలిగితే, ఎక్కడ కలిగిందో తెలుసుకోండి. అటువంటి పెద్ద వ్యక్తిని కించపరిచే విధంగా చాలా సంఘటనలు జరిగాయి.

ఉ. 11.00

ఒకసారి ముఖ్యమంత్రిగా రాజీనామా కూడా చేశారు.  అది బయటకు రాలేదు.  చాలామందికి తెలియదు.  ఆ విషయాల జోలికి నేను పోదలచుకోలేదు.  చనిపోయేటప్పుడు కూడా వారి ఆత్మ క్షోభించింది.  ఇంకా ఎక్కువ కాలం బ్రతికి ఉండి అవమానాలు భరించేదానికన్నా త్వరగా పోతే బాగుండు అని భావించాము.  ఒక హుందాతనంతొ మాట్లాడుకుంటూ మనం అందరమూ ముందుకు వెళితే బాగుంటుంది.  చనిపోయాక పొగడడం కంటే బ్రతికి ఉన్నప్పుడు  గౌరవించినట్లయితే బాగుంటుంది అని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి (కమలాపురం) :– మేడమ్ స్పీకర్, స్వర్గీయ కోట్ల విజయభాస్కర రెడ్డి గారి మృతికి సంతాప తీర్మానాన్ని ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన దానికి మనస్ఫూర్తిగా మద్దతు ప్రకటిస్తున్నాను.  స్వాతంత్ర్య సమరం నుంచి పాల్గొని ఇప్పటి వరకు వివిధ తరాల వ్యక్తులతో కలసిమెలసి రాజకీయంగా చిన్న స్థాయి నుంచి అత్యున్నత శిఖరాలకు ఎదిగిన మహనీయ వ్యక్తి. ఈనాడు రాష్ట్రంలో ఎన్నో కార్యక్రమాలు జరుగుతుంటే ఆ కార్యక్రమాలు అన్నిటికి కూడా వారు శ్రీకారం చుట్టారు అన్న విషయాన్ని మరొకసారి గుర్తు చేస్తున్నాను.  అంతే కాకుండా మొట్టమొదటిగా పేద ప్రజలకు రూపాయికి కిలో బియ్యం పథకం ప్రవేశ పెట్టారు.  స్కూలు విద్యార్థులలో డ్రాపౌట్స్ ఉండకూడదు అని మధ్యాహ్న భోజనం పథకం ప్రవేశ పెట్టారు.  రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని విద్యుచ్ఛక్తికి సబ్సిడీ ఇచ్చారు.  సంక్షేమ కార్యక్రమాలే కాకుండా సామాజికంగా పేద వర్గాల అభ్యున్నతికి మద్యపాన నిషేధం పాక్షికంగా మొదలు పెట్టారు.  ఒకేసారి మొత్తంగా మొదలు పెడితే మద్య పాన నిషేధం సంపూర్ణంగా ప్రభుత్వం అమలు జరపలేకపోయి ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉందని మొట్టమొదట పాక్షికంగా దీనిని ప్రవేశ పెట్టారు.    కాపులను మైనారిటీలను బిసిలుగా గుర్తించమని చెప్పిన వ్యక్తి.   వారి సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలు మొదలు పెట్టింది ఆయన హయాములోనే.

అదే విధంగా రైతుల సంక్షేమం కోసం మంచినీటి పథకాలకు, సేద్యపు నీటి రంగానికి విద్యుచ్ఛక్తి రంగానికి అత్యధిక నిధులను కేటాయించింది వారి హయాములోనే. వివిధ జిల్లాల్లో సేద్యపు నీటి రంగంలో, ప్రాజెక్టుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన విషయ మీకు గుర్తు చేస్తున్నాను. విద్యుచ్ఛక్తి కొరతను దృష్టిలో పెట్టుకుని విద్యుదుత్పత్తి కోసం ఎలక్ట్రిసిటీ బోర్డు ద్వారా కాకుండా 6 విద్యుత్తు కేంద్రాలను కేంద్రం మంజూరు చేస్తే అందులో ఎక్కువ భాగం మన రాష్ట్రానికి తీసుకు వచ్చిన వ్యక్తి. రైతుల సంక్షేమం కోసం వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల విషయంలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. అటువంటి కార్యక్రమాలు ఎన్నో ఈ రాష్ట్రంలో అమలు జరుగుతున్న విషయం నేను మరీ ముఖ్యంగా గుర్తు చేస్తున్నా ను.

ఈ రోజు రాజకీయాలలో నైతిక విలువలకు, నీతికి స్థానం ఉంది అని తెలియజేసిన వ్యక్తి. పదవుల కోసం ఆయన వెంపర్లాడడం కాదు. పదవులే ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి. అటువంటి వ్యక్తిని మార్గదర్శకంగా తీసుకుని నైతిక విలువలను పాటిస్తూ, నీతి వంతంగా ఉంటే ఎన్నో ఉన్నత స్థానాలకు ఎదగవచ్చు. మనం అందరం కూడా వారి మార్గదర్శకత్వంలో నడవాలి. వారి గురించి ముఖ్యమంత్రి గారు ఎన్నో కార్యక్రమాలు చేశారు. మేము వారిని అభినందిస్తున్నాము. ఆయన కీర్తి ప్రతిష్టలు రాష్ట్రంలో అయితేనేమి, జిల్లాలలో అయితేనేమి శాశ్వతంగా ఉండడానికి వారి పేరు పెట్టారు. అలాగే వారి విగ్రహం స్థాపిస్తున్నారు. నాది ఒక విన్నపం ఉంది. వారు చనిపోయే ముందు మా పార్టీ అధ్యక్షురాలు ఆయన దగ్గరకు వచ్చినప్పుడు రాజకీయాలకు సంబంధించి ఎన్నో విషయాలు మాట్లాడుతూ కెసి కెనాల్ గురించి మాట్లాడారు. నా జీవితంలో నేను చూడలేదు. కెసి కెనాల్ పనులు ఆగిపోయినందువల్ల కరువు వచ్చిందని చెప్పి చనిపోయేటప్పుడు కూడా మర్చిపోకుండా కెసి కెనాల్ గురించి మాట్లాడారు. కెసి కెనాల్ చేపట్టడంలో వారు ఎన్నో కార్యక్రమాలు చేశారు కాబట్టి కనీసం ఆ కెసి కెనాల్‌కు వారి పేరు పెడితే చిరస్మరణీయంగా ఉంటుందని కోరుతున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నాను. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు) :- మేడమ్ స్పీకర్, ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానానికి హృదయ పూర్వకంగా మద్దతు తెలియజేస్తున్నాను. విజయభాస్కర రెడ్డి గారి గురించి చెప్పాలంటే ఒక కొటేషన్ చెప్పాలి."A man of honesty and integrity is accepted, believed, trusted, befriended and respected by all irrespective of parties." కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోని డిసిప్లినరీ విభాగానికి ఆయన రెండు సార్లు ఎన్నిక అయ్యారు. ఆయన డిసిప్లినరీ కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు మేము యువకులకు మొట్టమొదటిసారిగా ఎన్నిక అయినప్పుడు వారిని కలవడం జరిగింది. ప్రతి రోజు ఉదయం 8.30 గంటలకు విజిటర్స్ కోసం వారు బయట కూర్చునే వారు. మళ్లీ సాయంత్రం 3.30 గంటలకు బయట కూర్చునే వారు. ఆ విధంగా డిసిప్లిన్డ్‌గా మెలిగిన వ్యక్తి. కనపడుతూనే బాగున్నావా అంటూనే మనం కూర్చోకముందే మీ చెరువులు నిండాయా, మీ బావులు నిండాయా ఏమి పైరులు వేసుకున్నారు అని మొదట రైతులను గూర్చి కనుక్కునే పెద్ద నాయకులు ఆయన. ఆయనకు క్రీడలంటే ప్రత్యేకమైన ఇంటరెస్టు ఉంది. తాను చదువుకునేప్పుడు హాకీ ఆడేవాడిని అని చెప్పారు. విజిటర్స్‌ను తొందరగా పంపించేసే వారు అంటే టివిలో క్రికెట్ గానీ, టెన్నిస్ గానీ చూడడానికే. మామూలుగా విజిటర్స్‌ను మూడు నిముషాలు మాట్లాడి పంపే వారు. ఒక్క నిముషంలో పంపారంటే టివి లో వచ్చే ఆటలను వాచ్ చేసి ఏమి జరుగుతున్నదో తెలుసుకునే వ్యక్తి. అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం ఈ రాష్ట్రానికి చాలా నష్టం. నేను వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నా ను.

ప్రేమ్‌సింగ్ రాథోడ్ హిందీ

ఉ.11.10

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి (రాయదుర్గ్) : అధ్యక్షా, రాష్ట్రంలోని చాలా మంది చేత ఆప్యాయంగా " పెద్దాయన" అని పిలిపించుకునే శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారు మన ముందు లేరు. ఈ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ, సంతాపతీర్మానాన్ని బలపరుస్తున్నాను.

వాస్తవం చెప్పాలంటే రాజకీయాల్లో వున్న వ్యక్తులను గురించి ప్రజానీకం చౌకగా చూడడం, హేళనగా మాట్లాడడం మనకు తెలియంది కాదు. అటువంటి పరిస్థితుల్లో ఆయన బడుగు బలహీన వర్గాలకు అయితేనేమి, రైతులకు, రైతుకూలీలకు అయితేనేమి, సమాజంలోని వివిధ వర్గాలకు చేసిన సేవలు ఎనలేనివి. ఆయన నీతి నిజాయితీలకు మారు పేరు. భారత రైతాంగం యావత్తు ఆయన సేవలను కొనియాడడం జరుగుతోంది. ఈనాడు ఎంతోమంది బ్రతికి చనిపోయిన వారున్నారు. కానీ వీరు చనిపోయినప్పటికీ బ్రతికిన వ్యక్తుల కోవకు చెందిన వారు. మన దేశంలో కానివ్వండి, మన రాష్ట్రంలో కానివ్వండి యిటువంటి వారిని వేళ్లమీద లెక్కించవచ్చు. వీరు అటువంటి మహాపురుషులు. వారు మదనపల్లెలో కాలేజీలో చదివే రోజుల్లో స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొన్న సందర్భంగా పోలీసులు వారిని అటాక్ చేయడం, వారు చనిపోయారనుకొని వదలి వేసి వెళ్లడం జరిగింది. వారిని హాస్పిటల్‌కు తీసుకుపోగా, వారికి స్పృహ రావడం, తదుపరి చికిత్స పొంది కోలుకోవడం జరిగిన విషయం అందరికీ తెలుసు. దేశ స్వాతంత్ర్యం కోసం తనవంతు పోరాటం సల్పిన వ్యక్తి ఆయన. అప్పటి నుండి ఆయన రాజకీయాల్లో పాల్గొంటున్నారు. వారు చాలా మితభాషి. వారి నుండి మనం ముఖ్యంగా ఒక విషయం నేర్చుకోవలసి వుంది. ఆయన ఫోనులో అవసరమైన విషయం తప్ప మిగతా విషయాలు చెప్పనిచ్చేవారు కాదు. ఫోన్‌లో ఎంతవరకు మాట్లాడాలన్నది ఆయన నుండి నేర్చుకోవలసి వుంది. చాలా మంది గౌరవసభ్యులు వారి గురించి మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ , ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఇంతకుముందు ఒక గౌరవసభ్యుడు మాట్లాడుతూ వారు ఎన్నో పదవులను అలంకరించినప్పటికీ, ఆర్థికంగా ఎన్నో యిబ్బందులను ఎదుర్కొన్న విషయం తెలిపారు. ఇటువంటి వన్నీ మనం మరువలేము. వారి కుటుంబసభ్యులకు ఆత్మస్థైర్యం కలుగాలని భగవంతుని ప్రార్థిస్తూ విరమించుకుంటున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథరెడ్డి (అలంపూర్) : అధ్యక్షా, కోట్ల విజయభాస్కర రెడ్డి గారి మరణం రాష్ట్రానికి తీరని లోటు. వారి రాజకీయ జీవితం కర్నూల్ జిల్లాలో కొనసాగినా, వారి ప్రభావం మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా వుండేది. వారి అత్తగారి ఊరు

గద్వాల. మేము మా చిన్నప్పటినుండి రాజకీయాలకు సంబంధించి విజయభాస్కరరెడ్డి గారిని ఆరాధనగా చూసే వారము. వారి ప్రభావం మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయవేత్తల మీద కూడా వుండేది. వారు గద్వాలకు వస్తూ పోతూ వుండడం వల్ల , వారి రాజకీయ అనుభవాలు యిక్కడి రాజకీయవేత్తలను ప్రభావితం చేసేవి. భాస్కరరెడ్డిగారు పొద్దువాలిపోయే వయసులో (సన్ సెట్ ఏజ్) మరణించినప్పటికీ, వారు వదలిన స్వచ్ఛమైన, నీతివంతమైన రాజకీయాలు ఈనాడు కూడా గుర్తుకు వస్తూ వున్నాయి. వారు ఎప్పుడూ పొలిటీషియన్‌గా లేరు. వారు చక్కటి పార్లమెంటేరియన్. వారు రాష్ట్ర భవిష్యత్ గురించి తపనపడేవారు. ఎప్పుడూ ఒక పొలిటీషియన్ వలె రాబోయే ఎన్నికలపైన దృష్టి సారించలేదు. వారిది ఎంత భారీ కాయమో, రాజకీయంగా కూడా అంతే భారీ చరిత్ర వారికి భారత రాజకీయాల్లో వుంది. వారు అంచెలంచెలుగా పైకి ఎదిగారు. మొదట సమితి అధ్యక్షునిగా, జిల్లా పరిషత్ అధ్యక్షునిగా, ఎంఎల్‌ఏగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా వివిధ పదవులను నిర్వహిస్తూ, తనదైన శైలిలో పరిపాలన సాగిస్తూ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి దిశవైపు మరలించారని తమద్వారా మనవి చేస్తున్నాను. అటువంటి నాయకుడి శకం ముగిసిపోయింది. అటువంటి రాజకీయ నాయకులు మనకు భవిష్యత్తులో కూడా మనకు కనబడరు. వారిని ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది రాజకీయ నాయకులు రాజకీయాల్లో క్రొత్త వరవడి సృష్టించాలని మనవి చేస్తున్నాను. వారి మరణం పట్ల సానుభూతిని తెలియజేస్తూ , భగవంతుడు వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రిగారికి మద్దతును వ్యక్తం చేస్తూ ముగిస్తున్నాను.

డా. జి. కుతూహలమ్మ (వేపంజరి) : అధ్యక్షా, శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారి మృతికి సంతాపసూచకంగా ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. విజయభాస్కరరెడ్డి గారి మరణం మన రాష్ట్రానికి, మన దేశానికే కాకుండా కాంగ్రెస్ పార్టీకి కూడా తీరని లోటు అని మనవి చేస్తున్నాను. విజయభాస్కరరెడ్డి గారు రెండు సార్లు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి సేవ చేశారు. వారు మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు నేను చిత్తూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా వున్నాను. వారు మా జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఇప్పటి ముఖ్యమంత్రిగారు కూడా వారి మంత్రివర్గంలో వుండి వారితోబాటు పర్యటనకు వచ్చారు. చిత్తూరు జిల్లాలో జీవనదులు లేనందున అక్కడి రైతులు వ్యవసాయ అవసరాలకు విద్యుత్ మోటర్స్‌పై ఆధారపడినందున, వారు హార్స్ పవర్ విద్యుత్ శ్లాబ్ రేటు రు. 50 అని ఆనాడే నిర్ణయించడం జరిగింది. కిలో బియ్యం రూ. 1.90 పైసలుగా అప్పుడే ప్రకటించడం జరిగింది. స్థోమత లేకుండా మధ్యలో చదువు ఆపే పేద విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని వారు ప్రవేశపెట్టారు. వారు రెండవసారి ముఖ్యమంత్రి అయినప్పుడు మహిళల ఆవేదనను గుర్తించి , నెల్లూరు జిల్లాలో మహిళలు ప్రారంభించిన మద్యపాన నిషేధ ఉద్యమాన్ని ప్రభావితం చేసే విధంగా పాక్షిక మద్యపాన నిషేధాన్ని అమలుపర్చడం జరిగింది. కోట్ల విజయభాస్కరరెడ్డి గారిని ఒక వర్గానికి చెందిన పక్షపాతిగా కాకుండా, అన్ని వర్గాలకు చెందిన ప్రజల పక్షపాతిగా పేర్కొనడం సబబుగా వుంటుంది. ప్రస్తుత ముఖ్యమంత్రిగారు రాజకీయాలలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులందరి మంత్రివర్గంలో పని చేశారు.

ఉ.11.20

ఇప్పుడే ముఖ్యమంత్రిగారు విజయభాస్కర్‌రెడ్డిగారి జ్ఞాపకార్థం కొన్ని కార్యక్రమాలను ప్రకటించినందుకు వారిని అభినందిస్తున్నాను. అదే విధంగా వారికి అత్యంత ప్రీతిపాత్రమైన కె.సి.కెనాల్‌కు **'కోట్ల కెనాల్ '** అని పేరును పెడితే బాగుంటుంది . అందుకు వారు తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. విజయభాస్కరరెడ్డిగారు ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా స్థానిక సంస్థల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఎన్నో పదవులు నిర్వహించి ఉన్నారు. అదే విధంగా పార్టీలో కూడ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎన్నో పార్టీ పదవులు నిర్వహించి ఉన్నారు. అటువంటి నాయకులు యొు లోటు తీరనిది. వారి మరణానికి సంతాపం తెలియపరుస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ, విజయభాస్కరరెడ్డిగారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం . బుద్ధప్రసాద్ (అవనిగడ్డ) : అధ్యక్షా, ఈ రోజు శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారి సంతాప తీర్మానాన్ని ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టారు. దానిని నేను బలపరుస్తున్నాను. స్వాతంత్ర్యానంతర తరానికి చెందిన మాకు వారి యొక్క నాయకత్వం, నీతినిజాయితీలకు నిలువుటద్దంగా, విలువలకు ప్రతీకగా విజయభాస్కరరెడ్డిగారు కనిపించే వారు. వారి నాయకత్వంలో పనిచేయడం ఒక అదృష్టంగా నేను భావించేవాడిని. అటువంటి మహోన్నతమైన వ్యక్తిత్వం గల మహోన్నతనాయకుడు ఈ రోజున మన మధ్య లేకపోవడం చాల దురదృష్టకరం . మా నాన్నగారు అయిన శ్రీ మండలి వెంకటకృష్ణారావు గారికి మధ్య గల సాన్నిహిత్యం వల్ల, నాకు కూడ వారితో సాన్నిహిత్యం ఏర్పడింది. వారు నన్ను ఎంతో ప్రేమగా చూసేవారు. అందువల్ల కూడ వారితో దగ్గరగా వ్యవహరించే అవకాశం నాకు కల్గింది. అందులో ప్రత్యేకించి మా అవనిగడ్డ నియోజకవర్గానికి వారు ఎనలేని సేవలు అందించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విజయభాస్కరరెడ్డిగారు సహకార శాఖ మంత్రిగా ఉన్నప్పుడు దివిసీమలో వ్యవసాయరంగానికి సంబంధించి దివిసీమ వ్యవసాయ బృహత్తర ప్రణాళికను ప్రవేశపెట్టి, కొన్ని వేల మంది పేదలకు ఉపాధి కల్పించారు. అట్లాగే ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మొట్టమొదటగా ఈ రాష్ట్రంలో బలహీన వర్గాలకు గృహ నిర్మాణ పథకం చేపట్టి, అందులో మొట్ట మొదటి కాలనీని మా అవనిగడ్డ నియోజకవర్గంలోని పక్కపట్లవారిపాలెం అనే గ్రామంలో వారే స్వయంగా ప్రారంభోత్సవం చేశారు. దానికి బ్రహ్మానందపురం అని పేరు పెట్టడం జరిగింది. ఆ తరువాత విజయభాస్కరరెడ్డిగారి పేరు మీద మరో కాలనీనీ నిర్మించి, దానికి విజయభాస్కరపురం అని పేరు పెట్టడం జరిగింది. ఎప్పుడు వారిని కలిసినా, పేరు పేరునా అన్ని గ్రామాల గురించి ఆయన అడిగి తెలుసుకునేవారు. అటువంటి నాయకులు ఈ రోజున మన మధ్య లేకపోవడం చాల విచారకరంగా ఉంది. ఈ నాటి రాజకీయ నాయకులకు వారు ఆదర్శప్రాయులు . వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవవలసిన అవసరం ఎంతైనా ఉంది. వారు రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా, మూడుసార్లు కేంద్ర మంత్రిగా పని చేసినా, అయిదు దశాబ్దాల రాజకీయ చరిత్రలో ఏ అవినీతి మచ్చలేని మహోన్నతమైన రాజకీయవేత్త. అటువంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని ఈనాటి యువతరం ముందుకు వెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈవేళ రాజకీయాలకతీతంగా ముఖ్యమంత్రిగారు విజయభాస్కరరెడ్డిగారి పేరు మీదుగా కొన్ని కార్యక్రమాలు ప్రకటించినందుకు వారిని అభినందిస్తున్నాను. విజయభాస్కరరెడ్డిగారి శిలా విగ్రహాన్ని హైదరాబాద్‌లో ప్రతిష్టించబోతున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాను. అదే విధంగా వారికి అత్యంత ప్రీతిపాత్రమైన కె.సి. కెనాల్‌కు కూడ వారి పేరును పెడితే బాగుటుందని సూచిస్తూ, వారి ఆత్మకు శాంతి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తున్నాను.

శ్రీ టి. సన్యాసి అప్పల నాయుడు (గజపతినగరం) : అధ్యక్షా, మాజీ ముఖ్యమంత్రి గౌరవ విజయభాస్కరరెడ్డి మరణం పట్ల సంతాపం తెలియచేస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. విజయభాస్కరరెడ్డిగారితో మా తండ్రిగారు శాసనసభ్యులుగా కలిసి పనిచేసినందువల్ల మా అందరికీ వారి కుటుంబంతో సన్నిహితంగా మెలిగే అవకాశం కల్గింది. రాజకీయంగానే కాకుండా, వ్యక్తిగతంగా కూడ వారితో మాకు సంబంధాలున్నాయి. అటువంటి వ్యక్తి మరణించడం మా అందరికీ కూడ తీరని లోటు. ఆయనలో చాల రేర్ క్వాలిటీస్ ఉన్నాయి. ఆనెస్టీ, ఇంటెగ్రిటీ ఉన్న రాజకీయవేత్త. అటువంటి క్వాలిటీస్ గల రాజకీయ నాయకులు చాల తక్కువ. ఆయనలో ఎప్పుడూ కనిపించే తపన ఏమిటంటే, పేద ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలి, సన్నకారు, చిన్నకారు రైతాంగానికి ఏ విధంగా ప్రయోజనం కల్గించాలి, వారి ఆర్థిక పరిస్థితిని ఏ విధంగా పెంపొందించాలి, వారికి ఏ రకమైన మెరుగైన సేవలు అందించాలనే ఆలోచించేవారు. వారి చర్చల్లో ఎప్పుడూ ఈ అంశాలు ఉంటూ ఉంటాయి. అదృష్టవశాత్తు, 1982వ సం . లో వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, మా విజయనగరం జిల్లాకు అత్యంత అవసరమైన ఆండ్ర ప్రాజెక్టుకు మూడు కోట్ల రూ.లను టోకన్ గ్రాంట్‌గా విడుదల చేయడం జరిగింది. దానిని ఇటీవలే పూర్తి చేసుకొని, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి చేతుల మీదుగా నీటిని విడుదల చేయడం జరిగింది. ఆ విధంగా రైతుల గురించే ఎప్పుడూ ఆలోచించే వ్యక్తి లేకపోవడం రైతులకు, మన రాష్ట్రానికి, కేంద్రానికి,

దేశానికి తీరని లోటు. విజయభాస్కరరెడ్డిగారి మరణానంతరం ముఖ్యమంత్రిగారు స్పందించిన తీరు చాల ఉన్నతంగానూ, వారి పట్ల ఉన్న గౌరవాన్ని తెలియచేస్తుంది. వారు తీసుకున్న నిర్ణయాలు చాల అభినందించతగినవి. అదే విధంగా ఇప్పుడు సభలో గౌ.సభ్యులు సూచించిన విధంగా కె.సి. కెనాల్‌కు వారి పేరు పెట్టాలి. అంతే కాకుండా, మా కోస్తా ఆంధ్రలో ముఖ్యపట్టణమైన విశాఖలో విజయభాస్కరరెడ్డిగారి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. విజయభాస్కరరెడ్డిగారి మరణం పట్ల వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియపరుస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్ : ''ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పరిపాలనాదక్షుడు, రాజకీయ చతురుడు, అరుదైన రాజనీతిజ్ఞుడు శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది.''

అయిదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర, అనుభవం కల్గిన విజయభాస్కరరెడ్డిగారు 1920, ఆగస్టు 16వ తేదీన కర్నూలు జిల్లా లద్దగిరి గ్రామంలో జన్మించారు. మద్రాసు విశ్వవిద్యాలయం నుండి బి.ఎ. ఎల్.ఎల్.బి. డిగ్రీ పొందారు. విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ, స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకున్నారు. 1955లో మొట్టమొదటసారిగా రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. అయిదు పర్యాయాలు శాసనసభ్యుడిగా, ఆరు పర్యాయాలు లోక్‌సభ సభ్యులుగా ఎన్నికై, ప్రజాసేవ చేశారు. 1967-71 మధ్య కాలంలో కాసు బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గంలో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. ప్రధానమంత్రులు శ్రీమతి ఇందిరాగాంధీగారు, రాజీవ్‌గాంధీగారు, పి.వి.నరసింహారావుగార్ల నాయకత్వంలోని కేంద్ర మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. 1982-83 మరియు 1992-94 సంవత్సరాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు పనిచేశారు. ఆయన ఏ హోదాలో ఉన్నప్పటికీ ప్రజాసేవను మరవలేదు.

స్వతహాగా క్రీడాకారుడైన శ్రీ విజయభాస్కరరెడ్డిగారు రాజకీయాలలో కూడ క్రీడాస్ఫూర్తితోనే వ్యవహరించి, అందరి మన్ననలు పొంది, **'పెద్దాయన '** గా గౌరవింపబడుతూ, రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా ఈ రాష్ట్ర ప్రజలకు , దేశ ప్రజలకు విశిష్ట సేవలందించిన విజయభాస్కరరెడ్డిగారు 2001, సెప్టెంబరు 27వ తేదీన దివంగతులయ్యారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

డా. వై. ఎస్.రాజశేఖర్‌రెడ్డి : కె.సి .కెనాల్‌కు విజయభాస్కరరెడ్డిగారి పేరు పెట్టే విషయం గురించి ముఖ్యమంత్రిగారు రెస్పాండ్ అయి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.........

(ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారి మృతిపట్ల సంతాప సూచకంగా గౌరవ సభ్యులు లేచి నిలబడి రెండు నిమిషాలు మౌనం పాటించారు )

ఉ. 11.30

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, నేను వారి కుటుంబ సభ్యులతో, అదే విధంగా కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి నిర్ణయాలు తీసుకున్నాను. ఆ రోజు వారి కంటే ముందు నేను స్పందించి ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ విషయాన్ని ప్రతిపక్షనాయకులకు తెలియజేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, స్పెసిఫిక్‌గా కె.సి. కెనాల్‌కు ''కోట్ల కాలువ'' గా నామకరణం చేయమని మా అందరి కోరిక. కె.సి. కెనాల్ ఆధునీకరణ విషయంలో ఆయన ప్రత్యేకమైన కార్యక్రమాలు తీసుకున్నాడు. ఆ ప్రాంతానికి సంబంధించిన రైతులందరికీ మనసు సంతృప్తిపరచే విషయం అది. కొత్త విషయం కాదు. ఈ రాష్ట్రంలో అటువంటి ఆనవాయితీలు ఉన్నాయి. ఈ మధ్యకాలంలో కూడా జరిగేయి. ఆ విధంగా చేయమని అడుగుతున్నాను. Please respond positively. Let us not go into politics on this issue.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఆ రోజు ఈ ప్రతిపాదనలన్నీ వచ్చాయి. అదే విధంగా వారి క్రిమేషన్ ఎక్కడ చేయాలో అన్నది వచ్చింది. ఇవన్నీ ఆలోచించి, కర్నూలు-తుంగభద్ర తీరంలో కిసాన్ ఘాట్ నిర్మించాలని, హైదరాబాదులో బొటానికల్ గార్డెన్‌కు వారి పేరు పెట్టాలని, యూసఫ్‌గూడాలో స్టేడియంకు వారి పేరు పెట్టాలని, ఆ విధంగా వచ్చిన ప్రతిపాదనల మీద ఈ నిర్ణయాలు తీసుకున్నామని తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 4.00 p.m., today.

(Then the House adjourned at 11.32 a.m., to meet again at 4.00 p.m.)

**The House re-assembled at 4.00 PM**
**(Madam Speaker in the Chair)**

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the Table.

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Andhra Pradesh Municipalities (Amendment) Ordinance, 2001 (A.P. Ordinance No.8 of 2001), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh Water, Land and Trees Second Ordinance, 2001 (A.P. Ordinance No.7 of 2001), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh General Sales Tax (Amendment) Ordinance, 2001 (A.P. Ordinance No.9 of 2001), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

## ప్రభుత్వ తీర్మానము

## భారత పార్లమెంట్‌పై డిసెంబర్ 13, 2001న జరిగిన దాడిని ఖండిస్తూ

SRI N. CHANDRABABU NAIDU: I beg to move:-

"That this House unanimously resolves to condemn in the strongest terms the attack on the highest institution of our democracy, the Indian Parliament on the 13th December, 2001. Terrorism today is a matter of global concern, and India over the years has been one of the worst victims of this malady. The incident of the 13th of December, 2001 steels our resolve to tackle terrorism in all its forms, in the most effective and decisive manner. Terrorism and its use of violence cannot be justified in any circumstances. The House condoles the death of security personnel and other staff who conducted themselves in an exemplary manner and laid their lives in discharging their duties."

MADAM SPEAKER: Motion moved.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : మేడమ్ స్పీకర్, ఈ హౌస్‌లో ఉండే గౌరవ శాసనసభ్యులందరికీ బాగా తెలుసు . ఈ సంవత్సరం డిసెంబరు 13న ఇండియన్ పార్లమెంటు డెమొక్రసీకి బ్లాక్ డే అని మీకు తెలియజేసుకుంటున్నాను . టెర్రరిస్టులు ఎంత దుస్సాహసానికి పాల్పడ్డారంటే, కడకు పార్లమెంటు పైన దాడిచేసే పరిస్థితికి వచ్చారు . ఆ రోజు నేను ఒక మీటింగులో వున్నాను . ఆ సమయంలో 11.40 క ఒక మెసేజి వచ్చింది . ఆ మెసేజ్ ప్రకారం కొంతమంది వ్యక్తులు పార్లమెంటుపై దాడిచేశారు . వాస్తవాలు తెలియలేదు అని చెప్పడం జరిగింది . తెలిసిన వెంటనే ఎవరికి తోచినవిధంగా వారు సమాచారం చెప్పడం జరిగింది . మొదట కొంతమంది టెర్రరిస్టులు పార్లమెంటుపైన ఎటాక్ చేశారు . ఇంకా ఫైరింగ్ జరుగుతోంది . ఎంతమంది లోపలకు వెళ్లారో ఏమి జరుగుతోందో తెలియదని చెప్పడం జరిగింది . ఇక్కడనుండి స్పీకర్‌కు ఫోన్ చేశాను . వారిని డీటెయిల్స్ అడిగితే మేము రూములో ఉన్నాము చాలా సడన్‌గా వచ్చారు వెంటనే సెక్యూరిటీ పర్సన్స్ ఎంపీలను లోపలకు పంపి అన్ని గేట్లు క్లోజ్ చేశారు . ఫైరింగ్ జరుగుతోంది, నాకు ఇంకా ఇన్ఫర్మేషన్ రాలేదని చెప్పడం జరిగింది . ఆ తరువాత ప్రధానమంత్రిగారితో మాట్లాడితే వారు నాకు ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రాలేదు . ఒకరిద్దరు చనిపోయారు, ఇంకా ఫైరింగ్ జరుగుతోందని చెప్పారు . ఇంతమంది పార్లమెంటు సభ్యులున్నారు . మీటింగు జరుగుతున్నప్పుడు ఎవరెవరు ఎక్కడున్నారో ఏమి జరుగుతుందో తెలియని భయంకరమైన పరిస్థితి అని తెలియజేసుకుంటున్నాను . ఆ తరువాత అర్ధగంటకు, గంటకు కొంత కొంత సమాచారం వచ్చింది . దానిప్రకారం లోపల అంతా సేఫ్‌గా వున్నారు , బయటమాత్రం ఏమి జరిగిందో చెప్పడం జరిగింది . ఉదయం 11 . 40 లకు డిఎల్ 3, సిజె 1527 నెంబరు గల వైట్ అంబాసిడర్ కారులో 5 మంది టెర్రరిస్టులు కమెండోల వేషంలో రావడం, అంటే వారు అంతా వాచ్ చేసుకుని , ఏ విధంగా పోతే ఈజీగా యాక్సెస్ వస్తుందో, ఏ విధంగా ఉంటే క్రైం కమిట్ చేయగలుగుతారో చర్చించుకుని ఆ విధంగా కమెండో వేషంలో కారుకు పార్లమెంటు పాసు పెట్టుకుని , కారుకు రెడ్‌లైటు పెట్టుకుని లోపలకు వచ్చారు . అక్కడ జెపి యాదవ్ అనే సెక్యూరిటీ ఆఫీసర్‌కు కొంత అనుమానం వచ్చి కారు అడ్డుకోబోయారు . అక్కడ నుండి వాళ్లు అతనిని చంపి లోపలకు వెళ్లి ఉపరాష్ట్రపతి కాన్వాయ్ వద్దకు పోయినపుడు అక్కడ కన్‌ఫ్రంటేషన్ వచ్చి కాల్పులు జరిగితే నలుగురు అక్కడికక్కడే చనిపోవడం జరిగింది . ఉప రాష్ట్రపతితో స్వయంగా మాట్లాడినపుడు ఆయన చెప్పింది వింటే, నేను 5 నిముషాలు ముందే రావాలనుకుంటే సెక్యూరిటీలో ఎవరో ఒకరు బయటకు వెళ్లారని చెబితే మూడు నిముషాలు లోపలే వున్నాను . నేను

బయటకు పోతే ఏమి జరిగేదో తెలియదు, ఆ భగవంతుడే కాపాడాడని అన్నారు . ఆ విధంగా చాలామంది విఐపిలు బయటకు రావాలని అనేక కారణాల వల్ల ఆగిపోయినవారు ఉన్నారు . వెంకయ్యనాయుడుగారు కూడా ప్రెస్ కరస్పాండెంట్స్, టి వి వారు వస్తే రెండు నిముషాలు ఇంటర్వ్యూ ఇవ్వకపోతే నేను బయటకు వచ్చేవాడినని చెప్పారు . కొంతమంది బయటనే ఉండిపోయిన ఎంపీలు ఎటువంటి భయంకరమైన పరిస్థితి ఉందో చెప్పారు . వైస్ ప్రెసిడెంట్ సెక్యూరిటీ దగ్గర ఫైరింగ్ జరిగి , అక్కడ కొంతమంది చనిపోవడం జరిగింది . సెక్యూరిటీ సిబ్బంది యాక్టివ్ అయిన తరువాత ప్రధానమంత్రి ఉపయోగించే 8,9,10 గేట్లవైపు వెళ్లారు . అక్కడి భద్రతా సిబ్బంది, ఎక్స్చేంజ్ ఆఫ్ ఫైర్‌లో 9వ గేటు వద్ద ముగ్గురు టెర్రరిస్టులను చంపడం జరిగింది . మొత్తం 6 మంది పోలీసు సిబ్బంది, ఒక తోటమాలితో సహా చనిపోయారు . మరొక అధికారి హాస్పిటల్లో, చనిపోయారు . 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇంతవరకు ప్రజాస్వామ్య సంస్థలపై దాడి జరగలేదు . మొట్టమొదటగా టెర్రరిస్టులు 2001, అక్టోబరులో జమ్ము కాశ్మీరు శాసనసభపై దాడిజరిపి భయంకరమైన భీభత్సాన్ని సృష్టించారు .

ఇటీవల ఇంటర్‌స్టేట్ కౌన్సిల్ మీటింగ్‌కు వెళ్లినపుడు అక్కడ జమ్ము కాశ్మీర్ చీఫ్‌మినిస్టరు ఫరూక్ అబ్దుల్లా గారు అందరికీ నమస్కారం పెడుతూ, నేను మరొకసారి మీటింగ్‌కు వస్తానో రానో నాకు తెలియదు . తిరిగివచ్చే పరిస్థితి నా చేతుల్లో లేదు . భయంకరమైన ప్రాంతంలో వున్నాము . మాకు థ్రెట్ వుంది . కాబట్టి ఇక్కడ వున్న నాయకులందరిని కోరుతున్నాను . మీరంతా రాజకీయాలకు అతీతంగా టెర్రరిజంపై పోరాడండి, ఆ విధంగా చేయకపోతే ఈ దేశం మన చేతుల్లో ఉండదు . దేశం చివరకు టెర్రరిస్టుల చేతుల్లోకి పోతుందని చేతులెత్తి అందరకీ నమస్కారం పెట్టారు . నేను, హోంమంత్రిగారు కూడా చాలా బాధపడ్డాము . మనసు చలించింది . ఫరూక్ అబ్దుల్లా ఒక చీఫ్ మినిస్టరుగా, ఒక వ్యక్తిగా కూడా ఇండియా అంటే పేట్రియాటిక్ ఫీలింగ్‌తో వున్న వ్యక్తి . నేను, ఏవిధంగా ఏమవుతానో తెలియదు అంటే జమ్ము కాశ్మీరులో ఎంత భయంకరమైన పరిస్థితి ఉందో మనం అర్థం చేసుకోవచ్చు . పార్లమెంటులో జరిగిన సంఘటన చూస్తే, ఒకరిద్దరు ఎకె 47 వంటి వెపన్స్ తీసుకుని పార్లమెంటులోపలికి వెళ్లివుంటే ఏమి జరిగి వుండేదో ఎవరికీ తెలియని పరిస్థితి అని తెలియజేస్తున్నాను . అక్టోబరు 27 నాడు మనం పేపర్లో చూశాము . అర్మేనియా దేశంలో పార్లమెంటు సమావేశాలు జరుగుతుంటే కొంతమంది లోపలకు వెళ్లి ఆ దేశప్రధాని వాగ్జిం సర్కసియాన్‌ను, స్పీకరు కరేన్ డెమిస్టియన్‌తో సహా 8 మందిని లోపల చంపివేశారు . అదే పరిస్థితి వచ్చినా ఇక్కడ అటువంటి సంఘటన జరగనందుకు మనదేశానికి కొంత అదృష్టంగా భావిస్తున్నాను . ఆ విధంగా జరిగితే ఇంకా భయంకరంగా ఉండేది . భద్రతా సిబ్బంది చాలా ధైర్యసాహసాలతో వీరోచితంగా పోరాడి ప్రజాస్వామ్యాన్ని కాపాడారు . పార్లమెంటుకు, పార్లమెంటు సభ్యులకు పూర్తిగా రక్షణ ఇవ్వగలిగారు . వారికి మన అందరి తరఫున అభినందనలు తెలియజేయాల్సిన అవసరం ఉంది .

సా.4.10

ఇందులో మన రాష్ట్రానికి చెందిన సంతోష్ కుమార్ అనే సి.ఆర్.పి.ఎఫ్. కానిస్టేబుల్ కూడా బాగా పోరాడాడు. అతనిని కూడా నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ టెర్రరిజానికి చాలా మంది బలైపోయారు. మన మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిగారు ఉగ్రవాదుల కిరాతకానికి బలైపోవడం జరిగింది. అదే విధంగా మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీగారిని శ్రీ పెరుంబుదూర్‌లో టెర్రరిస్టులు చంపివేయడం జరిగింది. అదే విధంగా పంజాబ్ ముఖ్యమంత్రిగారిని, ఆయన కారు దగ్గర వుండగానే కాల్చి చంపడం జరిగింది.

మనం ప్రపంచ వ్యాప్తంగా ఈ టెర్రరిజాన్ని చూసినట్లయితే అమెరికా అధ్యక్షులైన జాన్ కెనడీగారిని, బంగ్లాదేశ్ అధ్యక్షులు షేక్ ముజిబుర్ రెహమాన్ గారిని టెర్రరిస్టులు చంపడం జరిగింది. ఈ రకంగా చాలా దేశాలలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక కాబడ్డ నాయకుల మీద ఎటాక్స్ జరిగాయి. అందువల్ల ఈ టెర్రరిజంపైన మనం పోరాడాలంటే మన అందరిలో ఐకమత్యత కావాలి. టెర్రరిస్టులు ఏ విధంగా వస్తారో, ఏ విధంగా వారి కార్యక్రమాలను పూర్తి చేసుకుని వెళ్లిపోతారో ఎవరూ చెప్పలేని పరిస్థితి

వుంది. ఆఫ్ఘనిస్తాన్‌లో ఒక అపోజిషన్ లీడర్ వద్దకు కెమెరా తీసుకుని ఇంటర్వ్యూకు వెళ్లినట్లుగా వెళ్లి, అక్కడికక్కడే కాల్చి చంపడం జరిగింది.

ఏ విధంగా పోతే మనకు యాక్సెస్ వస్తుంది అని ఆలోచించుకుని వారు ప్లాన్ చేసుకుని టెర్రరిజానికి పాల్పడుతున్నారు. ఇటువంటి సవాళ్లను మనం సమర్ధవంతంగా తిప్పికొట్టాలంటే, కులాలకు, మతాలకు, వర్గాలకు, ప్రాంతాలకు అన్నిటికీ అతీతంగా మనం అందరం ఐకమత్యంగా ముందుకు పోవలసిన అవసరం వుంది. అందుకు మనం సమైక్యంగా వుండవలసిన అవసరం వుంది. ఈ విధమైన టెర్రరిజం వల్ల అనేక దేశాలు ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్నాయి. మన దేశంలో కూడా ఈ టెర్రరిజం, ఎక్స్‌ట్రీమిజమ్ వల్ల ఇబ్బందులు పడుతున్నాము. మనమందరమూ ఈ సందర్భంగా ఒకటి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. కొంతమంది ఔట్ డేటెడ్ సిద్ధాంతాలతో, టెర్రరిజమ్‌తో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలనుకుంటున్నారు. మనమందరమూ రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన శాసన సభ్యులుగా మన కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నాము. అందుచేత ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొని దేశ సమగ్రతను, జాతీయ భద్రతను పరిరక్షించుకోవలసిన అవసరం వుంది. అందుకొరకు మనం ఒక్కటిగా వుండాలి. ఏ కొంతమందో రైఫిల్స్‌తోనో, బాంబులతోనో, లేక గ్రెనైడ్స్‌తోనో ప్రజాస్వామ్యాన్ని అస్థిరం చేయలేరని ప్రూవ్ చేయవలసిన అవసరం వుంది.

ఈ సందర్భంగా, టెర్రరిస్టులతో జరిపిన పోరాటంలో ప్రాణాలు కోల్పోయి అమరవీరులైన వారికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా మనమందరమూ మరొకసారి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. అధ్యక్షా, మీ దగ్గరకు మేము వచ్చాము. మీరు కొన్ని భద్రతా ఏర్పాట్ల గురించి చెప్పారు. నేను ఈ అసెంబ్లీలో వుండే శాసన సభ్యులందరినీ ఒకటి కోరుతున్నాను. టెర్రరిస్టులు ఒక సెన్సేషన్ క్రియేట్ చేయాలనుకుంటున్నారు తప్ప మరొకటి కాదు. ఆ విధంగా వారు అనుకుంటున్నపుడు మనం కూడా జాగ్రత్తగా వుంటే తప్ప మనం ముందుకు పోలేము. ఢిల్లీలో ఎం.పి.లు రెండు మూడు పాస్‌లు తీసుకోవడం, వేరే రూట్లలో పోవడం చేస్తుండడంవల్ల కూడా అనేక ఇబ్బందులు వస్తున్నాయి. మన రాష్ట్రానికి సంబంధించి సెక్రటేరియట్, అసెంబ్లీ వంటి ముఖ్యమైన ప్రదేశాల భద్రత విషయంలో జాగ్రత్తగా వుండాలి. ఎం.ఎల్.ఎ.లకు భద్రత వుండాలి. ఆ విధంగా వుండాలంటే, అసెంబ్లీలో మీరు ఏవైతే నిర్ణయాలు తీసుకుంటున్నారో, వాటికి అందరూ కట్టుబడి వుండాలి. మేముందరమూ భద్రత దృష్ట్యా పూర్తిగా మీకు సహకరిస్తామని, ఆ విధంగా ముందుకు పోదామని మీకు తెలియజేసుకుంటున్నాను. ఈ టెర్రరిస్ట్ యాక్టివిటీస్‌ను ముక్త కంఠంతో అందరం ఖండించాలని మీకు తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, సెప్టెంబరు 11వ తేదీన వరల్డ్ ట్రేడ్ సెంటర్ పైనా, పెంటగాన్ పైనా, విమానాలు టెర్రరిస్టుల చేతులలోకి వెళ్లి, విమానాలతోనే విధ్వంసాన్ని సృష్టించారు టెర్రరిస్టులు. ఒక వేళ అంత 'డ్రమటిక్'గా జరగకపోయినా, మన పార్లమెంట్ పైన జరిగిన ఈ అరాచకం కూడా నిజంగా ఏ మాత్రం తక్కువ కాదని మనవి చేస్తున్నాను. ఈ మధ్య కాలంలోనే, మన దేశంలోని జమ్మూ-కాశ్మీర్ అసెంబ్లీపైన అక్టోబరు నెలలో దాడి జరగడం, దాని తరువాత ఢిల్లీలోని ఎర్రకోటపైన మరొక దాడి జరగడం, ఇవన్నీ చూస్తే ఏదో ఒక విధంగా టెర్రరిస్టులు మేము కావాలనుకున్న కార్యక్రమాన్ని మేము మారణాయుధాలతోనే చేస్తాము, సభ్య సమాజాన్ని we are ready to hold to ransom at any given point of time అనే పరిస్థితి వుంది. అంతకు ముందు మన విమానాన్ని హైజాక్ చేసి కాందహార్‌కు తీసుకువెళ్లడం జరిగింది.

ఏదో విధంగా ఉగ్రవాదంతో తమ పనులను సాధించుకోవాలనుకునే కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు ఇటువంటి కార్యక్రమాలకు పూనుకుంటే, వారి వెనుకాల వున్న ఇంకా పెద్ద శక్తులు, అంటే కొన్ని దేశాలకు సంబంధించిన ప్రభుత్వాలు వారి వెంబడే వుండి, వారికి విపరీతమైన ఆర్థిక వనరులను సమకూరుస్తున్నాయి. అటువంటి పరిస్థితులలో దీనిని అడ్డుకోవడం కోసం

నిజంగా మనమందరమూ ఏకం కావలసి అవసరం వుంది. మొన్న డిసెంబరు 13వ తేదీన పార్లమెంట్‌పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యంపైన జరిగిన దాడిగా అభివర్ణించవచ్చు. గడచిన 5, 6 దశాబ్దాలుగా ఈ దేశంలో ఎన్ని సంఘటనలు జరిగినా, ఎన్ని ఇబ్బందులు కలిగినా, ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా మనం ప్రజాస్వామ్యానికి కట్టుబడి వున్నాము. 1948లో మహాత్మా గాంధీగారు హత్య గావించబడినపుడు, తరువాత శ్రీమతి ఇందిరాగాంధీగారు హత్య గావించబడినపుడు, అటు తరువాత 1991వ సంవత్సరంలో శ్రీ రాజీవ్ గాంధీగారు అత్యంత దారుణంగా చంపబడినపుడు, మనం కొన్ని విలువలకు కట్టుబడి వున్నాము.

ఎన్ని రకాలైన ఇబ్బందులు వచ్చినా, అవసరమైనపుడు దేశమంతా ఒక్క త్రాటిపై వుండి, మన మందరమూ కట్టుబడి వుండాలి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి. విభిన్న మతాలతో, సంస్కృతులతో, మతాలతో, జాతులతో, భాషలతో, విభిన్న రాష్ట్రాలతో వున్న భారత దేశం అన్ని విధాలుగానూ నిలబడగలగాలి అంటే ప్రజాస్వామ్యం తప్ప మరొక మార్గం లేదు అనే ఒక ప్రగాఢమైన నమ్మకంతో, విశ్వాసంతో మనం ఎన్ని రకాలైన త్యాగాలైనా చేస్తున్నాము, ప్రజాస్వామ్యాన్ని ఇన్ని త్యాగాల తరువాత నిలబెట్టుకుంటున్నాము. మనకు అటువంటి చరిత్ర వుంది.

డిసెంబరు 13న మన పార్లమెంట్‌పై జరిగిన దాడికి సంబంధించి కొంత ఎడ్వాన్స్డ్ ఇన్‌ఫర్మేషన్ వుంది, ఎంతో కొంత ఇంటెలిజెన్స్ వార్నింగ్స్ అయితే వున్నాయి. నవంబరు 1వ తారీఖున ఒక ఇంటెలిజెన్స్ రిపోర్ట్ వచ్చింది. పార్లమెంట్‌పైన కాని, లేకపోతే అమెరికా రాయబారి కార్యాలయంపైన కాని, లేక నార్త్ సౌత్ బ్లాక్స్ మీద కాని, లేక ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ మీద కాని ఉగ్రవాదుల దాడి తప్పనిసరిగా జరుగుతుందని రిపోర్ట్ వస్తే, డిసెంబరు 6వ తారీఖున జమ్మూ-కాశ్మీర్ నుంచి మరొక ఇంటెలిజెన్స్ రిపోర్ట్ వచ్చింది. 'రా' కాని, ఢిల్లీ స్టేట్ పోలీస్ సంస్థలు కాని నిర్ద్వంద్వంగా చెప్పాయి. ప్రధాన మంత్రిగారు కాని, లేక కేంద్ర హోమ్ మంత్రిగారు కాని వాటిని గురించి అంతకు ముందే మాట్లాడడం జరిగింది. ప్రధానమంత్రి గారు ముంబయిలో కూడా మాట్లాడారు.
సా.4.20

ఇంత మంది ఇన్ని రకాలుగా మాట్లాడిన తరువాత కూడా మొన్న జరిగిన పరిస్థితి చూసినట్లయితే, మొదటి భద్రతా వలయాన్ని ఛేధించుకుని ఈ ఉగ్రవాదులు లోపలకు వెళ్లిపోయారు. అదృష్టవశాత్తు ఉపరాష్ట్రపతి కృష్ణకాంత్‌గారి కారు ఆక్సిడెంట్ కావడం యాదవ్‌గారు, సెక్యూరిటి పర్సన్ వెంటనే అలార్మ్ ఇవ్వడం, పార్లమెంట్‌కి సంబంధించిన ఇన్నర్ వింగ్‌లో తలుపులు వేసుకోవడంతో చాలా పెద్ద నష్టం తప్పిపోయింది. లేకపోతే, పోయిన ఉగ్రవాదులు ఐదుగురి వద్ద గ్రైనైట్స్, ఆర్‌డిఎక్స్, ఏకె 47 రైఫల్స్ ఉన్నాయి. సెంట్రల్ హాలులో కాకుండా, రాజ్యసభ ఛైర్మన్‌గారి హెడ్‌క్వార్టర్స్‌లో, హోమ్ మినిస్టర్ ఛాంబర్స్‌లో ఎక్కడ ప్రవేశించినా కూడా వారి వద్దనున్న ఆర్‌డిఎక్స్, గ్రైనైట్స్ మొదలయిన వాటితో ఎంత ప్రమాదాన్ని సృష్టించేవారో తలచుకుంటెనే వొళ్లు గగుర్పు పుడుతుంది. నిజంగా దేవుడు మన పక్షాన ఉన్నాడు. భగవంతుడు మన పక్షాన ఉన్నాడు కాబట్టే పార్లమెంటే రక్షించబడింది. పార్లమెంట్‌లోని ముఖ్యులందరూ కూడా రక్షించబడ్డారు. ఇటువంటి పరిస్థితిలో ఇటువంటి సంఘటనలు మరీ మరీ జరగడానికి అవకశాలు ఉన్నాయి. ఇది ఆఖరు సంఘటన. మళ్లీ ఇటువంటి సంఘటనలు జరగడానికి వీలులేదని అనుకోవడానికి వీలు లేదు. ఇటువంటి పరిస్థితులు కొన్ని రోజులుగా జరుగుతూ ఉన్నాయి. ఇంకా జరిగే అవకాశాలు కనబడుతూనే ఉన్నాయి. ఇటువంటప్పుడు నిరోధక చర్యలు తీసుకోవాలి. ఏ విధమయిన నిరోధక చర్యలు గైకొనాలో ఆలోచించాలి.

మొత్తం మీద అమెరికాలో పెంటగాన్, డబ్లుటిసి పై జరిగిన దాడుల తరువాత ప్రపంచం మొత్తం మీద ఒక అవగాహన వచ్చింది. ఎట్టి పరిస్థితిలో అయినా, సమాజం క్షేమంగా ఉండాలనే ఆలోచన చేయగలిగిన ప్రతిఒక్కరూ ప్రత్యేకంగా ఎన్నో రకాల త్యాగాలు చేసి అయినా, రాజకీయాలకు అతీతంగా పోరాడి ఒక్క తాటిపైన నిలబడి పోరాడి ఈ సంఘ వ్యతిరేక శక్తులను

తుదముట్టించాలనీ, వారిని అంతమొందించాలని ఈనాడు సభ్యసమాజం ఒక్క తాటి మీద నిలబడింది. సెప్టెంబరు 11న అమెరికాలో జరిగిన దాడుల తరువాతే ఈ విధంగా జరిగింది. అంతకుముందు, భారతదేశంలో, మరొక చిన్న దేశంలో ఇటువంటి సంఘటనలు జరుగుతూ ఉంటే, ఇంత పెద్దగా ప్రపంచం మొత్తం రెస్పాండ్ కాలేదు. ఒక్కసారి అమెరికాలో జరిగిన తరువాతే మొత్తం ప్రపంచం అంతా రెస్పాండ్ అయ్యింది. దాని తరువాత కాన్సిక్వెన్సెస్ మనం చూసాము. ఆఫ్ఘనిస్తాన్ యుద్ధం, దాడులు జరిగాయి. దీనిని అణచివేయడానికి మొత్తం ప్రపంచం అంతా ఒక్కటవుతుందని అనిపిస్తుంది. ఇప్పుడేదో పార్లమెంట్ మీద దాడి జరిగింది కాబట్టి మనం కూడా వెంటనే రెస్పాండ్ కావాలి , మనం కూడా క్రాస్ బార్డర్ అటాక్ మొదలు పెట్టాలని ఎవరయినా అంటే, నా మనవి ఏమిటంటే, let us have restraint on this మనం ఇంకా ఎక్కువగా పబ్లిక్ ఒపీనియన్ మొబిలైజ్ చేయడానికి ప్రయత్నం చేయాలి. పబ్లిక్‌లో అవేర్‌నెస్ తేవడానికి ప్రయత్నం చేద్దాము. ప్రపంచదేశాలలో యుఎన్‌ఓ ద్వారా కానివ్వండి, మరే ఇతర కార్యక్రమాల ద్వారా కానివ్వండి, దేశంలోని ఉగ్రవాదులకు, బయటి దేశాల నుండి వస్తున్న సంపూర్ణ సహాయాన్ని రానివ్వకుండా, నిరోధించడానికి మనం డిప్లొమ్యాటిక్ సోర్సెస్ ఏ మేరకు చేయవలసిన ప్రయత్నం చేయాలో అది చేయడానికి ఖచ్చితమయిన చర్యలు తీసుకోవాలని ఈ సభ ద్వారా కేంద్రప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా, ఈ స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజంను ఆపే ప్రయత్నంలో We have come to a certain stage in this war against terrorism. ఫలితాలు తప్పకుండా వస్తాయి. మనం చేసాము. ఇంతకుముందు కాలంలో పంజాబ్‌లోని తీవ్రవాదాన్ని అరికట్టగలిగాము. కాశ్మీర్‌లో తీవ్రవాదాన్ని అరికట్టగలుగుతాము. ప్రతిచోటా తీవ్రవాదం సూనర్ ఆర్ లేటర్ ఆగిపోవలసినదే. కానీ ఈ ట్రాన్సిటరి ఫేజ్‌లో మనమంతా ఒక్క తాటిపై నిలబడగలిగి అందరూ యునైటెడ్ ఎఫర్ట్‌ని ఇవ్వగలిగితే, ఎటువంటి ఫలితాన్నయినా, ఎటువంటి గోల్‌నయినా సులభంగా అచీవ్ చేయడానికి అవకాశం ఉంటుందనే విషయం మనవిచేస్తున్నాను. ఏది ఏమయినా పార్లమెంట్‌పై జరిగిన దాడిని మనం ఒక ప్రత్యేకమయిన సిగ్నల్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. ఎక్కడ ఏ విధమయిన నివారణ చర్యలు తీసుకోగలుగుతామో, అవన్నీ తీసుకోవాలి. ఆ మధ్య కాలంలో కార్గిల్ చొరబాటుకు సంబంధించి సుబ్రహ్మణ్యం కమిటి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నిఘా సంస్థ వైఫల్యాన్ని ఎత్తిచూపింది. వాటిలో సరయిన మార్పులు చేర్పులు చేసుకోగలగాలి.

ఇప్పుడు పార్లమెంట్‌పై దాడి జరిగింది కాబట్టి 'పోటో' చట్టం తప్పకుండా తీసుకురావాలని కొన్ని రాజకీయపార్టీలు మొదలుపెట్టాయి. దయచేసి దానిని గమనించాలి. పార్లమెంట్‌లో దాడి జరగకముందే ఏడు వారాల ముందునుండే ఈ దేశంలో అమలులో ఉంది. ఈ 'పోటో' చట్టం ఒక్కటే కాదు మేలయిన రీతిలో ఒక మంచి వాతావరణంలో పోటో చట్టాన్ని తీసుకువచ్చే విషయంలో మేము కొంత పొరపాటు చేశామని స్వయంగా ప్రధానమంత్రి ఒప్పుకున్నారు. అంతకుముందే ప్రతిపక్షపార్టీలను పూర్తిగా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని ఉండవలసినదని ఆయన అన్నారు. పార్లమెంట్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి. ప్రతిపక్ష పార్టీలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి.

ఇటువంటి కార్యక్రమాలు ఉగ్రవాదులు నిర్వహించకుండా ఉండేటట్లు ఇంటర్నేషనల్ బియాండ్స్‌లో ఇంకొంత అడ్వాన్‌టేజియస్ పొజీషన్‌లోకి పోవాలి కానీ, సభ్య దేశాల సలహాలు ఇంకా ఎక్కువగా తీసుకొనే ప్రయత్నాలు చేయాలి. ఏది ఏమయినా, దేశం ఒక తాటిపై నిలబడగలగాలి. సభ్య సమాజంలో ప్రతి ఒక్కరూ మేము అంతా ఈ దేశంలో ఒక్కటిగా ఉన్నాము, ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని అణచడానికి కృతనిశ్చయంతో ఉన్నామనే మేసేజ్‌ను పంపించవలసిన అవసరం ఉంది. inspite of all these, we being Indians, తప్పకుండాwith all restraint, should act. మనం కావలసినంత రెస్ట్రెయిన్‌తో ఆక్ట్ చేసి మనందరం ఒక్క తాటిపై నిలబడగలిగేటట్లుగా కేంద్రప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేసి ఏ నిర్ణయం తీసుకున్నా ఎటువంటి పరిస్థితిలో అయినా ఆ నిర్ణయానికి మనందరం చేదోడువాదోడుగా నిలబడవలసిన అవసరం ఉంది. ఇప్పుడిలా అయింది కాబట్టి వెనువెంటనే స్పందించి క్రాస్ బార్డర్‌గా హాట్ ఫర్ స్యూట్‌అని అక్కడున్న టెర్రరిస్ట్ స్థావరాలపై అటాక్ చేయడం ఇలా సరయిన

ఆలోచన లేకుండా చేస్తే కొన్ని ప్రయత్నాలు భంగకరంగా ఉంటాయి **because we cannot afford war right now.** వీలయినంతవరకూ ప్రపంచ ఒపినియన్‌ని మనకు అనుకూలంగా ఉండేటట్లు మొబిలైజ్ చేసుకోవడానికి ఇంకా ఎక్కువగా ప్రయత్నం చేయాలని మనకున్న ఆవసారాయితీ, సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లడంలో జాతి ఒక్కటిగా నిలబడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నా ను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః మొన్న పార్లమెంట్ బయట జరిగినటువంటి ఉగ్రవాదుల దాడిలో, భద్రతా సిబ్బంది, ఇతర ఉద్యోగులు అక్కడ చనిపోయిన వారికి మా పార్టీ తరఫున వారందరికి హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ఈనాడు ఈ రెజల్యూషన్‌ను మూవ్ చేసినటువంటి ముఖ్యమంత్రిగారికి చెప్పేదేమిటంటే, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ఇది మొదటి మెట్టు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఒక వాతావరణం తయారుచేయడానికి వారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మా పార్టీ ఆహ్వానిస్తుంది. దీనిని హృదయపూర్వకంగా బలపరుస్తుందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. డిసెంబరు 13వ తేదీని పార్లమెంట్‌పైన జరిగినటువంటి దాడి అమానుషమయినది. భారతదేశంయొక్క సమైక్యతను, సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి పొరుగున ఉన్న పాకిస్తాన్ అందించినటువంటి అండదండలతో వారియొక్క సంస్థ ఐఎస్ఐ ద్వారా ఇక్కడ జరిపిన ఇస్లామిక్ తీవ్రవాదులు జరిపిన దాడిని మనందరం , ప్రజలందరూ ముక్త కంఠంతో ఖండించాలని నేను కోరుకుంటున్నాను.

సా.4.30

మన దేశం పైన, మన దేశం యొక్క సమగ్రతకు, సమైక్యతకు సవాలు తీసుకురావాలనుకొంటున్న ఇస్లామిక్ తీవ్రవాదులకు, మనం అడ్డుకట్టవేయాలని, నామరూపాలులేకుండా చేయాలని, కలిసికట్టుగా వారిని ఎదుర్కోవాలని నేను ఈ సందర్భముగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇస్లామిక్ తీవ్రవాదాన్ని అరికట్టాలంటే మనందరం రాజకీయాలకు, పార్టీలకు అతీతముగా సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని, ప్రజలందర్ని ఆ దిశలో తయారుచేయాల్సిన అవసరం కూడా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ దిశలో ఒకడుగు ముందుకేసి, శాసనసభలో ఈ దాడిని ఖండిస్తూ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగారు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు నేను అభినందిస్తున్నాను. అయితే, ఈ తీర్మానం నేడుప్రవేశపెట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందన్న విషయాన్ని మనందరం ఆలోచించాల్సి ఉంది. దీని గురించి కూలంకషంగా చర్చించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. ప్రపంచం మొత్తానికి, ప్రపంచ మానవాళికి ఇస్లాం తీవ్రవాదమనే ఒక బెడద ఏర్పడిందని చెప్పాల్సినంత భయంకర వాతావరణం ఏర్పడిందని తెలియజేస్తున్నాను. ఈ తీవ్రవాదులు ఘోరాతి ఘోరమైన చర్యలకు పాల్పడుతూ, అభివృద్ధి నిరోధకంగా మారి, ప్రజాస్వామ్య వ్యవస్థలను దెబ్బతీయాలని, మతపరమైన రాజ్యంగా, తయారుచేయాలన్న లక్ష్యంతో ఒక దుష్ట శక్తిగా ఈ తీవ్రవాదం మారిందని తెలియజేస్తున్నాను. మరీ ముఖ్యముగా, పొరుగున ఉన్న పాకిస్తాన్ లాంటి దేశాల అండదండలతో, గత రెండు దశాబ్దాలుగా, ఈ ఇస్లామిక్ తీవ్రవాదము ప్రపంచములోని అన్ని ప్రాంతాలకు పాకి, అక్కడున్న జన జీవనాన్ని అల్లకల్లోలం చేస్తున్న విషయాన్ని మనందరం టి.వి.ల్లోనూ, పేపర్స్‌లోనూ చూస్తున్నాము. అమెరికా లోని 'వరల్డ్ ట్రేడ్ సెంటర్' పై జరిగిన దాడి ఈ ఇస్లామిక్ తీవ్రవాదానికి పరాకాష్ట అనుకొంటే, మొన్న డిసెంబరు 13వ తేదీన 'భారత పార్లమెంటు' పై జరిగిన దాడి, ప్రపంచ దేశాలనే ఆందోళనకు గురిచేసిందని మనవి చేస్తున్నాను. దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఐ.ఎస్.ఐ. ఏజంట్ల సహాయంతో, ఈ ఇస్లామిక్ తీవ్రవాదులు చేస్తున్న ఘాతుకాలు, వారి ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. అయితే, మన దేశం వీటన్నిటినీ సమర్ధవంతముగా ఎదుర్కొంటోంది, ఎదుర్కోగల్గుతుందని నా విశ్వాసాన్ని ప్రకటిస్తున్నాను. దేశంలో ఉన్న అన్ని ప్రాంతాలకు ఐ.ఎస్.ఐ. ఏజంట్లు ఏదో ఒక రకంగా ఏజన్సీలను, సంస్థలను పంపించి, మన దేశములో ఉన్న సమైక్యతను, సమగ్రతను దెబ్బతీయడానికి ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని ప్లేసెస్‌లో ఆ విధంగా దెబ్బతీయగల్గారు. వీరు చేస్తున్న పనులు ఒకటి కాదు. ఐ.ఎస్.ఐ. సహాయముతో మాదక ద్రవ్యాలను స్మగ్లింగ్ చేస్తూ, అక్రమంగా ఆయుధాలను మన దేశంలోకి తీసుకువస్తున్నారు. తీవ్రవాదులను, విదేశస్థుల్ని క్రాస్ బార్డరింగ్ చేయిస్తున్నారు. మన దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి, మన దేశంలో

ముద్రితమయ్యే రూ.500ల కరెన్సీ నోటు మాదిరిగానే, పాకిస్థాన్‌లో ఒక ప్రింటింగ్ ప్రెస్‌ని నెలకొల్పి రూ.500ల కరెన్సీని ముద్రించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం తరఫున ఈ కార్యక్రమాన్ని చేపట్టారంటే ఏ రకమైన ధోరణిలో వారు వెళుతున్నారో ఆలోచించాలని కోరుతున్నాను. మన దేశానికి తలమానికమైన జమ్ము-కాశ్మీర్ శాసన సభపై దాడి చేశారు. నెమ్మదిగా ఆ ప్రాంతాన్ని మన దేశం నుండి విడగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇంత నీచమైన, దుర్మార్గమైన పనులకు వారు ఒడికడుతుంటే దేశ ప్రజలందరూ కలసి కట్టుగా దీన్ని ఎదుర్కోవాలని కోరుతున్నాను. కాశ్మీరులో ప్రభుత్వ ఆస్థులను ధ్వంసం చేశారు. జాతీయ పతాకాన్ని ఎగుర వేసే పరిస్థితి లేకుండా చేశారు. కోట్లాది రూపాయల విలువగల ప్రజల ఆస్థులను ధ్వంసం చేశారు. ప్రజల మాన ప్రాణాల్ని అపహరించారు. ధనాన్ని కొల్లగొట్టారు. అక్కడుండే హిందూ పండితులు, ఢిల్లీలో ఉండే గల్లీల్లోకి వచ్చి బ్రతుకుదెరువు సాగించే పరిస్థితికి తీవ్రవాదులు తీసుకువచ్చారు. పోనీ, వారేమైనా లబ్ది పొందారా అంటే అదీలేదు. ఆర్థిక వ్యవస్థ, టూరిజం దెబ్బతింది. ఏ రకంగా అక్కడ ఉన్న ప్రజలకు వారు న్యాయం చేస్తున్నారో ఆలోచించాలి. జిహాద్ పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నారు. ఉద్ధంపూర్ తదితర ప్రాంతాలలో ఉండే అమాయకులైన హిందువుల ప్రాణాలను తీశారు. కాశ్మీరీ పండితులను కట్టు బట్టలతో అక్కడ నుండి గెంటివేశారు. గుజరాత్, రాజస్థాన్, బొంబాయి, కోయంబత్తూరు, మన హైదరాబాద్‌లలో వారి సంస్థలు ఎన్నో వచ్చాయి. ఉత్తర ప్రదేశ్‌లో ఉన్నటువంటి అలీఘర్ ముస్లీమ్ యూనివర్శిటి, నార్త్ ఈస్టర్న్ ప్రావిన్‌సెస్, ఈ అన్ని ప్లేసెస్‌లో డిఫరెంట్ డిఫరెంట్ నేమ్స్‌తో స్ప్రెడ్ అవుతున్నారు. మన దేశ సోషల్, ఎకనమిక్, పొలిటికల్ సిస్టమ్‌ని దెబ్బతీయాలని అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నారు. అల్‌ఖైదా, దీన్‌దార్ అంజుమన్, జయిష్ –ఎ– మహమ్మద్ వంటి సంస్థలు మన రాష్ట్రములో నెమ్మది నెమ్మదిగా వస్తున్నాయి. సెప్టెంబరు మాసంలో అమెరికాలో, నిన్న మొన్న పార్లమెంట్‌లో జరిగిన సంఘటనల్లో హైదరాబాద్‌కి సంబంధాలు ఉన్నాయనే విషయం చూస్తే, మనం ఎక్కడ ఉన్నామో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది.

సా.4.40

Are we in a safe place? అనే అనుమానం కలిగే పరిస్థితి నెమ్మది నెమ్మదిగా కలుగుతోంది. ఇక్కడ కొన్నిటికి హెడ్ క్వార్టర్సు తయారయ్యాయి. ఒక సంస్థ కాదు. డజను సంస్థలు తయారయ్యాయి. ఒకరు కాదు. అనేకమంది ఇక్కడ ఉండేవాళ్లు తయారయ్యారు. ఒకరు వెనక ఉంటే, ఒకరు జైళ్లలో ఉండి మనుషులను తయారు చేసి జమ్మూ, కాశ్మీరుకు పంపించారు. అక్కడ నుంచి పక్కనే ఉన్న పాకిస్తానుకు పంపించారు. అంతే కాకుండా ఇక్కడ ఉండే యువకులను తీసుకువెళ్లి వాళ్లకు ట్రైనింగు ఇప్పించారు. బాంబులు ఎలా తయారు చేయాలో, ఆర్డీఎక్స్‌లు ఎలా తయారు చేయాలో, స్మగ్లింగ్ ఏ విధంగా చేయాలో ఇవన్నీ ఇక్కడున్నవాళ్లే చేసి, ఆ రకంగా ఇక్కడ కూడా బయలుదేరారని నేను మనవి చేస్తున్నాను.

మొన్న దొరికిన వాళ్లలో అల్‌ఖైదా వాళ్ల నెక్స్ట్ టార్గెట్ బ్రిటిష్ పార్లమెంట్ అని చెప్పారు. అంటే ప్రపంచంలోనే డెమొక్రటిక్ సిస్టం ఏదైతే ఉందో దానిని దెబ్బతీయాలనే దిశలో వారు ముందుకు పోతున్నారు. హైదరాబాదుకు సంబంధించి చూస్తే 1992లో ఇంటిలిజెన్సు ఎస్పి కృష్ణప్రసాద్‌ను ఇక్కడున్న ఇస్లామిక్ తీవ్రవాదులు టోలీచౌక్‌లో చంపేరు. హి జ్‌బుల్ ముజహిదీన్ సంస్థ హైదరాబాదుని స్థావరంగా ఏర్పరచుకుంది. వీరికి ముజీబ్ అనే అతను కాశ్మీరులో శిక్షణ ఇచ్చాడు. కొంతమందిని అక్కడకు తీసుకువెళ్లి, జాయిన్ చేసి, ట్రైనింగులో చేర్పించే పని ఇతను తీసుకున్నాడు. దేశ వ్యతిరేకమైన, జాతి వ్యతిరేకమైన పనులు మొదలు పెట్టారు. అతని తర్వాత వచ్చిన అజ్గరాలీ, హర్కతుల్ అలీ అన్సార్ సంస్థకు బ్రాంచీలు ఏర్పాటు చేశాడు. ఇతడు ఆర్డీఎక్స్ ఎక్స్‌ప్లోజివ్స్ ఎక్స్‌పర్టు. అతని తర్వాత వచ్చిన మీర్జా ఫైజ్‌బేగ్ అనే అతను క్రిమినల్. పోలీసు కస్టడీ నుంచి తప్పించుకుని 1996లో కాశ్మీరులో శిక్షణ పొందాడు. ఆర్డీఎక్స్‌ను ఇక్కడకు తెచ్చాడు. ఆ తర్వాత ఐఎస్ఐ ఏజెంట్ ఫసియుద్దీన్ విశ్వహిందూ పరిషత్తు కార్యకర్త అయిన పాపయ్యగౌడ్‌ను చంపేశాడు. బీజేపీ కార్పొరేటర్ నందరాజ్ గౌడును 1993లో చంపేశాడు. 1993లో ఇంకొక ఇస్లామిక్ మిలిటెంట్ గ్రూప్ ఉక్వాన్ ముస్లిం అనే కొత్త సంస్థ వచ్చింది. హైదరాబాదు ముస్లిం యువకులను పాకిస్తానుకు పంపించే కార్యక్రమం, ట్రైనింగు చేపట్టాడు. 1998 లో మహ్మద్ సలీం జావేద్ అనే అతను లష్కరే తోయిబా అనే సంస్థను ఇక్కడ

ప్రమోట్ చేశాడు. దీని యొక్క ప్రొడక్టు ఆజంగోరి. ఇతడు ఆరెస్సెస్ కార్యకర్త దేవేందర్‌ను చంపేశాడు. హైదరాబాదులో 7 చోట్ల ఈ ఆజంగోరి అనే వ్యక్తి బాంబులు పెట్టాడు. వీరి తర్వాత మనందరికీ తెలుసు, దీన్‌దార్ అంజుమన్ అనే సంస్థ మతాల మధ్య చిచ్చు పెట్టడానికి క్రిస్టియన్ చర్చిలలో ఏ విధంగా చేశారో మనకి తెలుసు. లాస్ట్ అసెంబ్లీలో మనం చర్చించాము. దీనికి తోడు స్మగ్లర్ దావూద్ ఇబ్రహీం అనుచరురాలు ఆర్డీఎక్స్ సప్లయి చేస్తే మన వద్దకు వచ్చింది. అదే రకంగా దావూద్ అనుచరులు కలకత్తా నుంచి బిజినెస్ పీపుల్ని కిడ్‌నాప్ చేసి డబ్బు ఎక్స్‌ట్రాక్ట్ చేయడం గురించి ఈ మధ్య మన దృష్టికి వచ్చింది. ఇస్లామిక్ తీవ్రవాదులు ముఖ్యంగా ఈ దేశంలో ఉన్న హైదరాబాదునే ఎందుకు స్థావరంగా మారుస్తున్నారో మనం ఆలోచించాలి. ఈ విషయం హైదరాబాదు ఓల్డ్ సిటీలో ఉన్న రాజకీయ నాయకులు చెప్పాలి. ఎందుకు హైదరాబాదు స్థావరంగా మారుతోందో తెలియజేయాలని నేను కోరుతున్నాను. స్థానికంగా లభించే పొలిటికల్ ప్యాట్రనైజ్, రాజకీయ మద్దతుతో ఇది జరుగుతోందని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, నగరం, మన రాష్ట్రం, మన దేశం, ప్రపంచంలో ప్రమాదంగా మారిన ఇస్లామిక్ తీవ్రవాదాన్ని ధ్వంసం చేయడానికి మనందరం నడుం బిగించాలి. అందుకు సమాయత్తం కావాలని ప్రజలందరినీ ఆ దిశలో తయారు చేయాలని, ఈ రోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం మొదటి మెట్టు అని నేను మనవి చేస్తున్నాను. ఈరోజు ముఖ్యమంత్రి గారు ఒక రిజల్యూషను ప్రవేశపెట్టారు. దానికి నేను రెండు మూడు ప్రపోజల్సును జోడించాలని మనవి చేస్తున్నాను. మొన్న డిసెంబరు 13 న పార్లమెంటు మీద చేసిన దాడి మన యొక్క మొత్తం భారత దేశం ప్రజల ఆత్మాభిమానానికి సంబంధించిన విషయం. దీని విషయంలో కారకులైన వారు ఎవరు ఎక్కడ ఉన్నా సరే వారిని తుద ముట్టించవలసిన అవసరం ఉందని, అందుకు భారత ప్రభుత్వం అవసరమైతే వాళ్ల ట్రైనింగు క్యాంప్సు లైనాఫ్ కంట్రోల్ అవతల ఉంటే వాటిని కూడా ధ్వంసం చేయాలని, లైనాఫ్ కంట్రోల్‌ను దాటాలని ఈ తీర్మానంలో పెట్టాలని నేను ప్రపోజ్ చేస్తున్నాను.

అదే విధంగా పోటో గురించి మిత్రులు చెప్పారు అది అమలు లో ఉందని. ఎవరైనా వ్యక్తి దొరికితేనే పోటో అమలు అవుతుంది. దొరకక ముందు కాదు. వారికి కూడా తెలుసు. దొరికిన వారిని ఏ రకంగా శిక్షించాలో అనే దానికి ఇది తోడ్పడుతుంది. కాబట్టి పోటోను అన్ని పక్షాలూ కూడా దేశ క్షేమం కొరకు, భద్రత కొరకు అందరూ సమర్థించాలని, సపోర్టు చేయాలని మనవి చేసుకుంటూ, ఈరోజు ప్రజలందరూ కూడా ఈ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వారి మద్దతు తెలపాలని, దానిని కూడా ఈ రిజల్యూషనులో చేర్చాలని నేను ఈ సందర్భంగా మనవి చేసుకుంటూ, ఈ రిజల్యూషనును సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుకుంటూ, బీజేపీ తరపున మరొకసారి రిజల్యూషనును సమర్థిస్తూ, సపోర్టు చేస్తూ, బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్, జై భారత్.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, Thank you for giving me the opportunity. I have listened to the Resolution moved by the Hon'ble Chief Minister, his speech, his comments and his feelings regarding the attack that took place on the Parliament on 13th December, 2001. Then I have listened to the enlightened speech of the Leader of the Opposition. I have also listened to what Sri N.Indrasena Reddy has spoken just now. Our Party unequivocally, in the strongest possible terms condemns the attack that took place on the Indian Parliament on 13-12-2001. The attack was an attack on our freedom. The attack of 13th December was an attack on the honour of Indians. The attack was an attack on our way of life. The attack of 13th December was an attack on an institution which is the only institution in this country where the elected representatives put forward the grievances of the poor people of this nation.

Madam Speaker, on 13-12-2001, when this attack took place, lot of enquiries were made and we had received lot of telephone calls at our party office. The party cadre were worried about their leader. They were equally worried about all the Members of Parliament and Union Ministers. After this attack, I have listened to the speech of the Hon'ble Prime Minister. He has spoken that the country should unite and fight this menace. Madam Speaker, the country is united and it is not divided. But if the country has to really stand united behind this Government, I would request the Chief Minister, the

main architect for the survival of the Union Government, that the Bharatiya Janata Party should forever abandon their claim that they will construct a temple on the place where Babri Masjid was demolished.

(INTERRUPTIONS)

SRI N.INDRASENA REDDY: In what way this is relevant? In what way, this is concerned?

SRI ASADUDDIN OWAISI: I will come to the relevance. I will in fact, help to clear away all the doubts which they are entertaining. How can the country be united? The Hon'ble Member, Sri N.Indrasena Reddy has just now spoken about 15 times about Islamic terrorism.

(INTERRUPTIONS FROM THE TREASURY BENCHES)

I am really surprised that Members belonging to the Ruling Party are agreeing. Our Party has kept quiet when the Hon'ble BJP Member was speaking. I have never interfered. Madam Speaker, a terrorist has no religion. The philosophy of a terrorist is to kill. Their philosophy is to break a mosque. Their philosophy is to burn the holy Quran in Delhi. A terrorist philosophy is one who openly claims that we should change our names to Mohd.Das. I call those people as terrorists. Those people who have committed the heinous act on the Parliament are terrorists. We cannot generalise terrorism. We have to differentiate. We cannot say that this religion is a terrorist religion. Can we call the people who demolished Babri Masjid on 6th December are Hindu terrorists. Can we call the people who murdered Mahatma Gandhi as Hindu terrorists. Lot of insurgency is taking place in the North East India. Madam Speaker, I would like to submit that a terrorist has no religion. I would only request Sri N.Indrsena Reddy not to demean my religion. I am proud to be a Muslim. At the same time, I am proud to be an Indian. Madam Speaker, he cannot say Islamic terrorism. Does he know the meaning of Islam? Has he ever read Quran? Does he know one verse at least in Quran? We have terrorism. But there is no Islamic terrorism. People who committed the act in Jammu and Kashmir Assembly in the month of October are terrorists. People who have committed the act on the Parliament on 13th December are terrorists. To say Islamic terrorism is wrong. They can call extremist elements. If I say that the Member belongs to a party with Hindu terrorists, will he agree to it. If that is the case, they have to accept this proposition also. There cannot be two different rules. We are condemning terrorism. The Resolution which has been moved by the Hon'ble Chief Minister does not talk about Islamic terrorism. It talks about terrorism. Madam Speaker, terrorism is a menace and it is eating away the societies of the world. The country should unite. I was expecting wisdom of speech from the Hon'ble Member. But even in the time of crisis, when the highest institution in the country has been attacked by the terrorists, he is talking about religion. The Hon'ble Chief Minister always says that people are watching. Yes people are watching. Members belonging to the Ruling Party are agreeing and they are consenting to Islamic terrorism. Madam Speaker, Islam is a religion of peace. Let there be a debate on Islam.

(INTERRUPTIONS)

Let me finish. Whatever I have to say, I will say and sit down. I have not yet finished.
సా.4.50

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈ హౌస్‌లో అంజ్‌మన్ విషయం డిస్కస్ చేశాము. వీరు అప్పుడు ఎక్కడికి పోయినారు.

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను. టెర్రరిస్టులకు రిలిజియన్ లేదు, ఇంకొకటి లేదు. వాళ్లకి కావలసింది టెర్రర్ క్రియేట్ చేయాలి, ఏ విధంగా అందరిని టెర్రరైజ్ చేయాలి, ఎవరిని దొరికితే వాళ్లను చంపాలి అని ఏకైక ధ్యేయం తప్ప ఇంకొకటి లేదు. We never said Islamic terrorism. We said terrorism. Terrorism in any form or in any shape in the world has to be condemned totally. This is our request. We never endorse such things. We never approve such things. కాబట్టి మీరు దయచేసి అర్థం చేసుకోవలసింది ప్రతి

ఒక్కదానికి రాజకీయాలు ముడిపెట్టడం కరెక్టు కాదు. అది మీకు అలవాటు అయిపోయింది. మీరు ఫైనల్‌గా తీసుకొచ్చి మళ్లీ రాజకీయాలతో ముడి పెడుతున్నారు. ప్రపంచం మొత్తం ఈరోజు వాచ్‌చేసే పరిస్థితికి వచ్చారు. ఈ రోజు ప్రపంచంలో విధ్వంసాలను సృష్టిస్తున్నారు. ఈ రోజు ఆఫ్ఘనిస్థాన్‌ను చూస్తే ఇప్పుడు పూర్తి పేదరికం వుంది అంటే దానికి కారణం అక్కడి టెర్రరిజం . ఆ టెర్రరిజం ఆదేశంలో పేదరికాన్ని ఇంకా పెంచింది తప్ప సంపదను ఇవ్వలేదు, ఎవ్వరిని ఆదుకోలేదు. కాబట్టి మన అందరం ఆలోచించుకొని సమాజం మొత్తం కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా మనం పోరాడాల్సిన అవసరం వుంది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి; అధ్యక్షా, ఈ స్పీచ్ ముఖ్యమంత్రిగారు భారతీయ జనతాపార్టీ నాయకుడు గౌరవ సభ్యుడు ఇంద్రసేనారెడ్డి మాట్లాడినప్పుడు చెప్పివుంటే బాగుండేది. ఇంద్రసేనారెడ్డి కనీసం 15 సార్లు ఇస్లామిక్ టెర్రరిజం, ఇస్లామిక్ టెర్రరిజం అని చెప్పి ఒక మతాన్ని ఉద్దేశించి మాట్లాడిన దానివల్ల అసదుద్దీన్ గారు జవాబు చెప్పవలసి వచ్చింది. మరి ముఖ్యమంత్రిగారు ఈ ఇంటర్వెన్షన్ ఆయన మాట్లాడినప్పుడు చేసి వుంటే బాగుండేది.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు ఒకటి అర్థం చేసుకోవాలి. అసదుద్దీన్‌గారు తెలుగుదేశం పార్టీ పేరు తీసుకొచ్చారు కాబట్టి అప్పుడు అవసరం వచ్చి చాలా స్పష్టంగా చెప్పాము. అది అపోజిషన్ పార్టీ లీడర్ అర్థం చేసుకోవాలి.

(అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: I thank the Hon'ble Chief Minister for once again trying to clean the dirt which is there on his party. Any way, the dirt will be there.

(INTERRUPTIONS)

SRI K.VIDYADHER RAO: First let him clean the dirt on his shoulders.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి; అధ్యక్షా, ఆయన (అసదుద్దీన్) ఇష్టం వచ్చినట్లు మాట్లాడ వచ్చా?సెప్టెంబర్ 11, ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడి రాజకీయలతో ముడి పెడతారా అండీ.

SRI ASADUDDIN OWAISI: I will say whatever I have to say and I will sit down. Numerous interruptions will in fact help the flow of thoughts in my mind. They can go on interrupting thousand times. But thousand thoughts will come into my mind. Madam Speaker, I was saying that in law, silence is accepted as guilt. There is no Islamic terrorism. There is only terrorism. What do we call the Irish Republican Army? Do we call them Catholic Terrorists? We don't call the terrorism in Spain as Protestant terrorism. We cannot call them like that. Religion has no place in terrorism. No religion in the world teaches to kill the innocent people. No religion in the world teaches to destroy the place of worship. No religion in the world teaches to go and construct a place of worship in other people's place of worship. Madam Speaker, the country is united. They cannot question the honesty and integrity of 25 crore muslims who live in this country as proud Indians. If need comes, God forbids, I do not want to see the day coming. But if need comes, I can assure this august House that the youth from the Hyderabad Old City who have nothing in their lives and who are the poorest of the poor are ready to fight for this country. Madam Speaker, one thing has to be cleared. Muslims are as faithful as people belonging to other religions. Muslims love this country. Our fight is with the system. Our fight is with those people who are not giving as our due rights which the Constitution of India has guaranteed. Our

fight is with those people who want to change our way of life. Our fight is not with our nation. We are proud to be Indians. If there is a need tomorrow, if the Government decides to fight with the enemy, till the last drop of the blood in my body, I will fight. We will fight. This is our assurance. There will not be two opinions about it. But at the same time, let them talk about the Old City and the conditions in which the people are living. Despite that, the people in the Old City love this country. Madam Speaker, people responsible for the incidents in Hyderabad have been arrested. Those people have been sentenced. Some people have been given life sentence.

సా. 5.00

That does not mean that Muslims are responsible. No, Muslims are not responsible. Let the incident be not used to slam the name of Islam. Let the incident be not used to attack the Madarsas, but the incident can be used to unite the country. Let us raise above our political affiliations. Let us send a message that we are one and we will give a proper reply if need arises. But if they want to divide the country based on religion and casteism, it will not work. Madam Speaker, they talk about American lingo . They say that Americans did not ask President Bush to resign? They did not ask the President to resign because they have total faith in the Government. Let us also raise above our political affiliations. This is not the time to say that this religion is responsible. This is the time for all of us to realise that we are facing a big threat. We are facing a powerful enemy. The Hon'ble Leader of the Opposition has mentioned about POTO. I hope that POTO will not become POTA. Why do we require POTO? What has stopped the intelligence people? Only 16 hours before the incident, the Hon'ble Prime Minister has stated that there can be an attack on our Parliament. Two months ago, the Commissioner of Police, Mumbai has gone to the press and stated that there can be an attack on the Parliament. Let us accept the fact that there is a serious lapse on the part of the intelligence. At the same time, my heart goes out to the watch and ward people, to the CRPF people, and to those brave people who had laid down their lives to protect our Parliament, to protect our institution and to protect our Democracy. But at the same time, it is a moral responsibility that has to be accepted. We cannot hide behind the sacrifices of the lives. We cannot shed away our responsibility behind the people who had laid down their lives. There is a serious lapse on the part of the intelligence people and it has to be accepted. Madam Speaker,(pointing towards Sri N.Indrasena Reddy) they have got more than 2-3 lakh volunteers. They give them latis. I can only request the Hon'ble Member to give them Trishuls and send them to border. We can send our army later on. Our Army is precious. They are doing wonderful job. They had given a fitting reply at Kargil.

Madam Speaker, I conclude by saying that let us raise above our political affiliations. Let us unite and if the Ruling Party wants to unite this country then they should shed away, they should throw away their so called Hindutva agenda in the Bay of Bengal. I hope that at least now, the Hon'ble Chief Minister realizes that these things are not going to unite the country. In fact, these attacks can increase. How can we stop them? We can only stop them by uniting as true Indians. Not as Hindus, not as Muslims, not as Christians, but as Indians. Let us unite as true Indians. Let us become the strongest wall against the enemy who wants to destroy our unity. Madam Speaker, I conclude by saying that everywhere there are problems. There are good and bad people in every religion. We cannot generalise them. Let us come together. Let us raise above party affiliations. Let us re-prioritise the important things that are needed for this country. Let us have cool heads and calm brains. The attack on our Parliament is an attack on our honour and an attack on our dignity. But we have to have cool heads and cool brains. Whatever the National Government decides and whatever action they propose to take, we are behind them. I hope the National Government takes such an action which will be in the best interests of this country, which will strengthen this country and which will make us proud as Indians. We should give a fitting reply to those who have perpetrated such a heinous crime on the Indians. I thank you for giving me this opportunity.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ఈ నెల 13వ తేదీన పార్లమెంట్‌పైన జరిగిన కిరాతకమైన దాడిలో హతులైనటువంటి మన రక్షణ సిబ్బందికి సంతాపాన్ని తెలియచేయటం కోసం ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని

బలపరుస్తున్నాను. ఇందులో రెండు వేర్వేరు విషయాలు ఉన్నాయి. వీటిని మనం ఈ సభలో ఆలోచన చేయవలసిన అవసరమున్నదని తెలియచేస్తున్నాను. పార్లమెంట్ మీద దాడి జరుగుతుందని గౌరవ ప్రధానమంత్రిగారు, హోంమంత్రిగారు తెలియచేసినప్పటికి కూడా ఉగ్రవాదులు మొదటి గేటు దాటి పార్లమెంట్ ఆవరణలోకి రావటం జరిగింది. ఇది సెక్యూరిటీకి, ఇంటలిజెన్స్‌కు సంబంధించిన ఘోరమైన తప్పిదంగా భావించాలా, వద్దా? అదే సందర్భంలో వీరోచితంగా పోరాడి మన పార్లమెంట్‌ను రక్షించి భారతదేశాన్ని , మనలను ఒక పెద్ద విపత్తునుండి కాపాడినటువంటి, ప్రాణాలు ఒడ్డినటువంటి వీరజవానులకు మనం జేజేలు పలకాల్సిందే. ఇప్పటివరకు అప్‌డేటెడ్‌గా, క్షణక్షణం ప్రజలకొరకు ఆలోచిస్తున్నటువంటి పాలకులు ఉగ్రవాదం అరికట్టటం కొరకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ఎర్రకోట మీద దాడి జరిగింది, కాశ్మీర్ అసెంబ్లీపైన దాడి జరిగింది, ఢిల్లీలో ఆర్మీ ఛీఫ్ ఆఫీసర్‌పైన దాడి ప్రయత్నం జరిగింది. ఉగ్రవాదులు ఈవిధంగా కిరాతకాలు చేస్తుంటే పాలకులు అనుసరించిన విధానాలను మనం ప్రశ్నించుకోవలసిన అవసరం ఉందా, లేదా?

సా.5.10

పాలకులు పాలకులుగా ఉన్నారా, లేదా? అవినీతి రహితమైన, దేశభక్తియుతమైన పరిపాలన అందించడం కోసం పాలకులు ఉన్నారా, లేరా? ఏమిటి ఈ దుర్మార్గం? పార్లమెంట్ మీద దాడిచేయటం ద్వారా భారతదేశ ప్రజల గుండెల్లో దుమారం లేపే ప్రయత్నం జరిగింది. భారతదేశంలో మొత్తం 50,000 మంది ఈ ఉగ్రవాదానికి బలయ్యారు. కాశ్మీర్, పంజాబ్ తదితర రాష్ట్రాలలో మా పార్టీవారుగాని, ఇందిరాగాంధీ మరియు రాజీవ్‌గాంధీ వంటి కాంగ్రెస్ నేతలు కూడా బలయ్యారు. దీనికి ఒక మతం, కులం, ప్రాంతం లేక మరొకటేమైనా అడ్డం ఉన్నాయా? ప్రత్యేక అభిమానం ఏమైనా ఉందా? ఈ విషయాలు ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. ప్రత్యేకించి క్షణక్షణం, అప్‌డేటెడ్‌గా దేశ ప్రజల కోసం ఆలోచిస్తున్న ప్రభుత్వం పంజాబ్‌లో 15,000 మందిని టాడా యాక్ట్ క్రింద అరెస్ట్ చేసి ప్రాసిక్యూట్ చేస్తే వారిలో కేవలం రెండు శాతం మాత్రమే కన్‌విక్ట్ అయ్యారుఅంటే లాప్సెస్ ఎక్కడ ఉన్నాయి? తీవ్ర వాదాన్ని అణచివేయడానికి పాలకులు ఒక వైపు ప్రయత్నిస్తూ మరొక వైపు దానిని ఆచరించడానికి అనుసరిస్తున్న విధానాలు కాని పద్ధతులు కాని ఏమిటన్నది ఈ సభలో మాట్లాడడం సబబు కాదు. భారత దేశం యొక్క పార్లమెంటు భవనంపై జరిగిన ఉగ్రవాదుల దాడిని ప్రతి యొక భారతీయుడు ఎదుర్కోవలసిందే. ప్రతి ఒక్కరూ దానిని త్రిప్పి కొట్టవలసిందే. అదే సందర్భంలో మనం అనేక విషయాలు కూడా ఆలోచించవలసిన అవసరం కూడా ఉంది ప్రపంచ జనాభాలో మన దేశం కూడా ఎక్కువ జనాభా కలిగివున్న ఒక పెద్ద దేశంగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే. ఎవరైతే ఈ ఉగ్రవాదాన్ని తమ స్వార్థం కోసం పెంచి పెద్దచేశారో ఇంతకంటే అధ్వాన్నకరమైన పరిస్థితి మరొకటి లేదు. చట్టాలు లేకపోవడం వల్ల దోషులను ప్రాసిక్యూట్ చేసినప్పటికీ టెర్రరిజమ్ పోవడం లేదు. దేశ పౌరులుగా, దేశభక్తులుగా ఢిల్లీలో ఉన్నటువంటి రిటైర్డ్ సుప్రీమ్ కోర్టు జడ్జీలు కాని ఇతర ప్రాంతాలలోనూ, రాష్ట్రాలలోనూ ఉన్నటువంటి హైకోర్టు జడ్జీలు కాని ఈ ఉగ్రవాదాన్ని అంతం చేయలేక పోతున్నాం, ల్యాప్సెస్ ఎక్కడున్నాయి? దీనికి కారకులు ఎవరు? అని తమ తమ ఒపినియన్స్ చెప్పారు. వాటినన్నింటిని ఒక్కసారి పరిశీలించండి. సిన్స్ సెవన్ వీక్స్ ఇటీజ్ ఇన్ ఫోర్స్. మనం ఎంతమందిని అరెస్ట్ చేయగలిగాము? కాశ్మీర్ అసెంబ్లీపై ఎప్పుడో దాడి జరిగితే అప్పుడు చట్టం లేక ఆగాము కదా? ఇప్పుడు చట్టం వచ్చి ఏడు వారాలు అయ్యింది. మరి ఎవరినైనా అరెస్ట్ చేయడానికి సిద్ధపడ్డారా?

**(భారతీయ జనతా పార్టీ సభ్యుల నుండి అంతరాయం)**

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, నేనుగౌ.సభ్యులను ఎవరినీ సంధిగ్ధంలో పెట్టదలచుకోలేదు. తమిళనాడులో రాజీవ్ గాంధీని పొట్టనబెట్టుకున్న ఇన్సిడెంట్‌కు సంబంధించినదోషులను శిక్షించడానికి చట్టం లేక ఆగలేదు కదా? వాళ్లను శిక్షించడం జరిగింది కదా?

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, టాడా చట్టం ఉంది కాబట్టి వారిని అరెస్ట్ చేయగలిగారు. దోషుల మీద చర్య తీసుకోగలిగారు. గౌ.సభ్యులు ఈ విషయం గుర్తించడం మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్న చందాన ఉంది. పార్లమెంటులో రికార్డెడ్ ఫ్యాక్ట్స్‌ను మనవి చేస్తున్నాను. 1995లో టాడా చట్టాన్ని ఎక్స్‌టెండ్ చేయడం కోసం పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పుడు వామ పక్షాలతో పాటు గొంతు కలిపిన పెద్దలెవరో ఒకసారి రికార్డులలోకి వెళ్లి చూస్తే అర్థమౌతుంది. అది మరచిపోయి నీతులు చెబితే ఏ విధంగా ఉంటుందో ఆలోచించవలసిందిగా మీ ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఏదియేమైనా ఈ దేశం మీద ఎవరు దాడి చేయడానికి పూనుకున్నా వదిలేదు . కాని ఎవరినో ఒకరిని టార్గెట్ చేసి వారి మీద దాడి చేస్తామంటే అంతకంటే దుందుడుకు చర్య మరొకటి ఉండదేమోనని ఎంతోమంది మేధావులు చెబుతున్న మాటలను పెడచెవిన పెట్టి దేశాన్ని ఎవరు ఏవిధంగ ఎవరికి తాకట్టు పెడుతున్నారో ఎవరికీ తెలియనిది కాదు. మన దేశ పార్లమెంటు భవనం మీద జరిగిన దాడి విషయాన్ని ఎక్స్‌పోజ్ చేయడానికి యు.ఎన్.ఒ. తదితర అనేక రకాలైన వేదికలున్నాయి. ఆ వేదికల ద్వారా మనం మన పైన జరిగిన దాడిని ఎక్స్‌పోజ్ చేసుకోవచ్చును. తద్వారా ఆ దాడిని తిప్పి కొట్టాలి తప్ప ఎవరినో టార్గెట్ చేస్తామనడం సమంజసం కాదు. ప్రత్యేకించి నేను మనవి చేయదలకుచున్నదేమంటే ఇందులో మన గూఢచార వైఫల్యం తో పాటు మన పాలకులు ఈ విషయంలో ప్రదర్శిస్తున్న చిత్తశుద్ధి మన ప్రజలందరికీ కళ్లకు కట్టినట్లు కనబడుతూనే ఉన్నది. ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సభలో ప్రవేశపెట్టిన తీర్మానంలో ఒక విషయాన్ని కాదనకుండా ...... అంటే టెర్రరిస్టుల దాడిలో మరణించిన వారి పట్ల , గాయపడిన వారి పట్ల సి.పి.ఎమ్. పార్టీ తరపున తీవ్ర సంతాపాన్ని, సానుభూతిని తెలియజేసుకుంటున్నాను. ఇది గూఢచార వైఫల్యం కాబట్టి ప్రత్యేకించి దీనికి పాలకులదే బాధ్యత కాబట్టి పాలకులు మన భారత దేశానికి దేశభక్తియుతమైన, అవినీతి లేనటువంటి పాలన అందించి ఈ విషయంలో పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావుః అధ్యక్షా, 13 డిసెంబర్‌న ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైనటువంటి భారతదేశం యొక్క పార్లమెంటు భవనంపై జరిగిన దాడి చాలా గర్హనీయమైనటువంటిది. దీనిని యావన్మంది భారతీయులు కూడా రాజకీయ పార్టీలకు అతీతంగా ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించవలసిన అవసరముందని భావిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానంలో జాతికి, దేశ రక్షణకు సంబంధించిన విషయాలు చెప్పడం జరిగింది. అందరూ దానిని సమర్థించవలసిందే. అందులో సందేహం లేదు. అయితే జాతికే పెను ముప్పుగా, పెను సవాలుగా పరిణమించినప్పుడు తాత్కాలికంగా ఉద్భవించిన ఆవేశకావేశాలను తగ్గించుకొని అవసరమైనప్పుడు ఇతర రాజకీయ కార్యకలాపాలను కూడా పక్కన పెట్టి జాతి ఔన్నత్యం కోసం అందరు కూడా పదునైన శైలిలో ఆలోచించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఈ రోజు భారత దేశం కాదు హైదరాబాదు కాదు ప్రపంచం మొత్తం కూడా తీవ్రవాదంతో సతమతమవుతున్నదంటే what is the genesis of all these incidents which are occurring all along the globe? యావత్ ప్రపంచాన్ని ఈ రోజు పట్టి పీడిస్తున్న సమస్య ఈ ఎత్నిక్ ప్రాబ్లమ్. జాతుల మధ్య చిచ్చు రగిల్చి రాజ్యవిస్తరణ కాంక్షతో ఆయుధ విపణిని అంతర్జాతీయంగా కైవసం చేసుకోవడం ద్వారా అగ్రగామి దేశాలుగా ప్రకటించుకున్న దేశాలు తమ అగ్రగామి నాయకత్వంలో మానవీయ కోణాన్ని మనవతా విలువల్ని ప్రచారం చేసే బదులు ఆయుధ కోణాలను, ఆయుధ సంపత్తిని ప్రచారం చేసే ప్రయత్న ఫలితమే పెంటగాన్ మీద జరిగిన దాడి. పెంటగాన్

మీద, డబ్ల్యు.టి.సి. మీద దాడి జరిగితే అరిచి గీపెట్టి బొబ్బలెత్తి యావత్ ప్రపంచానికి లాబీయింగ్ చేసి అఫ్ఘానిస్తాన్ మీద దాడి చేసిన అమెరికా లాంటి దేశం నిన్న మాట్లాడిన మాట చాల అభ్యంతరకరమైనటువంటిది.

సా. 5.20

భారతదేశ పార్లమెంటు మీద జరిగిన దాడిని జాయింట్ ప్రోబ్ చేయాలనే మాట వారన్నారు. అందుకోసం ఈ సందర్భంగా మనవి చేసేదేమంటే భారత దేశంలోని ప్రతి చట్ట సభ నుంచి , ప్రతి మేధావి గొంతు నుంచి, భారతదేశంలోని పౌరులలో దాగిన ప్రతి రక్తం అణువణువు లోంచి వినిపించ వలసిన మాట ఖచ్చితంగా 'భారతీయ ఐక్యత'. భారతీయ ఐక్యతే కాదు This globe and this country need more politicians. The situation demands statesmen. ఒకానొక సందర్భంలో అంతర్జాతీయ పరమైన అవసరాలు ఏర్పడినపుడు మన దేశం నుంచి జవహర్‌లాల్ నెహ్రూ గారు స్పందించారు. అటు అమెరికా కాలనీలో వుండకుండా, ఇటు రష్యా కాలనీలో వుండకుండా నాజర్ గారిని, టిటో గారిని సంప్రదించి అలీనోద్యమానికి శ్రీకారం చుట్టిన ఘనత ఈ దేశానికి వుంది. ఈనాడు మనం ఈ దురవస్థ నుంచి బయట పడాలంటే దీన్ని మూలాన్ని పట్టుకుని అన్ని అంతర్జాతీయ వేదికల మీద చాలా ఎలుగెత్తి, గొంతెత్తి చెప్పి శాంతికాముక దేశాలన్నింటినీ ఏకం చేసే చర్యకు మనం శ్రీకారం చుట్టవలసిన అవసరం వుంది. అదే విధంగా హ్యూమన్ కమ్యూనిటీని సెన్సిటైజ్ చేయవలసి అవసరం వున్నది. ఆ అవసరాన్ని నొక్కి వక్కాణించి శాంతి సందేశాన్ని పంపించగలిగే ధృతి, ఉధృతి భారతీయ రక్తంలో వుంది. స్వామి వివేకానంద నుంచి నేటి వరకు అనేకులు అటువంటి ప్రయత్నాలు చేశారు.

ఈరోజు ప్రతి ఒక్కరూ కొత్త కోణంలో ఆలోచించాలి. దానికి సంబంధించి చిల్లరమల్లరగా ఏదో ఒక రకంగా, రాజకీయంగా, సంకుచితంగా ఆలోచించకుండా, రేపు ఈ సవాలు జాతి ఉనికికి, జాతి అస్తిత్వానికి పెను సవాలుగా మారుతోంది కాబట్టి చిన్నచిన్న విషయాలను ప్రక్కన పెట్టి అందరూ చిత్త శుద్ధితో వ్యవహరించాలి. దేశం యునైటెడ్‌గా వుండాలని అప్పీల్ చేస్తున్నారు, దేశం యునైటెడ్‌గానే వుంది, యునైటెడ్‌గా లేక ఏమైంది? దేశానికి నాయకత్వం వహించే వారు తీసుకునే సరైన నిర్ణయాలను ఎన్నడూ కూడా దేశ ప్రజలు కాదనలేదు. చరిత్రలో అటువంటి దాఖలాలు లేవు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో వున్నా దేశానికి యుద్ధం వచ్చినా, విపత్తు వచ్చినా, ముప్పు వచ్చినా యావత్ దేశం ఆ ప్రభుత్వాల వెంట నడిచిన ఉదంతాలు, ఉదాహరణలున్నాయి. జాతి ఏకం కావాలని చెప్పడం కాదు, అవసరానికి సందర్భోచితమైన అభినివేశాన్ని ప్రదర్శించ వలసిన నాయకత్వ పటిమను ఈనాడు కేంద్రంలో వున్న ప్రభుత్వం అందించ గలగాలి. ఆ ప్రభుత్వానికి అవసరమైన చేయూతను యావత్ దేశం అందించే పరిస్థితి రావాలి. దయచేసి ఈనాడు చిన్నచిన్న విషయాలను, రాజకీయాలను దేశ రక్షణ విషయంలో ముడిపెట్టకూడదని మనవి చేస్తున్నాను. ఒక గొప్ప విషయం గురించి మాట్లాడుతూ, క్షణికమైన ఆవేశాలకు లోనయ్యే పరిస్థితిని మనం ప్రదర్శించడమన్నది వివేకంతో కూడుకున్న చర్య కాదు. అందుకోసం రాజకీయాలకు, మతాలకు, వర్గాలకు, అన్నింటికీ అతీతంగా మనం ఈ సమస్య పరిష్కారం కోసం నడుము కట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. We must rise to the occasionand see that the problem is redressed.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) ః అధ్యక్షా, భారత పార్లమెంటు మీద జరిగిన ఎటాక్‌ను ఖండిస్తూ, అదే సందర్భంలో సెక్యూరిటీ పర్సనల్ బలి దానాన్ని అప్రిషియేట్ చేస్తూ – ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. నాకంటె ముందుగా అనేక మంది నేతలు అనేక విషయాలు తెలియజెప్పార. It is an attack on individual liberty. అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రపంచంలో వున్నటువంటి అనేక ప్రభుత్వాలలో అత్యంత ఉత్తమమైన వ్యవస్థ గురించి చాగ్లా గారు ఒక విషయం చెప్పారు. Parliamentary Democracy is the best form of Government. అని వారు తెలియజెప్పారు. Dictatorial type or proto-type of Government or any other type of Government

except democracy may yield good results or may not yield good results. But, it is at the expensive of individual liberty అనే విషయాన్ని ఆయన తెలియ జెప్పారు. పార్లమెంటరీ డెమోక్రసీలో వున్నటువంటి విధానాలను చూసినపుడు, Parliamentary Democracy is the weakest form of Government. అయినప్పటికీ ఇండివిడ్యువల్ లిబర్టీని పరిరక్షిస్తోంది కాబట్టి ఈ వ్యవస్థను ప్రపంచ వ్యాప్తంగా అందరూ బలపరుస్తున్నారనే విషయాన్ని కూడా చాగ్లా గారు చెప్పడం జరిగింది. అందుకోసం ఈ సందర్భంగా నేను మనవి చేసేదేమంటే, It is an attack against individual liberty. కావున ఇండివిడ్యువల్ లిబర్టీ రెస్టోర్ కావాలంటే పార్లమెంటరీ డెమోక్రసీని మనం కాపాడుకోవలసిన అవసరం వున్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే సందర్భంలో Towards Understanding of India ను మనం ఒకసారి చదివితే మన దేశం మీద అనేక అగ్రెషన్స్ వచ్చాయనే విషయం తెలుస్తుంది. ఇందిరా గాంధీ చనిపోయినపుడు గాని, జాతిపిత మహాత్మాగాంధీ చనిపోయినపుడు గాని, లేకపోతే రాజీవ్ గాంధీ చనిపోయినపుడు గాని ఈవిధంగా అనేక సందర్భాలలో క్లిష్ట పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశంలో అనేక మతాలు, అనేక ఆలోచనలు, విధానాలు, అనేక భాషలున్నప్పటికీ యూనిటీ ని పరిరక్షించుకుంటున్నాం . యూనిటి ఇన్ డైవర్సిటీ మన భారత దేశంలో వుంది కాబట్టి ఎటువంటి ఛాలెంజెస్ నైనా మనం ఎదుర్కోగలమని నా తాలూకు భావన . అది మొదటి నుంచీ వున్న సంస్కారం, విధానమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నా ను.

ఇటీవల యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జనరల్ కోఫీ అన్నన్ అందరికీ ఒక అప్పీల్ చేశారు. ప్రపంచ శాంతి గురించి ఆలోచన చేసేటపుడు మనం రాజకీయవేత్తలు గానే ఆలోచించ కుండా ప్రపంచ వ్యాప్తంగా వున్నటువంటి మతాల గురించి కూడా ఆలోచించాలన్నారు. పవిత్రత గురించి చెప్పేదే మతం. కావున విశ్వశాంతి కోసం పవిత్ర భావనలను కలుగజేస్తున్న మత పెద్దలతో పరస్పరం సహకరించుకోవాలి. కోఫీ అన్నన్ మరొక మాట చెబుతూ, మనం ప్రాక్టీసెస్‌కు, మత విధానాలకు, పవిత్రతలకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వడంలేదని, అటువంటి పరిస్థితుల్లో ఎక్కడైనా మిస్ఇంటర్‌ప్రిట్ కాకుండా, మతాలను పరిరక్షించుకుంటూనే మత పెద్దలను కూడా సంప్రదించి, వారి అభిప్రాయాలను, సర్వీసెస్‌ను విశ్వశాంతి ప్రక్రియలో తీసుకోవాలని యు.ఎన్.ఓ. లో చెప్పడం జరిగింది. మనమంతా కలసికట్టుగా ఆలోచన చేసి డెమొక్రటిక్ వ్యాల్యూస్‌ను కాపాడుకోవలసిన అవసరం వుంది. ఇటువంటి సందర్భంలో చిన్నచిన్న రాజకీయ విషయాల గురించి ఆలోచించకుండా, స్టేట్స్‌మెన్‌గా శాంతియుత సహజీవనం కోసం అందరినీ కలుపుకుని ముందుకు పోవలసిన అవసరం ఎంతైనా వుంది. డెమోక్రసీ అన్నది అన్ని ఫార్మ్స్ కన్నా మేలైనది కాబట్టి దాన్ని మనం కాపాడుకోవలసిన అవసరం వున్నది.

భారత దేశ పార్లమెంటు మీద ఎటాక్ జరిగింది, ఎర్రకోట మీద దాడి జరిగింది, అదేవిధంగా జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ మీద కూడా తీవ్రవాదులు దాడి చేశారు. అదే విధంగా అమెరికాలోని పెంటగాన్, వరల్డ్ ట్రేడ్ సెంటర్ మీద కూడా దాడి జరిగింది. మొన్న కూడా కొద్దిగా మిస్ అయింది గాని లేకపోతే బ్రిటన్ పార్లమెంటు మీద కూడా దాడి చేయడానికి తీవ్రవాదులు ప్రయత్నించారు. తీవ్రవాదుల వ్యూహం ముందుగానే తెలిసిపోయింది కాబట్టి దాడి నుంచి రక్షించుకోగలిగారు. ఇదే సందర్భంలో ఒక విషయాన్ని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో కొన్ని అగ్ర రాజ్యాలు ఏమన్నాయంటే, మా దేశంలో ఒక గుండు సూది పడినా ఆ శబ్దాన్ని మేము గమనిస్తామనే మాట చెప్పారు.

సా. 5.30

డెమొక్రటిక్ ప్రభుత్వాలు ఫ్రీడమ్‌ను ఇవ్వాలి కాబట్టి, ఫ్రీడమ్‌ను ఇస్తూ చ ర్యలు తీసుకొనేటప్పుడు కొన్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అటువంటి పరిస్థితులలో ఫ్రీడమ్ అతి ముఖ్యం కాబట్టి, మనం ఫ్రీడమ్ కోసం కొంత సాక్రిఫైజ్ చేసి అయినా సరే దానిని రెక్టిఫై చేయవలసిన అవసరం ఉంది. ప్రేమ్‌చంద్‌గారి అతని నవలలో ఒకతను ఒక మేక పిల్లను పెంచుకుంటాడు. వారి అబ్బాయి వచ్చి, నాకు ఇచ్చిన పదార్థాలన్నింటిని ఆ మేకపిల్లకు ఇస్తున్నాను. అయినా అది అలా ఉన్నదేమిటి నాన్నగారు అని

అడుగగా నీవు ఆ మేక పిల్లను నిర్భంధించావు అందుకని అది బాధ పడుతుందని చెప్పగా, వారి అబ్బాయి ఆ మేకను బంధాన్నుండి విడిచి పెట్టగానే అది చెంగు చెంగుమంటూ ఎగురుతూ వెళ్లిందట. ఆ విధంగా మానవాళికి ఎంత ఫ్రీడమ్ కావాలనుకుంటామనేది తెలియ చేస్తున్నాను. బెర్నార్డ్‌షా Murder leads to murder. Where is the end for it? Clemency is the alternative. జూలియస్ సీజర్‌లో చెప్పారు, Murder will lead to murder and there may not be end. Clemency is the alternative. పార్లమెంటరీ డెమోక్రసీలో తప్పు చేసినప్పుడు క్షమించి వదలి వేయడం ఇందులోనే ఉంటుంది. కాబట్టి దాని యొక్క సూత్రాలను, సోషల్ అవేర్‌నెస్‌ను వ్యక్తిగతమైన తాలుక స్టేజిని తెలుసుకోవలసిన టైము ఆసన్నమైనదని తెలియ చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

SRI N. UTTAM KUMAR REDDY (Kodad) : Madam Speaker, the Congress Legislature Party supports the Resolution moved by the Leader of the House and strongly condemns the attack on Parliament on 13h December.

I have, myself, taken part in the anti-terrorist military operations both in Punjab and Kashmir. I would like to share my experience with this House. In 1980s I have taken part in the anti-terrorist operations in both Punjab and Kashmir. From then and to now with every attack I see there is increasing adacity, growing belligerence and the tone and the tenor of the terrorists has changed a lot during the last two decades. It is largely because of the fact that over the last two decades the foreign trained mercenaries have come into the terrorist operations mostly for commercial benefit and they are on the increase. From 1980s when the terrorist operations were restricted to remote and rural areas today the terrorists have the adacity to attack not less than the Secular Indian Democracy. Definitely, the national patience is growing thin and I am told from a statement in Parliament today that in the last fifteen years in this proxy war aided by Pakistan 61,000 lives have been lost and India spent over Rs.64,000 crores. Madam Speaker, while temptation is strong and tempers are high I think we should have restraint because India is not the United States and Afganisthan is not Pakistan. With this hot pursuit and surgical strike it will lead to a full-fledged war between two nuclear powers and any step that has to be taken should, only, be considered after exhausting all the options. The Congress Party has already committed itself to support the Government in any well-considered step to be taken including crossing the border -what is called the hot pursuit - to destroy the enemy aided terrorist training camps. But the Government and everybody must be aware that this will lead to a full-fledged war - probably, a full-fledged nuclear war. All the options must, therefore, be considered and the war is the last option.

As regards POTO in any civilized democracy in this world a draconian legislation like that of POTO has not been introduced. Absolutely with no safeguards and with the present Indian police system it would be extremely unwise to bring in a legislation like POTO which has got very little or negligible judicial safeguards. Particularly, the Congress Party has been asking that POTO should be reviewed and incorporated with enough safeguards and then re-introduced in Parliament.

Madam Speaker, we pay our tributes to the security personnel who have lost their lives and convey our deep sympathies to their bereaved families.

*శ్రీ కె.విజయ రామారావుః అధ్యక్షా, డిసెంబర్ పదమూడున పార్లమెంట్ పైన జరిగిన అటాక్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఆరోజు జరిగిన ఇన్సిడెంట్‌లో 5మంది టెర్రరిస్టులు, పోలీస్ పర్సొనెల్, సిఆర్‌పిఎఫ్ పోలీసులు, లోక్‌సభ స్టాఫ్ మొదలగు ఆరు మంది చనిపోవడం జరిగింది. టెర్రరిస్టులు వారి లక్ష్యాన్ని చేరకముందే అక్కడ కాపలా ఉన్నటువంటి పోలీసు బృందం, వాచ్ అండ్ వార్డ్ యొక్క మెలకువతోబాటు ఒక పెద్ద వికృతమైనటువంటిది, ఊహించరానటువంటిది, జరుగకూడనటువంటిది ఆగిపోయిందని మనకు తెలిసిన విషయమే. టెర్రరిజమ్‌తో పోట్లాడుతూ, మన దేశంలో ఉన్న నాయకత్వం అంతా ఒక చోట ఉన్న సమయంలో, వారిని కాపాడటంలో వారి బాధ్యతను

నిర్వర్తించుతూ ప్రాణత్యాగం చేసిన పోలీసు జవానులకు, పోలీసు ఆఫీసర్లకు, సెక్యూరిటీ స్టాఫ్‌కు ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేస్తున్నాను. అంతే కాకుండా వారి త్యాగం వృధా కాకూడదని, మనందరం దానికి తగిన చర్యలు తీసుకుంటూ సన్నద్ధం కావాలని తెలియ చేస్తున్నానను. 61 వేల మంది పర్సనెల్, పోలీస్ పర్సనెల్, ఆర్మీ పర్సనెల్, సివిలియన్స్ కూడా కాశ్మీరుకు సంబంధించినటువంటి టెర్రరిజమ్‌లో ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగింది.

సా . 5.40

ఈ విధంగా మన దేశంలో చాలా చోట్ల చాలా ముసుగులలో వున్నటువంటి టెర్రరిస్టు చర్యలకు వందలాది, వేలాది మంది పోలీసు వారే కాకుండా ఎంతో మంది సివిలియన్స్ చనిపోవడం జరుగుతా వుంది . ఈరోజు మన పార్లమెంటు ముంగిట టెర్రరిస్టు కబంధహస్తాలు వచ్చాయని గుర్తిస్తూ ఒకవైపు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి, ఇంకో వైపు ఎవరు అయితే ప్రతిసంవత్సరం వేలాదిమంది చనిపోతున్నారో, టెర్రిస్టులతో పోరాడుతున్నారో, ప్రాణత్యాగం చేస్తున్నారో, వారు సుమారు 1500 మంది పోలీసు ఆఫీసర్సు చనిపోతున్నారు అనే విషయం మీకు గుర్తు చేస్తున్నాను . ప్రాణత్యాగంతోబాటు, మన దేశ సమగ్రతను, మన ప్రజాస్వామ్య వ్యవస్థ రక్షణకు, మన ప్రాణ రక్షణకు చేస్తున్నటువంటి త్యాగం – దాని ఫలితం వృధా కాకుండా, మనం తీసుకోవలసిన చర్యల గురించి , ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది. ఏమాత్రం ఆలస్యం జరిగినా మన మనుగడ, మన ప్రజాస్వామ్యం, మన దేశ సమగ్రతకు ముప్పు ఏర్పడుతుందని మనం గుర్తించాలని తెలియచేస్తున్నా ను . టెర్రరిజం అనేది రకరకాల రూపాల్లో వుంటుంది . ప్రజలలోనూ తరువాత వారిని (టెరరిస్టులను) వ్యతిరేకించే దేశాలలోను భయోత్పాతాన్ని కల్పించే అభిప్రాయంతో చేస్తున్నారు . ఒక చిన్న ఎగ్జాంపుల్ చెపుతాను – యునైటెడ్ స్టేట్స్‌లోని ఒక రాష్ట్రంలో జరిగిన సంఘటన ఏమిటంటె, ఒక బిల్డింగులో పని చేస్తున్నవారిని చంపాలని ఒక ప్లానుతో పకడ్బంధిగా ఒక చిన్న రూమర్ లేవదీయడం జరిగింది . ఆ బిల్డింగులో పిల్లలు వున్నారు, మహిళలు వున్నారు , ఇన్నోసెంటు పీపుల్ వున్నారు అటువంటి దానిలో బాంబు వుందని ఫోన్ కాల్ రావడం – అక్కడ వున్న వారందరు భయపడి గబగబా ప్రక్కన వున్న ఒక చెట్టుకిందకు వెళ్లడం జరిగింది . వారందరూ చెట్టుకిందికి రాగానే చెట్టుకిందే టెరరిస్టులుంచిన బాంబు పేలి అక్కడ వారందరూ చనిపోవడం జరిగింది . అంత కిరాతకంగా వుంటాయి వారి చర్యలు . అంత వికృతమైన చర్యలు టెర్రరిస్టులు చేస్తారు అని మీకు తెలియచేస్తున్నాను . తరువాత, ఇటువంటి ఆత్మాహుతి దళాలు వున్నప్పుడు ముందు సమాచారం మనకు జనరల్‌గా అప్పుడప్పుడూ తెలుస్తుంది . అంటె, ఈ విధంగా ఆత్మా హుతి దళాలు ఎటాక్ చేయవచ్చు అనే విషయం ప్రధాన మంత్రిగారు కూడా చెప్పారు . అయితే ప్రత్యేకంగా తీసుకున్న చర్యల ఫలితంగా ఆరోజు జరిగిన సంఘటన మనం గుర్తు చేసుకుంటె రెండు విషయాలు తెలుస్తున్నాయి . వారిని లోపలికి పోకుండా చేయడం మీకు గుర్తు చేస్తున్నాను . పార్లమెంటుకు రావడానికి విజయ్ చౌక్ నుంచి వాహనాలు పార్లమెంటు దగ్గరకు వస్తాయి, అదికాకుండా, గేటు నంబరు 12 మరియు 1కు డైరెక్టుగా కొన్ని ప్రత్యేకమైన కార్లు రావడానికి ఇంకొక గేటు వుంది, ఇది చాలా దగ్గర గేటు . అక్కడ ఉత్త ర ప్రదేశ్‌కు చెందిన మహిళా సబ్ ఇన్‌స్పెక్టరు మరియు అక్కడ వున్న పర్సనల్ ఆపినా ఆగకుండా వెళ్తుంటె, అనుమాంతో ఒక సిగ్నల్ కూడా ఇవ్వడం జరిగింది . వారు అలర్టుగానే వున్నారు . వైస్ ప్రెసిడెంట్‌గారు రెండు నిముషాల్లో వెళ్లాల్సి వుండగా, అప్రమత్తమై అన్ని తలుపులు మూసివేసి, ప్రాణత్యాగం చేసి, అక్కడకు వచ్చిన టెర్రరిస్టులను చంపడం జరిగింది . ముందు సమాచారం వుండబట్టే – తగిన చర్య తీసుకోబట్టె వారు చేయదల్చుకున్న దానిని ఆపగలిగారు . అది జరగలేదని మీ అందరికి తెలియచేస్తున్నాను . కాని, ఇప్పుడు తీసుకోవలసిన చర్య చాలా ముఖ్యమైన విషయం . ఈరోజు ప్రొద్దున న్యూస్ పేపరులో కూడా చదవడం జరిగింది . కాంగ్రెసు పార్టీ , ప్రభుత్వం ఏ చర్యలు తీసుకున్నా కూడా పూర్తిగా మద్దతు ఇస్తామని ప్రకటించడం చాలా హర్షదాయకం . ఇది ఒక తార్కాణము – ఏమైనా ఇబ్బందులు వున్నప్పుడు – ఒక దేశానికి విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు మనమందరం ఒక్కటై ఆలోచించాలి . ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి దానిని సమర్థవంతంగా అమలు చేయకపోతే మనలను ఎవరూ కాపాడలేరు . మన దేశం ... is an Independent Sovereign Democratic Republic. We have a Constitution which provides for every thought to be expressed freely, but I do not think that our Constitution permits itself to be

destroyed by any act of terrorism. ఇటువంటి సందర్భంలో దేశం అంతా ముక్తకంఠంతోఖండించడమే కాకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలద్వారా ఎవరు అయినాసరె , వారు ఎక్కడ వున్నాసరె, ఏ ముసుగులో వున్నాసరె, ఏ దేశంలో ఉన్నాసరె వారిని తీసుకుని .... we should brought them to justice. ఏ విధమైన స్ట్రాటజీ ఎడాప్టు చేయాలో ప్రభుత్వం తప్పకుండా ఆలోచించి చేస్తుంది . ఇది చిన్న విషయం కాదు . తొందరపాటుతో ఏ నిర్ణయం కూడా తీసుకోరాదని నేను మీ అందరికి తెలియచేస్తున్నాను . Our country has many experts. Our army is strong, our Police Force is strong and our Political Leadership is also strong. Madam, more than anything else, we, people as a whole, are unitedly behind the leadership of the country in whatever steps they would take in taking stringent action against the people who are responsible for such an act and bring them to justice.

Madam, while concluding, I would once again support the resolution moved by the Hon'ble Chief Minister, not only as a Member of the House but also as an Ex-Police Officer. In this connection, I would also like to extend my heart-felt condolences to the police personnel and watch and ward staff of Parliament who have laid down their lives while protecting the sanctity and dignity of our supreme Parliamentary Institution.

శ్రీ జి . బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ, ఈరోజు దేశం అంతా ఒకే తాటి మీద నడవాల్సిన సమయం ఆసన్నమైంది . దేశ సమగ్రతను కాపాడడానికి, దేశంలో వున్న విచ్ఛిన్నకర శక్తులు ముందుకు పోకుండా నిరోధించడానికి అన్ని స్థాలు కలసికట్టుగా ఒకే బాటలోకి రావలసిన అవసరం వుంది . కొంతకాలంగా ఈ దేశంలో కొన్ని స్వార్థపరశక్తులను అడ్డం పెట్టుకుని పొరుగున ఉన్న దేశాల వారు ఇక్కడ నిర్వహిస్తున్న టెర్రరిస్టు కార్యక్రమాలను గమనిస్తే, ఈ మధ్య కాలంలో శ్రీనగర్ అసెంబ్లి మీద దాడి, అక్కడ జరిగిన మారణ కాండ మరచిపోకముందే, మళ్లీ పార్లమెంటు ప్రాంగణంలో జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించవలసిన అవసరం వుంది . ఈ మధ్య అమెరికాలో డబ్లుటివొ – పెంటగాన్ మీద టెర్రరిస్టులు దాడి జరిపిన సమయంలో నేను అక్కడే న్యూయార్కులో వుండడం జరిగింది . ఆ సంఘటన జరిగినవ తరువాత ఆ దేశంలో – అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అయిన అమరికాలో ప్రజాస్వామికంగా అనేక జాతులు, మతాలు, విభిన్న దేశాల నుంచి వచ్చి స్థిరపడిన వారు అంతా కూడా ఒకే బాటమీదకు వచ్చి, రాజకీయ వైరుధ్యాలు ప్రక్కకు పెట్టడం జరిగింది – రిపబ్లికన్ పార్టీగాని, డెమక్రసి పార్టీగాని తీవ్ర వాదులకు ప్రతిచర్యగా ప్రతి ఒక్కరూ ఏ విధంగా కార్యాచరణకు పూనుకున్నారో గమనించాలి . అక్కడ జనరల్ సెషన్‌లో కూడా ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా ప్రభుత్వ విధానం మీద ఒకే మాట మీద తీర్మానం చేశారు .

సా. 5.50

ఆ పరిస్థితుల్లో అన్ని రాష్ట్రాలు ఏక వాక్యంతో, రెండో వాక్యం అనేది లేకుండా తీర్మానాలు చేసి కేంద్రప్రభుత్వానికి మద్దతు యిచ్చారు. దానిప్రకారం జార్జ్‌బుష్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని అమలుచేయడం జరుగుతోంది. మన దేశంలో వున్న పార్టీల మధ్య అభిప్రాయబేధాలున్నా, దేశ సమైక్యతను కాపాడడం కోసం కావలసిన చట్టాలను రూపొందించవలసి వున్నది. తద్వారా ఎవరయితే దుశ్చర్యలకు పాల్పడుతున్నారో వారిపై తగు చర్యలు తీసుకోవడానికి, దుశ్చర్యలను అరికట్టడానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ సందర్భంగా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, ' టాడా ' ఎమర్జెన్సీలను దుర్వినియోగం చేసిన విషయాలను దృష్టిలో పెట్టుకొని చట్టాలు దుర్వినియోగం కాకుండా వుండే విధంగా సరియగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(బెల్ )

దేశం కోసం త్యాగం చేసిన వారి విషయంలో ఏదో కొద్దిసేపు మాట్లాడి మరచిపోతున్నాము. అమెరికా వారు డబ్ల్యుటిసి సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారు. మనం దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వారి కుటుంబాలను ఆదుకోవడంలో వైఫల్యం చెందుతున్నాము. పార్లమెంట్‌లో జరిగిన సంఘటనకు సంబంధించి తమ ప్రాణాలను కోల్పోయిన వ్యక్తుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవలసిన అవసరం వుంది. ఈ ప్రపంచంలోనే పాకిస్థాన్ తరువాత అత్యంత అధిక ముస్లిం జనాభా కలిగిన దేశం భారతదేశం . ఇక్కడ అన్ని కులాలవారు, మతాల వారు సమైక్య జీవనం కొనసాగిస్తున్నారు. విచ్ఛిన్నకర శక్తులు దేశంలోకి రాకుండా వుండడం కోసం మనమందరం దేశ రక్షణ విషయంలో ఏకాభిప్రాయంతో వుండాలి. మతఛాందస వాదం రేకెత్తకుండా వుండే విధంగా చూడవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, ఈ విపత్కర పరిస్థితిలో దేశవాసులందరు ఒకే మాటమీద నిలబడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం) : అధ్యక్షా, నాలుగు మాసాల కాలంలోనే మరొక తీర్మానం ఈ సభలో ఉగ్రవాదం మీద ప్రవేశపెట్టవలసి వస్తుందని నేను ఊహించలేదు. డిసెంబర్ 13 వ తేదీన నేను ఢిల్లీలోనే వున్నాను. మధ్యాహ్నం గం. 11.30 నిముషాలకు ప్రధాన భవనం దగ్గరకు వెళ్లడానికి బయలుదేరగా మార్గమధ్యంలో ఆలస్యం జరిగి పార్లమెంట్‌కు వెళ్లలేకపోవడం జరిగింది. కొంత సమయం ప్రత్యక్షంగా, మరికొంత సమయం ప్రచార సాధనాల ద్వారా జరిగిన విషయాన్ని చూశాను. ఈ దాడి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశపు పార్లమెంట్ మీద జరిగింది. ఈ దాడిని ప్రపంచంలోని ప్రజాస్వామ్యవాదులందరి పైన జరిగిన దాడిగా నేను భావిస్తున్నాను. మన విలువల మీద, మన వ్యవస్థ మీద దాడి జరిగింది. దీన్ని ముక్తకంఠంతో ఖండించవలసిన సమయం ఆసన్నమైంది. మన విలువలేమిటి? సత్యం, శాంతి, అహింస, ఈ మూడింటిని మార్గదర్శక సూత్రాలుగా మనం ఎంచుకున్నాము. భారత స్వతంత్ర పోరాట చరిత్రను పరిశీలించినా, కేవలం" సహాయనిరాకరణం" అనే అస్త్రం ద్వారా మాత్రమే అణుబాంబుల యుగంలో కూడా స్వాతంత్ర్యం సముపార్జించుకోవడం జరిగింది. అటువంటి మన వ్యవస్థ మీద దాడి జరగడం నిజంగా గర్హనీయం, తీవ్రంగా ఖండించవలసిన విషయం . ప్రజాస్వామ్య విధానంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడం కోసం కృషి చేస్తున్న వ్యవస్థను దేన్నయితే ఏర్పాటు చేశామో, అటువంటి వ్యవస్థను చిన్నాభిన్నం చేసే ప్రయత్నాలు దేశం లోపలి వ్యక్తులు, సంస్థలు చేస్తున్నా, మన దేశం బయట వుండే మరో దేశాలు చేస్తున్నా ఖండించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఏదిఏమయినా భారతీయులం అందరం మొదటి నుండి శాంతి కాముకులం, ఓపికతో వుండే వారము. ఈ సహనాన్ని బలహీనతగా గుర్తించే సంఘాలు, సంస్థలు వున్న దేశాలకు హెచ్చరిక చేయవలసిన అవసరం వుంది. ఈ సందర్భంగా మరొక మాట కూడా చెప్పవలసిన అవసరం వుంది. ఈనాడు భారతీయుల ఆవేదన కానీయండి, ఆందోళన కానీయండి, మనందరి ఆందోళన కానీయండి గమనించి, నిరంకుశ విధానాలను ప్రవేశపెట్టే చట్టాలను తీసుకురాకూడదని కోరుతున్నాను. మనందరి ఆందోళన, ఆవేదన నిరంకుశ చట్టాల రూపకల్పనకు కారణం కాకూడదని పదేపదే చెబుతున్నాను. విధ్వంసం, విధ్వంసాలకు పునాది వేస్తుంది విధ్వంసాలెన్నడూ శాంతిస్థాపనకు దోహదకారి కేలేదనే విషయం చరిత్రలో స్పష్టంగా కనబడుచున్నది.

చట్టాలనేవి వాటంతట అవి సమస్యలకు పరిష్కారం చూపించవు. చట్టాలనేవి ప్రభుత్వాల ముందు చూపుకు, ముఖ్యంగా రక్షణ విషయంలో నిఘా చర్యలకు, వ్యూహ రచనకు ఉపయోగపడే సాధనాలు మాత్రమే తప్ప చట్టాలు వాటంతట అవి ఆయుధాలుగా పనిచేస్తాయని నేను నమ్మడం లేదు. చట్టాలు విధ్వంసానికి దారి తీయడానికి సాధనాలుగా ఉపయోగపడడానికి

కాకుండా, శాంతియుత సహ జీవనానికి సహాయపడే విధంగా వుండేందుకు ప్రయత్నాలు చేయడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని చెబుతున్నాను.

పార్లమెంట్‌పై దాడి సందర్భంగా ప్రాణ త్యాగం చేసిన అమరవీరులు ఎవరయితే వున్నారో, వారి విషయం ఈ దేశం మరచిపోదు. భారతప్రజలందరూ ఒక్క త్రాటిపై నిలిచి ఉగ్రవాద విధ్వంసం విషయంలో పోరాటం చేయడానికి కంకణం కట్టుకోవాలి. దాడి సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని వారి త్యాగం దేశ ప్రజను రాజకీయాల కతీతంగా సంఘటితం చేస్తుందని, భగవంతుని ప్రార్థిస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కె. రేవతీపతి (టెక్కలి) : అధ్యక్షా, డిసెంబర్ 13 వ తేదీన పార్లమెంట్‌పై టెర్రరిస్టులు చేసినటువంటి దాడిని పురస్కరించుకొని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి నా సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాను. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అయినటువంటి భారతదేశపు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా 'ఎక్స్‌ట్రీమిజం' 'టెర్రరిజం' అనే ఒక దిశ, నిర్దేశం లేనటువంటి పద్ధతుల్లో ఈరోజు వంద కోట్ల భారత ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించేటటువంటి అత్యున్నత సభ అయిన పార్లమెంట్‌పై జరిగిన ఈయొక్క పాశవిక చర్యను యావత్ భారత ప్రజానీకం ముక్త కంఠంతో ఖండిస్తున్నది. దశాబ్దాలుగా భారతదేశం తీవ్ర వాద చర్యల ఫలితంగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. దీన్ని సోషియో ఎకనమిక్ ప్రాబ్లంగా గుర్తించి ప్రభుత్వం ఎన్నో చక్కటి చర్యలను తీసుకుంటున్నది. ఈనాడు ఈయొక్క ఎక్స్‌ట్రీమిజం, టెర్రరిజం, ఈ రెండింటి మూలంగా భారతదేశ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం కావడమే కాకుండా చిట్టచివరకు భారతదేశ సార్వభౌమాధికారానికి కూడా ఈరోజు ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. అందువల్ల కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజాస్వామ్యవాదులందరూ ఈ చర్యను ముక్తకంఠంతో ఖండించవలసిన అవసరం వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అంతే కాకుండా, ఈ చర్య భారతదేశానికి మొదటిదేమీ కాదు. గతంలో ఎర్రకోటపై టెర్రరిస్టు దాడి జరిగింది. కాశ్మీరు అనునిత్యం టెర్రరిస్టుల దాడులను ఎదుర్కొంటోంది. అక్కడ అనునిత్యం రావణ కాష్టం రాజుకుంటూనే వుంది. జాతిపిత మహాత్మాగాంధి గారిని, శ్రీమతి ఇందిరాగాంధి గారిని, శ్రీ రాజీవ్ గాంధి గారిని ఈ టెర్రరిజం బలి తీసుకుంది. ఈ టెర్రరిజం అనేది భారతదేశానికే పరిమితం కాకుండా , ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది. సెప్టెంబర్ 11వ తేదీనాడు, వరల్డ్ ట్రేడ్ సెంటర్ పైన, పెంటగాన్ పైన కూడా టెర్రరిస్టు దాడులు జరిగాయి. ఈ దాడులన్నింటినీ గమనించినట్లయితే, ప్రపంచం అంతా ఐక్యతతో వుండి,టెర్రరిస్టు సంస్థలు వున్న దేశాలను, టెర్రరిజాన్ని ప్రోత్సహిస్తున్న దేశాలను వెలివేయవలసిన అవసరం వుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. నేడు భారతదేశంలో నెలకొన్న పరిస్థితులను గమనించి , రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా , ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరచవలసి వున్నది. ఈ విషయంలో కూడా ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రం ముందంజలో వుంది. ఇది ఆంధ్రులుగా, భారతీయులుగా మనందరం గర్వించదగిన విషయమని మనవి చేస్తున్నాను.

సా 6.00

అదే విధంగా ఈ రోజు తీవ్రవాదంపైన ఏవైతే చట్టాలు ఉన్నాయో వాటిలో ఉన్న లొసుగుల మూలంగా తీవ్రవాదులు తప్పించుకునే పరిస్థితి ఉంది. ఆ తప్పించుకునే పరిస్థితులను వెలికి తీయడానికి తప్పనిసరిగా చట్టాల సంస్కరణ చేపట్టి వాటిని పటిష్టం చేయవలసిన అవసరం ఉంది. అంతే కాకుండా ఈ రోజు తీవ్ర వాద దాడులు టిడిపి కి, బిజెపికి, కాంగ్రెస్‌కు సంబంధించినవి అని కాదు. ప్రపంచ మానవాళికే గొడ్డలి పెట్టు లాంటి సమస్య కాబట్టి దానిని ఏ రకంగానైనా వ్యతిరేకించాలి. పార్లమెంటును రక్షించడానికి ఢిల్లీ పోలీసులు ప్రాణ త్యాగం చేసి పార్లమెంటు సభ్యులను కాపాడే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి (నందికొట్కూరు) :- అధ్యక్షా, పోయిన సెషన్‌లో దురదృష్టవశాత్తు మనం అమెరికాలో ఉన్నటువంటి వేలాదిమందిని పొట్టన పెట్టుకున్న దాని పైన, డబ్ల్యుటిసి మీద, పెంటగాన్ పైన జరిగిన అటాక్ పైన ఇక్కడ మనం రిజల్యూషన్ పాస్ చేసుకోవడం జరిగింది. మళ్లీ ఈ సెషన్ స్టార్ట్ కాకముందే 13 వ తేదీన అత్యంత కీలకమైన ఇండియన్ డెమాక్రటిక్ కు గుండె కాయ లాంటి పార్లమెంటు భవనం మీద అటాక్ చేయడం జరిగింది. దాని మీద సంతాప తీర్మానం ప్రవేశ పెట్టడం చాలా దురదృష్టం. కానీ ఒక్క విషయం మనం గుర్తు చేసుకోవాలి. ఇటువంటివి ఈ దేశం ఇంతకు ముందు ఎన్నో చూసింది. మనకు స్వతంత్రం వచ్చిన తరువాత బెంగాల్‌లో టెర్రరిస్టుల దాడికి గురయ్యి వేలాది మంది మరణించడం జరిగింది. అదే విధ ంగా బెంగాల్‌లో ఎక్స్‌ట్రీమిస్టుల చరిత్ర తీసుకుంటే పబ్లిక్ పార్కులలో కూర్చున్న అమాయకులపైన దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి. అదే విధంగా పంజాబ్‌లో పెళ్లి చేసుకుని అంతా కలసి ఊరేగింపుకు వెళుతున్న సందర్భంలో దాని పైన టెర్రరిస్టులు దాడి చేసిన విషయం గుర్తు చేస్తున్నాను. 1999 డిసెంబరులో ఇండియన్ ఎయిర్ లైన్స్ హెలికాప్టర్ హైజాక్ చేయడం జరిగింది. మొన్న కాశ్మీర్ అసెంబ్లీ పైన దాడి జరిగింది. వాటిని అన్నిటినీ మనం మనో ధైర్యంతో ఎదుర్కోవడం జరిగింది. ఈ టెర్రరిస్టు కార్యక్రమాలకు భయపడిపోతాము అన్నది ఎప్పుడూ లేదు. ఎందుకంటే మనం చాలా బలోపేతంగా ఉన్న డెమక్రటిక్ సెటప్‌లో ఉన్నాము. తాటాకు చప్పుళ్లకు భయపడేది ఉండదు అన్న విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా అక్కడ జరిగిన అటాక్ పై కంటితడిపెట్టుకుని చేసిన ప్రసంగాలు మనం ఒకసారి గుర్తు చేసుకోవాలి. ముఖ్యంగా ఈనాడు జరుగుతున్నటువంటివి కేవలం లైనాఫ్ కంట్రోల్ ఆక్యుపైడ్ కాశ్మీర్ కాదు. ఈ కార్యకలాపాలకు అన్నింటికీ ప్లాన్స్ అక్కడే జరుగుతున్నాయి. వాటిని అన్నిటినీ లష్కరే తోయిబా, జైష్ మహ్మద్ ఒసామాబిన్ లాడెన్ ఆల్‌ఖైదా ఈ గ్రూప్స్ అన్నీ కూడా భారత దేశంలో ఈ రకమైన టెర్రరిస్టు యాక్టివిటీస్ కొనసాగిస్తున్నారు. అయినా మనం భయపడేది ఏదీ లేదు. ప్రజలు కాని, ఇక్కడ అధికారంలో ఉన్న వారు కాని, లేని వారు కానీ, ప్రతిపక్షాల వారు కానీ ఈ రోజు మొత్తం ఏకమై వాటిని అన్నిటిని ఎదుర్కోవలసిన అవసరం ఉంది. మనకు దేశం ముఖ్యం. రాజకీయ పార్టీలు కానీ, వ్యక్తులు కానీ ముఖ్యం కాదు. దేశభక్తి ప్రతివారిలో ఉండాలి. రాజకీయాలకు తావు లేకుండా ఈ దేశం యొక్క ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి. ఈ దేశాన్ని రక్షించుకోవాలి. ఈ దేశ రక్షణలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. మొన్న జరిగిన ఎర్లమెంట్ పైన అటాక్‌లో జె.పి. యాదవ్, కమలేశ్ కుమారి ప్రాణాలు అర్పించారు. దేశ్‌రాజ్ గార్డెనర్, అనేకమంది జవానులు, పోలీసు కానిస్టేబుల్స్ మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేయవలసిన అవసరం ఉంది. వాస్తవంగా పార్లమెంట్ మీద అటాక్ జరిగినప్పుడు ధైర్యంతో ఎదుర్కొని వారిని తుదముట్టించడం జరిగింది. వాస్తవంగా దీనికి ఈ దేశంలో అందరమూ గర్వపడేలా మన జవానులకు నివాళులు అర్పించాలి. పెంటగాన్ మిలటరీ సెర్వ్ సెంటర్ మీద అటాక్ అయింది. వేలాదిమంది చనిపోయారు. అమెరికాలో ఎంతో ఇంటిలిజెన్స్ ఉన్న విషయం మనకు తెలుసు. అయినా ఎంతో మంది చనిపోయారు. మొన్న పార్లమెంట్‌లో జరిగిన అటాక్‌లో మన జవానులు ఏ మాత్రం కూడా రాజకీయాలకు తావు లేకుండా పార్లమెంటులో ఉన్నటువంటి సభ్యులను, అధికార పక్షం వారికి గాని ప్రతి పక్షం వారికి గాని ఎవరకీ కుడా ప్రాణ హాని కలగకుండా కాపాడారు. అమెరికాను మించి దేశభక్తి ఉన్న జవానులు మన దేశంలో ఉన్నారు. మనం వారి అందరికీ సెల్యూట్ చేయాలని తెలియజేస్తున్నాను. ఈ సంతాప తీర్మానానికి నా మద్దతును ఇస్తున్నాను.

*జైహింద్ - జై జవాన్ - జైకిసాన్.*

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్) :- మేడమ్ స్పీకర్, డిసెంబరు 13 న పార్లమెంటు పైన జరిగిన దాడిని ఖండిస్తూ ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. పార్లమెంటు మీద జరిగిన దాడి కేవలం భారతదేశం మీద జరిగిన దాడి మాత్రమే కాదు. యావత్ భారత జాతి మీద, ప్రజాస్వామ్యం మీద, ఆ ప్రజాస్వామ్యం ఆధారంగా ప్రపంచంలోనే అగ్రగామిగా పురోభివృద్ధి చెందుతూ ముందుకు దూసుకుపోతున్న దేశాన్ని చూసి సహించలేక పొరుగుదేశాలు పన్నిన కుట్రగా

నేను భావిస్తున్నాను. ప్రత్యక్షంగా భారతదేశం మీద దాడి చేయలేక పరోక్షంగా దాడులకు పాల్పడుతూ, భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి చేసే ప్రయత్నంలో భాగంగా నే భారత పార్లమెంట్ మీద దాడి చేయడం జరిగిందని ఈ రోజు స్పష్టం అవుతోంది.
సా. 6.10

ఉగ్రవాదానికి రూపం లేదని, భాష లేదని, మతం లేదని, ప్రాంతం లేదని మనం భావిస్తున్నాము. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకలించే ప్రయత్నం మనం చేసినప్పటికీ ,కొంతమంది మతం ముసుగుతో ఈ రకంగా చేయడం జరుగుతున్న విషయం మనం గమనించవలసి వున్నది. రెండు సంవత్సరాల క్రితం ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానాన్ని హైజాక్ చేసి కాందహార్‌కు తరలించిన సంఘటన చూశాము. ఎర్రకోట మీద గత సంవత్సరం జరిగిన దాడి, కాశ్మీర్ అసెంబ్లీ మీద అక్టోబర్ ఒకటి నాడు జరిగిన దాడి మనం చూశాము. ఈ దాడులన్నింటినీ మనం సమర్థవంతంగా, దీటుగా ఎదుర్కొంటున్నప్పటికీ, ఉగ్రవాదం ఛాయ అనేది మనలను వీడిపోవడం లేదు. పాకిస్థాన్ దేశం ఈనాడు అంతర్జాతీయ స్థాయిలో ఉగ్రవాదాన్ని పెకలించి వేయడానికి చేస్తున్న ప్రయత్నంలో తాను కూడా భాగస్వామినేనని పలుకుతున్నది. ఈనాడు 'జైసె మహమ్మద్' 'లస్కరే తోయిబా' ప్రత్యక్షంగా ఈ దాడులకు పూనుకున్న విషయాన్ని దృష్టిలో వుంచుకున్నట్లయితే, ఎవరికీ సమర్థనీయం కాని ద్విజాతి సిద్ధాంతం మేరకు - లౌకిక వాదం మీద, ప్రజల మీద విశ్వాసం లేకుండా - ఒక మతానికి చెందిన రాజ్యాన్ని ఏర్పాటు చేసి ఆధిపత్యాన్ని చెలాయించడానికి గాను పాకిస్థాన్ ప్రయత్నిస్తున్న విషయం విదితమవుతుంది. ఈ రకంగా ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న విషయం గమనించవలసిన అవసరం వుంది. దీన్ని అరికట్టడం కోసం కేంద్రప్రభుత్వం తీసుకునే ఏ చర్యలకు అయినా ఆంధ్రరాష్ట్ర ప్రజలు వారి మనోభావాలకు అనుగుణంగా మద్దతునిస్తారని, ఈ సభ ద్వారా అనుకూల సంకేతాలను అందజేస్తున్నాను. ఆనాడు వీరోచిత పోరాటం సల్పి భద్రతా సిబ్బంది కానీయండి, పోలీసులు కానీయండి ఆనాటి దాడిని ప్రతిఘటించడమే కాకుండా తమ ప్రాణాలను కూడా కోల్పోవడం జరిగింది. ప్రపంచంలోనే అగ్రగామిగా వున్న అమెరికా దేశంలో ఇంటిలిజెన్స్ ఫెయిల్ అయిందనే మాట వింటున్నాము. అక్కడ వరల్డ్ ట్రేడ్ సెంటర్ మీద, పెంటగాన్ మీద దాడి జరిగింది. ఆనాడు వేలాదిమంది తమ ప్రాణాలను కోల్పోయినప్పుడు ప్రెసిడెంట్ బుష్‌ను ఎయిర్ లిఫ్ట్ చేసి దాదాపు 24 గంటలు ప్రజలకు అందుబాటులో లేకుండా చేయడం జరిగింది. కానీ మన పార్లమెంట్ మీద జరిగిన దాడి సందర్భంగా మన భద్రతా సిబ్బంది విధి నిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోవడం జరిగింది. దేశ భద్రత, సమగ్రతల కోసం వారు తమ ప్రాణాలను అర్పించి దేశానికి వన్నె తెచ్చారు. ఆయొక్క భద్రతా సిబ్బందిని కొనియాడ వలసిన సమయం ఆసన్నమయింది. ఈ తరుణంలో రాజకీయాలను , కుల, మత ,ప్రాంతీయ విబేధాలను పక్కకు పెట్టి అందరం ఏక తాటిపై నిలబడవలసిన అవసరం వుంది. కేంద్ర హోంమంత్రి కూడా ఆ సమయంలో అక్కడే వుండి పరిస్థితిని పర్యవేక్షించి, ఫైరింగ్‌కు సంబంధించి సూచనలు అందజేసి, పార్లమెంట్ భద్రతకు, పార్లమెంట్ సభ్యుల రక్షణకు పాటుపడడం జరిగింది. మన వారు ఈ రకంగా ధైర్య సాహసాలతో ప్రవర్తించారు. అగ్రగామిగా పరిగణింపబడుతూ వున్న అమెరికా దేశంలో కోట్లాది రూపాయల ఆస్థి నష్టం, ప్రాణనష్టం వాటిల్లింది. మన ప్రభుత్వం పార్లమెంట్ పరిరక్షణకు చేసిన కృషిని అందరం కొనియాడవలసిన అవసరం వుంది. సెప్టెంబర్ 11, డిసెంబర్ 13 నాడు జరిగిన ఉదంతాలకు సంబంధించి వేరు వేరుగా చూడకుండా ఉగ్రవాదంగానే పరిగణించవలసి వుంది. ఉగ్రవాదం యొక్క వికృత రూపం ఒక్క ప్రాంతానికే పరిమితం కాకుండా దేశ వ్యాప్తంగా వుంది. మన హైదరాబాదుకు కూడా అది వ్యాపించింది. హైదరాబాదు ఉగ్రవాదులకు స్థావరంగా మారుతోంది. బిన్‌లాడెన్ అనుయాయులు హైదరాబాదులో కొనసాగుతున్నారు. అటువంటి వాతావరణం హైదరాబాదులో నెలకొని వుండకుండా వుండేందుకు కృషి చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ పరిస్థితులను నిర్మూలించడం కోసం భారతదేశం అంతా రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని కోరుతున్నాను. అనేకమంది దేశభక్తులు తమ ప్రాణాలను అర్పించి భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని, లౌకిక వాదాన్ని తీసుకురావడానికి స్ఫూర్తినివ్వడం జరిగింది. ఈరోజు మన సభ తదనుగుణంగా సంకేతాలను పంపించి, కేంద్రం తీసుకునే ఏ చర్యకైనా మద్దతు యివ్వాలని కోరుతున్నాను. ఆయొక్క

దాడుల సందర్భంగా అసువులు బాసిన వారి బలిదానం వృథా కాకుండా వుండాలని, వారి ఆత్మలకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని కోరుతున్నాను. వారి ధైర్య, స్థైర్యాలను భారతీయ జనతాపార్టీ కొనియాడుతున్నది.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ) : డిసెంబర్ 13 నాడు మన పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో, అత్యున్నతమైన విలువలు గల మన పార్లమెంట్ పైన దాడి జరిగింది. ప్రజా ప్రతినిధులుగా వున్న నాయకులకు అక్కడ ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడడం అనేది నిజంగా చాలా బాధాకరమైన విషయం . ఆరోజు పార్లమెంట్ భవనంలో వున్న సభ్యులంతా ఎంతో ఆందోళన చెంది వుంటారు. ఆరోజు నేను కూడా ఢిల్లీలో వున్నాను. ఒక యంపి నాకు ఫోను చేసి చెబితే నిజంగా మొదట నమ్మలేక పోయాను. పార్లమెంట్‌పై తీవ్రవాదులు ఎటాక్ చేశారని వినగానే చాలా ఆందోళన చెందాము. స్టార్ టీవీ వారు డైరెక్ట్ రిలే పెట్టడం వల్ల , పరిస్థితి అదుపులో వున్నట్లు తెలుసుకోవడం వల్ల కొంతవరకు రిలాక్స్ అయినాము. బయట వున్న మాకే అంత ఆందోళనగా వుంటే, లోపల వున్న వారి పరిస్థితి ఏమిటనేది నా ఊహకు కూడా అందడంలేదు. కొంతమంది పార్లమెంట్ సభ్యులు ' తీవ్రవాదులు పార్లమెంట్ భవనాన్ని పేలుస్తారు. కనీసం పిల్లర్స్ క్రింద నిలబడితేనన్నా ప్రాణాలు దక్కుతాయి ' అని అనుకోవడం జరిగిందట. రాజశేఖరరెడ్డి గారు చెప్పినట్లుగా యిది కేవలం పార్లమెంట్ పైన జరిగిన దాడి మాత్రమే కాదు. ప్రజాస్వామ్యం పైన జరిగిన దాడిగా మనం అందరం భావించి ఆలోచించవలసిన అవసరం వుంది. మన దేశంలో యిది మొదటిసారిగా జరిగిన టెర్రరిస్టు దాడి ఏమీ కాదు. అనేక సార్లు టెర్రరిస్టులు తమ దాడుల ద్వారా ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం జరిగింది. శ్రీమతి ఇందిరా గాంధీని, శ్రీ రాజీవ్ గాంధీని చంపడం, పంజాబ్ సెక్రటేరియట్ పైన, కాశ్మీర్ అసెంబ్లీపైన దాడి చేయడం, ఎర్రకోటపై దాడి చేయడం, ఈ రకంగా ఎన్నో సంఘటనలు జరిగాయి. వీటన్నింటిని అన్ని రాజకీయ పార్టీలు రాజకీయాలకు అతీతంగా పోరాడి నిలువరించవలసిన అవసరం వుంది. పార్లమెంట్ రక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోయిన వారికి ఈ దేశ ప్రజలందరూ రుణపడి వుంటారనే విషయం శాసనసభాముఖంగా తెలియజేస్తున్నాను. వారు ఒక్క నిముషం ఏమరుపాటుగా వున్నా, టెర్రరిస్టులు లోపలికి ప్రవేశించి వుండేవారు. పార్టీలతో ప్రమేయం లేకుండా పార్లమెంట్ సభ్యులు ప్రాణాలు పోగొట్టుకొని వుండే వారు. అందరం ముక్తకంఠంతో టెర్రరిజాన్ని ఎదుర్కోవలసిన సమయం ఆసన్నమైంది. ఆ దాడిలో తమ ప్రాణాలను కోల్పోయిన భద్రతా సిబ్బందికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భగవంతుడు వారి ఆత్మలకు శాంతిని చేకూర్చాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. యస్. అరుణ : అధ్యక్షా, డిసెంబర్ 13 వతేదీన ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశపు పార్లమెంట్ పైన జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తున్నాను. ఆ సంఘటనలో ప్రాణాలను కోల్పోయిన భద్రతా సిబ్బందికి నా సంతాపాన్ని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

సా.6.20

రక్తపాతంతో కాకుండా శాంతియుత మార్గంలోనే తమ ఆశయాల్ని సాధించుకోవాలనే బాపూజీ ఆశయాల్ని నెరవేర్చే మన భారతదేశం ఇతర దేశాలకు కూడ ఆదర్శప్రాయంగా ఉంది. అందుకే నెల్సన్‌మండేలా వంటి వారు కూడ శాంతి అహింసా మార్గాలనే అనుసరించి దక్షిణ ఆఫ్రికాకు స్వాతంత్ర్యాన్ని సముపార్జించి పెట్టారు. ఈ విధంగా అన్ని దేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచే మన భారతదేశ అత్యున్నత ప్రజాస్వామ్య వ్యవస్థ అయిన పార్లమెంట్‌పై దాడి జరగడం చాల విషాదకరమైన విషయం . ఇటువంటి తరుణంలో మనమందరం తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే, తీవ్రవాదం ఎదుర్కొంటున్న దేశాల్లో అభివృద్ధి కుంటుపడుతున్నది. ఆ దేశాల్లో నివసించే కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతినడం వల్ల, అక్కడి పిల్లలకు ఆఖరికి తినడానికి కూడ తిండి దొరకడం లేదు. కుటుంబ సంక్షేమ కుంటుపడుతున్నది. శ్రీలంక, బంగ్లాదేశ్, ఇజ్రాయిల్, పాలస్తీనా వంటి దేశాలను మనం చూసినట్లయితే ఆ దేశాల ఆర్థిక పరిస్థితులు దెబ్బతినడం వల్ల కుటుంబాలు ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఎన్నో సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. కాబట్టి ఈ ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి అని దేశాలు కలిసికట్టుగా ఉండి, కుటుంబ సంక్షేమాన్ని

ముందుకు తీసుకొని వెళ్లవలసిన బాధ్యత ఉంది. No child is born as a terrorist. No child is brought up as a terrorist. Why he is turning into a terrorist? ఉగ్రవాదం తలెత్తడానికి దారితీసే కారణాల గుర్తించి మనమందరం ఆలోచించవలసిన అవసరం ఉంది. We should take care of democracy అన్న విధంగా మన కుటుంబ సంక్షేమాన్ని ముందుకు తీసుకొనిపోయి టెర్రరిజాన్ని రూపమాపవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రతి రాష్ట్రం, ప్రతి దేశం , ప్రతి కుటుంబం శాంతియుతంగా ఉండే విధంగా ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది. శాంతిని పరిరక్షించే కార్యక్రమాల్ని ప్రతి రాష్ట్రం, ప్రతి దేశం చేపట్టవలసిందిగా కోరుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎం .తిప్పేస్వామి (పలమనేరు) : అధ్యక్షా, ఈ నెల 13వ తేదీన మన దేశ రాజధానిలోని పార్లమెంట్ మీద జరిగిన దాడి గురించి చాల మంది గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా తమరి ద్వారా ప్రభుత్వానికి , కేంద్ర ప్రభుత్వానికి ఒక చిన్న విన్నపం చేయదలచుకున్నాను. పార్లమెంట్ మీద దాడి జరుగుతున్న సందర్భంగా కొంత మంది జవాన్లు ఎంతో నిబ్బరంతో వీరోచితంగా , ధైర్యసాహసాలతో ఉగ్రవాదుల్ని ఎదుర్కొని పార్లమెంట్ సభ్యుల ప్రాణాలను కాపాడారు. ఈ సందర్భంగా కొంత మంది జవాన్లు తమ ప్రాణాలను కూడ పోగొట్టుకున్నారు. అటువంటి వారి కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం ప్రకటించింది. అయితే అది ఏ మాత్రం సరిపోదు. కాబట్టి ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం మరి కొంత లోతుగా ఆలోచించి, నష్టపరిహారాన్ని, ఎక్స్‌గ్రేషియాను ఇంకా పెంచి, చెల్లించే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం కూడ కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా ఎవరు చెప్పినా, చెప్పకపోయినా, ఇక్కడ ఒక విషయం మాత్రం స్పష్టంగా కనపడుతున్నది. మన యొక్క ఇంటలిజెన్స్ వ్యవహార శైలి సరిగ్గా లేదు. పూర్తిగా విఫలమైనట్లుగా స్పష్టంగా తెలుస్తున్నది. కాబట్టి ఇంటలిజెన్స్ విభాగంలోని లోటుపాట్లను సరిదిద్ది మరింత పటిష్టపరచాలి అని కోరుతున్నాను. జైహింద్.

MADAM SPEAKER: I assoiate myself with the sentiments expressed by the Hon'ble Members and offer my sympathies to the members of the bereaved families of the security personnel and other staff who have laid down their lives on 13th December, 2001.

Now, the question is:-

"That this House unanimously resolves to condemn in the strongest terms the attack on the highest institution of our democracy, the Indian Prliament on the 13th Deember, 2001. Terrorism today is a matter of glob al conern, and India over the years has been one of the worst victims of this malady. The incident of the 13th of December, 2001 steels our resolve to tackle terrorism in all its forms, in the most effective and decisive manner. Terrorism and its use of violence cannot be justified in any circumstances. The House condoles the death of security personnel and other staff who conducted themselves in an exemplary manner and laid their lives in discharging their duties."

(PAUSE)

The Resolution was adopted.

MADAM SPEAKER: Let us observe two minutes silence as a mark of condolence to the slain security personnel and other staff.

The House observed two minutes silence all Members standing.

MADAM SPEAKER: Now, the House is adjourned to meet again at 8.30 AM tomorrow.

(The House then adjourned at 6.26 PM to meet again at 8.30 AM on Thursday, the 20th December, 2001.)